11-04-2024
గురువారం
హైదరాబాద్
సంపుటి 26, సంచిక: 293
పేజీలు: 12 | ఖమ్మం : 8+8
కరీంనగర్ : 8+8| మహబూబ్‌నగర్: 12
వెల రూ. 5.00
Published from:
Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar

www.prajapaksham.in

ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★



శుభాకాంక్షలు



పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు 'ప్రజాపక్షం' రంజాన్ శుభాకాంక్షలు

సెలవు

రంజాన్ సందర్భంగా 'ప్రజాపక్షం' కార్యాలయానికి గురువారం సెలవు. శుక్రవారం పత్రిక వెలువడదు. పునర్దర్శనం శనివారం.

- ఎడిటర్

రంజాన్ తరువాత ఎన్నికల రణక్షేత్రంలోకి

ఆరు గ్యారంటీల అమలుతోపాటు ప్రజల్లోకి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు

ప్రచారానికి ముందే ఎన్నికల పోరుకు సమాయత్తం చేయాలి

కాంగ్రెస్ ముఖ్యనేతలకు సిఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం

ప్రజాపక్షం/హైదరాబాద్

రంజాన్ తరువాత ఎన్నికల రణక్షేత్రంలోకి దిగాలని, ఆరు గ్యారంటీల అమలుతో పాటు భవిష్యత్‌లో చేపట్టబోయే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజాక్షేత్రంలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలకు టిపిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఎన్నికల ప్రచారానికి ముందే కార్యకర్తలను 'ఎన్నికల పోరు'కు సమాయత్తం చేసేలా నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాలను నిర్వహించాని ఆదేశించారు.హైదరాబాద్‌లోని ఎంఎల్ఎ కోమటిరెడ్డి రాజగో పాల్‌రెడ్డి నివాసంలో భువనగిరి లోక్‌సభ నియోజకవర్గ ముఖ్యనేతలతో సిఎం రేవంత్ రెడ్డి తరువాయి 2లో

మే మొదటి వారంలో రాష్ట్రానికి ప్రియాంకగాంధీ

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎఐసిసి నాయకులు ప్రియాంక గాంధీ మే నెల మొదటి వారంలో రాష్ట్రానికి రానున్నారు. ఈ నెల 21న భువనగిరి ఎంపి అభ్యర్థి నామినేషన్ ప్రక్రియ పూర్తి కాగానే , ఆ తర్వాత ఎన్నికల ప్రచార జోరును పెంచాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఇందులో భాగంగానే ఎన్నికల ప్రచారానికి ప్రియాంక గాంధీని రాష్ట్రానికి ఆహ్వానించారు. మే మొదటి వారంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ, చౌటుప్పల్‌లో జరిగే బహిరంగ సభలకు ప్రియాంక గాంధీ హాజరుకానున్నారు.

మేం గుడ్డివాళ్ళం కాదు, క్షమించేదిలేదు

రామ్‌దేవ్‌బాబా యాడ్స్‌కేసులో సుప్రీం మండిపాటు

న్యూఢిల్లీ : యోగా గురు రామ్‌దేవ్ బాబా ప్రకటనల కేసులో ఆయన దాఖలు చేసిన క్షమాపణ లేఖను సుప్రీంకోర్టు తిస్కరరించింది. న్యాయస్థానం గుడ్డిది కాదని, ఈ క్షమాపణ లేఖను సమ్మతించేదిలేదని స్పష్టం చేసింది. రామ్‌దేవ్ బాబా చేసిన చర్యను ఉద్దేవపూర్వకమైదిగా విమర్శించింది. ఈ విషయంలో ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోలేదని కూడా మండిపడింది. రామ్‌దేశ్ బాబా ప్రకటనల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్న కేసులోఆయన కోర్టుకు క్షమాపణలు చెప్పాల్సిందేనని గతంలోనే ధర్మాసనం స్పష్టం చేసింది. అదేసమయంలో ఈ క్షమాపణలను అంగీకరించేదిలేదని కూడా వెల్లడించింది. తమ వైద్య ఉత్పత్తులు అద్భుతాలు సృష్టిస్తాయంటూ అలవికాని, మితి మీరినస్థాయిలో ప్రజలను తప్పుతోవ పట్టించేవిధంగా ప్రకటనలు ఇవ్వడంపై సుప్రీంకోర్టులో పతంజలి ఆయుర్వేదపై కేసు నమోదైంది. ఈ కేసులో జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ అసదుద్దీన్ అమానుల్లాలతో కూడిన ధర్మాసనం పైవిధంగా స్పందించింది. యోగా గురురామ్‌దేశ్ బాబా, ఆయన కంపెనీ పతంజలి ఆయుర్వేదకు చెందిన మేనేజింగ్ డైరెక్టర్ బాలకృష్ణ బుధవారం క్షమాపణలు తెలియజేస్తూ దాఖలు చేసిన అఫిడవిట్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం తిరస్కరించింది. ప్రజలను తప్పుతోవ పట్టించే ప్రకటనలు ఇచ్చినందుకు ఆయన బేషరతుగా లిఖితపూర్వక క్షమాపణలు చెప్పాలనీ, ఐతే ఆ క్షమాపణలను సమ్మతించేదిలేదని కూడా సుప్రీంకోర్టు ఇంతకుముందే వెల్లడించింది. ఐతే ప్రభుత్వం అనుసరిస్తున్న లైసెన్సింగ్ విధానాన్ని కూడా ధర్మాసనం తీవ్రంగా తప్పుపట్టింది.ఈ విషయాన్ని తాము తేలిగ్గా తీసుకోవడం లేదని హెచ్చరించింది. ''మేం తేలిగ్గా తీసుకోవడంలేదు, ఈ విషయం మొత్తం నిగ్గు తేలుస్తాం'' అని పేర్కొంది. షోకాజ్ నోటీసు జారీ చేసిన తర్వాత వారిని ప్రత్యక్షంగా కోర్టుకు హాజరుకావాలని కూడా ధర్మాసనం స్పష్టం చేసింది. కానీ వారు తప్పించుకునే తరువాయి 2లో

చరిత్రను మార్చలేరు

విభజనశక్తులతో ఎవరు చేతులు కలిపారో అందరికీ తెలుసు : రాహుల్

న్యూఢిల్లీ : కాంగ్రెస్ మేనిఫెస్టోపై బిజెపి పదే పదే 'ముస్లిం లీగ్ ముద్ర' వేస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేతర రాహుల్‌గాంధీ స్పందించారు. దేశాన్ని విభజించాలనుకున్న శక్తులతో ఎవరు చేతులు కలిపారనేదానికి చరిత్రే సాక్షి అని స్పష్టం చేశారు. రాజకీయ వేదికల నుంచి అబద్ధాలు చెప్పడం ద్వారా చరిత్ర మారదని తేల్చిచెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో రెండు భావజాలాల మధ్య తరువాయి 8లో

టెట్ దరఖాస్తుల గడువు పొడిగింపు

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) దరఖాస్తుల గడువును ఈ నెల 20 వరకు పొడిగించారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేనా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఒక్క బుధవారం రోజే 24,895 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసకోగా, మార్చి 27 నుండి బుధవారం సాయంత్రం 5:10 నిమిషాల వరకు మొత్తం 2,33,243 దరఖాస్తులు అందాయి. గత సంవత్సరం సెప్టెంబరులో నిర్వహించిన పరీక్షకు 2.91 లక్షల మంది దరఖాస్తు చేశారు. వచ్చే నెల 20 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో 2012 నుంచి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 2015 నుంచి ఉపాధ్యాయ అర్హత పరీక్ష నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్రంలో ఇప్పటి వరకు దాదాపు 2.50 లక్షల మంది టెట్‌లో అర్హత పొందారు.

హోర్డింగ్స్‌పై పేర్లు తప్పనిసరి

న్యూఢిల్లీ : రాజకీయ పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసే హోర్డింగ్స్ విషయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం జాయింట్ డైరెక్టర్ అనూజ్ చండక్ ఓ ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థుల ప్రచార ఖర్చును అంచనా వేయడానికి హోర్డింగ్స్‌పై ప్రచురణ కర్తల పేర్లు తప్పనిసరిగా ముద్రించాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఇటీవల కాలంలో ప్రచురణ కర్తల పేర్లు లేకుండా ఎన్నికల ప్రచారానికి సంబంధించిన బ్యానర్లు, హోర్డింగ్స్ ఎక్కువుగా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఎన్నికల సంఘం రంగంలోకి దిగి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికలు జరిగే అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలి ప్రాంతాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయని అధికారులు తెలిపారు. అలాగే ఎన్నికల సంబంధిత సామాగ్రి, హోర్డింగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని అధికారులకు తరువాయి 8లో

సుజాతనగర్ ఎంపిపి సిపిఐ కైవసం

ప్రజాపక్షం / సుజాతనగర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల ప్రజా పరిషత్ (ఎంపిపి) అధ్యక్ష స్థానాన్ని సిపిఐ కైవసం చేసుకుంది. గతంలో ఎంపిపిపై సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాసం ఆమోదంపొందడంతో అధికారులు సోమవారం నూతన అధ్యక్ష ఎన్నికకు ఎన్నికలు నిర్వహించారు. ఎనిమిది మంది సభ్యులకుగాను ఏడుగురు సభ్యులు సమావేశానికి హాజరుకాగా సభ్యులందరు సిపిఐ అభ్యర్థికి మద్దతుపలికారు. దీంతో సిపిఐకి చెందిన సీతంపేట బంజర ప్రాదేశిక నియోజకవర్గ సభ్యురాలు భూక్య పద్మావతి ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికైంది. మండల ప్రజా పరిషత్ అధ్యక్ష స్థానం సిపిఐ కైవసం చేసుకోవడంతో సోమవారం సిపిఐ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. నూతన ఎంపిపిగా ఎన్నికైన భూక్యా పద్మావతిని సిపిఐ సుజాతనగర్ మండల కార్యాలయంలో తరువాయి 2లో

కవితను ప్రశ్నించాం

ఢిల్లీ కోర్టుకు చెప్పిన సిబిఐ

న్యూఢిల్లీ : ఢిల్లీ మద్యం కేసులో లంచాలు ఇచ్చారన్న ఆరోపణలపై అరెస్టయిన కవితను తాము తీహార్ జైలులో ప్రశ్నించామని కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ బుధవారంనాడు ఢిల్లీ కోర్టుకు తెలియజేసింది. సౌత్ గ్రూప్‌లో కీలక సభ్యురాలుగా ఉన్న కవిత ఆమ్ ఆద్మీ పార్టీకి ముడుపులు సమర్పించిన కేసులో ఆరోపణలపై మార్చి 15వ దీన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు హైదరాబాద్‌లోని ఆమె నివాసం నుండి అరెస్టు చేసి ఢిల్లీకి తరలించారు. ప్రస్తుతం ఆమె తీహార్ జైలులో ఉన్నారు. ఆమెను ప్రశ్నించేందుకు అనుమతి ఇవాలని కోరిన ఇడి అధికారులు అనుమతి పొందాక తీహార్ జైలుకు వెళ్ళి ఆమెను ప్రశ్నించారు. బాహ్య ప్రపంచంలో ఉంటే ఆమె సాక్ష్యులను బెదిరించి కేసు విచారణా ప్రక్రియను తప్పుదోవ పట్టిస్తారన్న కారణంగా ఆమెను ప్రస్తుతం తీహార్ జైలులో బంధించారు. ఆమెను జైలులో ఉండగానే ప్రశ్నించేందుకు అనుతించాలని సిబిఐ అధికారులు కోర్టును కోరారు. ఈనెల ఐదో తేదీన కోర్టు అనుమతి ఇచ్చింది. తాము కవితను ఈనెల ఆరో తేదీన జైలులో విచారణ చేశామని సిబిఐ అధికారులు బుధవారంనాడు కోర్టుకు తెలియజేశారు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కుమార్తె, తెలంగాణ శాసనమండలి సభ్యురాలు కె.కవిత ఢిల్లీ ఎక్సైజు విధానాన్ని రూపొందించాక దానిని సౌత్ గ్రూపునకు లీక్ చేశారని, ఈ గ్రూప్ తరపున క్రియాశీల సభ్యురాలైన కవిత ఆప్ పార్టీకి రూ.100 కోట్ల ముడుపులు చెల్లించడంలో ముఖ్యపాత్ర మధ్యవర్తులద్వారా నిర్వహించారనీ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.

ఫోన్ ట్యాపింగ్ కేసు.. రాధాకిషన్‌రావు రిమాండ్ పొడిగింపు

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో టాస్క్ ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్‌రావు రిమాండ్‌ను కోర్టు పొడిగించింది. వారం రోజుల కస్టడీ బుధవారం ముగియడంతో పోలీసులు ఆయనను నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం ఈ నెల 12 వరకు రిమాండ్‌ను పొడిగిస్తున్నట్లు పేర్కొంది. జైలులో లైబ్రరీకి వెళ్లేందుకు అనుమతించడం లేదని రాధాకిషన్ రావు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. జైలు సూపరింటెండెంట్‌ను సైతం కలవనీయడం లేదని తెలిపారు. దీంతో పోలీసులను న్యాయమూర్తి పిలిపించి ప్రశ్నించారు. లైబ్రరీలోకి అనుమతించడంతో పాటు సూపరింటెండెంట్‌ను కలిసేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆదేశాలు జారీ చేశారు. అంతకుముందు గాంధీ ఆస్పత్రిలో రాధాకిషన్‌రావుకు వైద్య పరీక్షలు తరువాయి 2లో

ధాన్యం వ్యాపారుల దోపిడీ

మార్కెట్ ముందు రైతుల ఆందోళన

అడ్డి వ్యాపారి లైసెన్స్ రద్దు చేయాలని ఆదేశించిన జాయింట్ కలెక్టర్

మార్కెట్‌లో అక్రమాలపై విచారణ జరపాలి : సిపిఐ నాయకుడు సిహెచ్ రాజారెడ్డి

ప్రజాపక్షం-/జనగామ ప్రతినిధి

జనగామ వ్యవసాయ మార్కెట్‌లో వ్యాపారుల దోపిడి మొదలైంది. ధాన్యానికి రూ.2023లు మద్దతు ధర చెల్లించాల్సి ఉండగా తేమ పేరుతో రూ.1526లకే కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులు మార్కెట్ ముందు ఆందోళనకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మార్కెట్‌కు చేరుకొని విచారించారు. తక్కువ ధర వేసిన వ్యాపారి లైసెన్స్ రద్దు చేయాలని ఆదేశించారు. తేమ ఉన్న ధాన్యం రూ.1900లకు తక్కువ కొనుగోలు చేయొద్దని ఆదేశించారు. కాగా మార్కెట్‌లో ప్రభుత్వ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకుండా అడ్డుకుంటూ, గత రెండేళ్లుగా జరిగిన దోపిడీపై విచారణ చేపట్టాలని, తక్కువ ధర వేసిన వ్యాపారుల లైసెన్స్‌ను రద్దు చేయాలని జనగామ మాజీ ఎంఎల్ఎ, సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి డిమాండ్ చేశారు. జనగామ ప్రాంతంలో దిగుబడి అయినా రబీ ధాన్యం ఇప్పుడిప్పుడే మార్కెట్‌కు వస్తుంది. అయితే ఆశించిన మేరకు జిల్లాలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులు సైతం తరువాయి 2లో

కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థిగా నివేదిత 03

అసలైన ఉగ్రవాద సంస్థ నాటో! 04
కట్టిన దుస్తులు పసుపు – పట్టినజెండా ఎరుపు

సుప్రీంకోర్టును ఆశ్రయించిన కేజ్రీవాల్



న్యూఢిల్లీ : ఢిల్లీ మద్యం కేసులో అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మద్యం అవినీతి కేసులో ధనాన్ని లెక్కల్లో చూపించకుండా అక్రమంగా ఇతర మార్గాల్లోకి మళ్లించారన్న ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వద్ద తగినన్ని ఆధారాలు ఉన్నాయని ఢిల్లీ హైకోర్టు ఈనెల 9వ తేదీన కేంద్ర దర్యాప్తు సంస్థను సమర్థించడంతో కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇడి అధికారుల వద్ద కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా తగినన్ని ఆధారాలు ఉండబట్టే ఆయన్ను అరెస్టు చేశారని సమర్థించింది. న్యాయం అనేది అందరికీ ఒకటేననీ, ముఖ్యమంత్రికి ఒక న్యాయం, సామాన్య ప్రజలకు మరో న్యాయం ఉండబోదని, ఈ కేసులో సాక్షులు కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా సాక్ష్యం ఇచ్చారని, ఆ మేరకు ఇడి అధికారుల వద్ద తగినన్ని ఆధారాలు ఉండబట్టే ఆయనను అరెస్టు చేశారని హైకోర్టు సమర్థించింది. దీనిని వ్యతిరేకిస్తూ కేజ్రీవాల్ తాజాగా సుప్రీం కోర్టుకు వెళ్ళారు. ''నేను ఈ–మెయిల్ చూస్తాను, నాకు పంపించండి మెయిల్'' అని కేజ్రీవాల్ తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వికి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ తెలియజేశారు. ఏ మాత్రం విశ్వసించదగని పత్రాల ఆధారంగా ఆయనను అరెస్టు చేశారని, ఈ కేసును తక్షణం విచారణకు తీసుకోవాలని అభిషేక్ సింఘ్వి సుప్రీంకోర్టును కోరారు.

హైకోర్టు కేసును సవాలు చేసిన ఢిల్లీ సిఎం

హైకోర్టు ఈనెల 9న ఇచ్చిన తీర్పులో చేసిన వ్యాఖ్యలను ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తప్పుపట్టారు. ప్రజలను ఈ ఎన్నికల్లో తప్పుతోవ పట్టించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తరువాయి 2లో

అప్పులు బారెడు... పొదుపు మూరెడు..

అప్పుల ఊబిలో భారతీయ కుటుంబాలు

జిడిపిలో 40 శాతానికి పెరిగిన కుటుంబ రుణాలు

మోతీలాల్ ఓస్వాల్ సర్వేలో వెల్లడి

న్యూఢిల్లీ : ఒకవైపు ప్రపంచంలో మనదే ఐదవ ఆర్థిక వ్యవస్థ అని ప్రధాని మోడీ ఘనంగా చెప్పుకుంటున్నారు. మూడోసారి అధికారాన్ని కట్టబెడితే ప్రపంచంలోనే మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ చేస్తానని రంగుల కల చూపిస్తున్నారు. మరోవైపు ప్రపంచ కుబేరుల జాబితాలో మన అదానీ, అంబానీలు దూసుకుపోతున్నారు. అలాంటిది దేశంలో సామాన్యుల కుటుంబ పరిస్థితులు ఎలా ఉన్నదని చూస్తే అప్పుల కుప్పగా మారిందని స్పష్టమవుతోంది. ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ మోతీలాల్ ఓస్వాల్ నిర్వహించిన సర్వేలో భారతదేశంలో కుటుంబాల అప్పులు మునుపెన్నడూ లేని రీతిలో జాతీయ స్థూల జాతీయోత్పత్తి(జిడిపి) లో 40 శాతానికి చేరింది. అదే సమయంలో కుటుంబ పొదుపు జిడిపిలో కేవలం ఐదు శాతానికి పడిపోయింది. గత ఏడాది డిసెంబర్ (2023– 24 మూడవ త్రైమాసికం) నాటి లెక్కల ఆధారంగా మోతీలాల్ ఓస్వాల్ సంస్థ పరిశీలనలో ఈ లెక్క తేలింది. కుటుంబ అప్పులు, ప్రైవేటు వ్యక్తిగత రుణాలు శరవేగంగా పెరిగిపోయాయని, బ్యాంకు రుణాలు, వ్యవసార రుణాలు, వ్యాపార రుణాలు తరువాతి స్థానంలో ఉన్నాయని పేర్కొంది. గత ఆర్థిక సంవత్సరం తొలి 9 మాసాలలో స్థూల ఆర్థిక పొదుపులో అంతకుముందు ఏడాది కంటే స్వల్ప పెరుగుదల (10.5 శాతం నుండి 10.8) కనిపించింది. అదే సమయంలో ఆర్థిక భారాలు జిడిపిలో 5.5 నుండి 5.8 శాతానికి పెరిగింది. ఇది స్వతంత్ర భారతదేశ చరిత్రలో రెండవ సారి అత్యధిక పెరుగుదల. భారతదేశ స్థూల జాతీయ పొదుపు (జిడిఎస్) జిడిపిలో 30.2 శాతానికి పడిపోయింది. ఇది 2013–14, 2018–19 ఆర్థిక సంవత్సరాలలో నమోదైన 31— 32 శాతాలకంటే తక్కువ. కుటుంబాల నికర విత్త పొదుపు తరుగుదల నాటకీయంగా పడిపోయిందని మోతీలాల్ ఓస్వాల్ రిపోర్ట్ తెలియజేసింది. నికర విత్త పొదుపు పడిపోవడానికి కారణం ఆదాయ వృద్ధి మందకొడిగా ఉండబోదని పేర్కొంది. ఆదాయంలో వృద్ధి మందగమనంతో నికర విత్త పొదుపు రికార్డు స్థాయిలో జిడిపిలో 5 శాతానికి పడిపోయింది. 2023–24లో ప్రైవేటు వినియోగం, కుటుంబ పెట్టుబడి వృద్ధి బలహీనపడడం తరువాయి 2లో

బిజెపి ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకలించాలి

మాణిక్ సర్కార్

అగర్తలా : లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించి, ఇండియా కూటమి నేతృత్వంలో ప్రజాస్వామ్య, లౌకిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలకు సిపిఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యుడు, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ పిలుపునిచ్చారు. పశ్చిమ త్రిపుర పార్లమెంట్ నియోజకవర్గంనుంచి పోటీ చేస్తున్న తరువాయి 2లో

నోబెల్ బహుమతి గ్రహీత పీటర్ హిగ్స్ మృతి

స్కాట్‌లాండ్ బ్రిటన్‌లోని ఎండిన్‌బర్గ్ విశ్వవిద్యాలయంలోలో పనిచేసిన భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత పీటర్ హిగ్గిన్ స్కాట్‌లాండ్‌లోని ఎడిన్‌బర్గ్‌లో కన్నుమూశారు. సబ్ టామిక్ కణాల ద్రవ్యరాశిపై చేసిన పరిశోధనలకుగాను 2013లో భౌతికశాంలో ఆయనకు నోబెల్ బహుమతి లభించింది. ఆయన తన 94 వ ఏట ఈనెల 8 న మరణించారు. కణాల ద్రవ్యరాశిపై ఆయన చేసిన పరిశోధనలకు హిగ్స్ మెకానిజం గా నామకరణం చేశారు. బోసాన్ అనే ఒక కొత్త కణం ఉనికిని కనుగొన్న భౌతిక పరిశోధనల విజయం హిగ్స్‌కు నోబెల్‌బహుమతిని తెచ్చిపెట్టింది. భౌతికశాం గొప్ప లక్ష్యాలలో బోసాన్ కణాన్ని కనుగొనడం ఒక అతిముఖ్యమైనది. ప్రపంచంలోనే అత్యంత పెద్దదైన శక్తిమంతమైన లార్జ్ హాడ్రాన్ కొలైడార్ అనే శక్తికణం వద్ద ఆయన ఈ బోసాన్ అనే కొత్త కణాన్ని 2012 లో కనుగొన్నారు. విశ్వం ప్రారంభమైనప్పుడు ఆయస్కాంత క్షేత్రం అభివృద్ధి, కణాల అభివృద్ధి సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. ఆయన సాధించిన విజయాలకుగాను రాయల్ సొసైటీ నుండి 1981లోనే ఆయనకు అనేక సత్కారాలు, పతకాలు లభించాయి. బిబిసిలో సౌండ్ ఇంజనీర్‌గా పనిచేసిన థామస్ వేర్ హిగ్స్ కుమారుడు పీటర్ హిగ్స్. ఆయన అనేక ఆవిష్కారాలు చేశారు. హ్యూస్ మెడల్, డిరాక్ మెడల్, రూదర్‌ఫర్డ్ మెడల్,రాయల్ మెడల్ సహా అనేక పురస్కారాలు, సత్కారాలు ఆయన అందుకున్నారు. ఆయనకు ఇద్దరు పిల్లలు.

ప్రపంచ వృద్ధ మానవుడిపై వివాదం

124 ఏళ్ళ వృద్ధుడు మా దేశంలోనే ఉన్నాడు సవాలు చేసిన పెరూ ప్రభుత్వం

లిమా : ప్రపంచ వృద్ధ మానవుడు తమ దేశంలోనే ఉన్నాడని పెరూ అధికారులు స్పష్టం చేశారు. ఇటీవల బ్రిటన్‌కు చెందిన వ్యక్తిని ప్రపంచ వృద్ధుడుగా గుర్తించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు వారు సర్టిఫికెట్ కూడా మంజూరు చేశారు. ఐతే పెరూ ప్రభుత్వ అధికారులు ఈ వరల్డ్ రికార్డును సవాలు చేశారు. 124 ఏళ్ళ వయసుగల మార్సెలిన్ అబాద్ ప్రపంచంలో అందరికంటే వృద్ధుడనీ, తమ దేశంలోనే ఉన్నాడని వారు పేర్కొన్నారు. ఈనెల 5వ తేదీన అబాద్ 124వ పుట్టిన రోజు చేసుకున్నారని పెరూ అధికారులు ప్రకటించారు. మార్సెలిన్ అబాద్ 1900 లో జన్మించారని, పెరూలోని హ్యూయానుకో ప్రాంతంలో ఆయన జీవిస్తున్నారనీ ఆ దేశ అధికారులు ప్రకటించారు. పెరూ ప్రభుత్వం ఆయనను ''మచికో'' అని పిలుస్తున్నది. అంటే మంచి ఆరోగ్యవంతుడు, స్నేహభావంగల వ్యక్తి అని అర్థం. గిన్నిస్ రికార్డుల్లోకి ఎక్కించేందుకు తాము కృషి చేస్తున్నామని వారు ప్రకటించారు. బ్రిటన్‌కు చెందిన 111 సంవత్సరాలు వయసుగల జాన్ టిన్నిస్ వుడ్ ప్రపంచంలో సజీవంగా ఉన్న వృద్ధుడుగా గిన్నిస్ రికార్డులోకి ఎక్కారు. యునైటెడ్ కింగ్‌డన్ సౌత్‌పోర్టులో ఆయన నివసిస్తున్నారు. ఆయన వయసు 111 సంవత్సరాల 224 రోజులు. వెనిజులాకు చెందిన జువాన్ వెసెంటే పెరెజ్ మోరా ఏప్రిల్ 2వ తేదీన మరణిచడంతో ఆయన స్థానంలో టిన్నిస్‌వుడ్ గిన్నిస్ రికార్డుల్లో గుర్తింపు పొందారు. పెరేజ్ మోరా 114 సంవత్సరాల 311 రోజులు జీవించిన తర్వాత నాలుగు రోజుల క్రితం మరణించారు.

ఓవైపు దాడులు.. మరోవైపు రోడ్లమీదే పాలస్తీనియన్ల ప్రార్థనలు

పెద్ద తప్పు చేసిన నేతన్యాహూ : బైడెన్

పాలస్తీనాను ప్రత్యేకదేశంగా గుర్తించిన ఆస్ట్రేలియా

గాజా : పాలస్తీనాలో ప్రజలు రంజాన్ మాసం ముగింపు సందర్భంగా ఈద్ ఉల్ ఫితర్ ఉత్సవంలో భాగంగా ప్రార్థనలు చేస్తుండగానే మరోవైపు బుద్ధిమ మార్చుకోని ఇజ్రాయిల్ పాలస్తీనియన్లపై బాంబుదాడులు చేసింది. రమదాన్ ముగింపు సందర్భంగా అల్ అక్సా మసీదులోకి ప్రవేశించేందుకు అతి కఠినమైన ఆంక్షలు విధించింది. కేవలం 60 ఏళ్ళు వయసు దాటిన మగవారు, 50 ఏళ్ళు వయసు దాటిన స్త్రీలు మాత్రమే మసీదులోకి వెళ్ళాలని ఆంక్షలు పెట్టింది.గాజా ప్రాంతంలో దాదాపు మసీదులన్నీ ధ్వంసం కావడంతో ప్రజలు అనివార్యంగా రోడ్లమీదే ప్రార్థనలు చేశారు. ఈ దుర్భర పరిస్థితులపట్ల ఐక్యరాజ్య సమితి తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. ఇది అత్యంత హృదయవిదారకమైన పరిస్థితి అని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనీ గుటెర్రస్ పేర్కొన్నారు. సెంట్రల్‌గాజాలోని అల్ నుసైరత్ రెఫ్యూజీ క్యాంప్‌పై ఇజ్రాయిల్ సైన్యం చేసిన తాజా దాడుల్లో 14 మంది మరణించారు. ఇజ్రాయిల్‌ను మొదటి నుండీ సమర్థిస్తూ వచ్చిన అమెరికా ఇరకాటంలో పడింది. దీంతో యూనివిజన్ నెట్‌వర్క్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇజ్రాయిల్‌పై మండిపడ్డారు. ''ఇజ్రాయిల్ ప్రధానమంత్రి నేతన్యాహూ చాలా పెద్ద తప్పు చేస్తున్నారు, నేను ఆయనతో అంగీకరించడంలేదు, వెంటనే ఆయన ఆరూ లేదా ఎనిమిది రోజులపాటు కాల్పుల విరమణ పాటించాలి. ఆ తర్వాత ఒక నిర్ణయం తీసుకోవాలి'' అని బైడెన్ తన ఇంటర్వ్యూలో ప్రతిపాదించారు.

అమెరికా నౌకపై హౌతీ క్షిపణి దాడి

గల్ఫ్ ఆఫ్ ఈడెన్‌లో హౌతీ ఉగ్రవాదులు అమెరికా నౌకపై దాడి క్షిపణి చేశారు. ఐతే ఆమెరికా నావికాసిబ్బంది ఈ దాడిని తిప్పికొట్టింది. అదేసమయంలో హౌతీలపై జరిగిన దాడుల్లో భారీ సంఖ్యలో ఆయుధాలను స్వాధీనం చేసుకుంది. 5,000 ఎ.కె 47 తుపాకులు, 50,000 ఇతర ఆయుధ

సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.పాలస్తీనాను ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రత్యేకదేశంగా గుర్తించింది. ఇదిలా ఉండగా, ఇకమీద తాము పాలస్తీనాను పాలస్తీనా స్టేట్‌గా గుర్తిస్తున్నట్లు ప్రకటించింది. పాలస్తీనా సమస్య పరిష్కారానికి ఆ ప్రాంతాన్ని ఒక దేశంగా గుర్తించడం ఒక్కటే ప్రపంచానికి ఉన్న ఏకైక కర్తవ్యమని స్పష్టం చేసింది. మరోవైపు ఫ్రాన్స్ దేశం కూడా పాలస్తీనాకు తన సంఘీభావం ప్రకటించింది.

ధరల సంక్షోభం మధ్య దక్షిణ కొరియా ఎన్నికలు

ప్రతిపక్షంవైపే మొగ్గు చూపిన ఎగ్జిట్ పోల్స్

ప్రపంచం

సియోల్ : ధరల సంక్షోభం, ఉత్తర కొరియా ప్రమాదం వంటి సమస్యల మధ్య దక్షిణ కొరియాలో బుధవారంనాడు సార్వత్రిక ఎన్నికలకు పోలింగ్ జరిగింది. 300 స్థానాలు ఉన్న దక్షిణ కొరియా పార్లమెంటుకు ఎన్నికల్లో ఇప్పటికే 30 శాతంమంది ముందస్తు ఓటింగ్ ప్రక్రియను పూర్తిచేశారు. దక్షిణ కొరియాలో గడచిన రెండు రోజులుగా ఈ ముందస్తు ఓటింగ్ పూర్తికాగా, మిగిలినవారు బ్యాలట్ విధానంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఐతే ఎగ్జిట్ పోల్స్‌లోప్రతిపక్ష లిబరల్ పార్టీలే గెలుస్తాయని వెల్లడైంది. కెబిఎస్, ఎంబిసి, ఎస్‌బిఎస్ అనే మూడు ప్రధాన టవీ స్టేషన్లు కలిసి ఈ ఎగ్జిట్ పోల్స్ నిర్వహించాయి. ప్రధాన ప్రతిపక్షం డెమోక్రటిక్ పార్టీ, దాని అనుబంధ పార్టీ కలలిసి 178 లేదా 197 సీట్లు గెలుచుకుంటాయని ప్రజాభిప్రాయంలో వెల్లడైంది. ప్రస్తుత దేశాధ్యక్షుడు యూన్ సుక్ యేల్ పరిపాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఆహారం ధరలు అనూహ్యంగా పెరిగాయి. మరోవైపు వైద్యులు కూడా సమ్మె చేస్తున్నారు. వారం రోజులుగా గ్రీన్ ఆనియన్స్ ధరలు 2.2 డాలర్ల నుండి 2.9 డాలర్లకు పెరిగాయి. దేశాధ్యక్షుడు యూన్ ఉల్లి మార్కెట్‌లను పరిశీలించి ఫొటోలు దిగి ప్రజలకు భరోసా ఇస్తున్నారు. ఉల్లిపాయలను డిస్కౌంట్ ధరలకు విక్రయించే ఏర్పాట్లు చేశారు. ఈ రెండు సమస్యలూ ప్రస్తుత అధ్యక్షుడు యూన్‌కు సవాలుగామారగా, ఈ పరిస్థితులు ప్రతిపక్ష డెమోక్రటిక్ పార్టీకి అనుకూలంగా ఉన్నాయి. ఉత్తర కొరియా నుండి ఏ క్షణంలో బాంబులు మీద వచ్చి పడతాయో తెలియడంలేదని పౌరులు ఆందోళనతో ఉన్నారు. వారి భయాలు తొలగించడంలో కూడా ప్రస్తుత ప్రభుత్వం విఫలమైంది.

ఇజ్రాయిల్‌కు శిక్ష తప్పదు : ఖొమైనీ

మేమే ప్రత్యక్ష దాడి చేస్తాం ఇజ్రాయిల్

టెహ్రాన్ : ఇజ్రాయిల్‌కు శిక్ష తప్పదని ఇరాన్ దేశ సర్వోన్నత నాయకుడు ఆయుతొల్లా ఖొమైనీ హెచ్చరించారు. రమదాన్ ముగింపు సందర్భంగా బుధవారం ప్రార్థనల సందర్భంగా జాతిని ఉద్దేశించి ప్రసంగించిన ఖొమైనీ ఇజ్రాయిల్‌కు మరోసారి గట్టి హెచ్చరిక చేశారు. దీంతో ఇజ్రాయిల్ కూడా అందుకు దీటుగా స్పందించింది. ఒకవేళ తమపై ఇరాన్ గనుక దాడులు చేస్తే తామే ప్రత్యక్ష దాడులు చేస్తామని ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి కట్జ్ ప్రతిగా మరో హెచ్చరిక చేశారు. ఈ రెండు దేశాలు పరస్పరం హెచ్చరికలు చేసుకోవడం, హిజ్బుల్లా ఉగ్రవాదులు సైతం జోక్యం చేసుకుని ఇరాన్ తనవద్ద ఉన్న బలమైన ఆయుధాలను సర్థవంతంగా ఉపయోగించడంలేదని, ఇజ్రాయిల్‌పై దాడులు చేయడం లేదని ఇప్పటికే రెచ్చగొట్టే ప్రకటనలు చేసింది. ఆయుతొల్లా ఖొమైనీ ఇజ్రాయిల్‌కు హెచ్చరిక చేయడం ఇది రెండోసారి.దీంతో ఇరాన్ ప్రత్యక్షంగా ఇజ్రాయిల్‌తో తలపడుతుందన్న ఆందోళనలు కూడా పెరుగుతున్నాయి.

మమ్మల్ని ఏ శక్తీ ఆపలేదు : నేతన్యాహూ

రఫాపై దాడులు చేయకుండా ప్రపంచంలో ఏ శక్తీ తమను అడ్డుకోలేదని ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజిమన్ నేతన్యాహూ మరోసారి తాజాగా నోరు పారేసుకున్నారు. అమెరికా చేసే ఒత్తిడి మమ్మల్ని అడ్డుకోలేదు అని నేతన్యాహూ అన్నారు. ఆమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఒక ఇంటర్వ్యూలో, నేతన్యాహూ చాలా పపెద్ద తప్పు చేశారని విమర్శించారు. వెంటనే కాల్పుల విరమణ పాటించాలని కోరారు. దీనికి సమాధానంగా బుధవారంనాడు నేతనన్యాహూ ప్రకటన చేస్తూ, ఆమెరికా ఒత్తిడి తమను అడ్డుకోలేదన్నారు. ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడిఎఫ్)లో కొత్త రిక్రూట్‌మెంట్లు చేసుకకుంటున్నట్లు ఆయన చెప్పారు. అదేవిధంగా ఇజ్రాయిల్ నౌకా బలానికి కొత్త సాంకేతికత సి–డోమ్ అనే రక్షణ వలయం ఏరాటు చేస్తున్నట్లు వార్తలు వెలువడ్డాయి. ఎలాన్‌మస్క్ సాయంతో యుద్ధంలో ఐడిఎఫ్ ఆర్టిఫీషియల్ ఇంటిజన్స్‌నుకూడా ఇజ్రాయిల్ ఉపయోగిస్తున్నదని ఇప్పటికే ఆరోపణలు వచ్చాయి. ఇప్పటికే పాలస్తినాలో 14 లక్షలమంది ప్రజలు ఇళ్ళుకోల్పోయారు. అక్టోబరు 31 నుండి ఇప్పటివరకూ జరిగిన యుద్ధంలో 177 మంది ఐక్యరాజ్యసమితి సహాయ సిబ్బంది మరణించినట్లు ఐక్యరాజ్యసమితి అధికారులు ప్రకటించగా, ఈ యుద్ధంలో ఇప్పటివరకూ 33,330 మంది పాలస్తినా ప్రజలు మరణించారని పాలస్తినా అధికారసంస్థ ప్రకటించింది. మరో 140 మంది జర్నలిస్టులుకూడా ఇప్పటివరకూ ప్రాణాలు కోల్పోయారు.

యూనివర్సిటీ ఆఫ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్‌తో ఇఎస్‌సిఐ భాగస్వామ్య ఒప్పందం

ప్రజాపక్షం/హైదరాబాద్ : రోజురోజుకు టెక్నాలజీ మారుతున్న నేటి ప్రపంచంలో ఆధునిక కోర్సులపై యువత మొగ్గు చూపుతున్నందున ఫుల్ స్టాక్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్స్‌లో భాగంగా ఫైవ్ జి. టెక్నాలజీ, బ్లాక్ చైన్ టెక్నాలజీ, ఆర్టిఫిషల్ టెక్నాలజీ తదితర అత్యాధునిక కోర్సులకు సంబంధించి ఆయా కోర్సులను ఆన్ లైన్, ఆఫ్ లైన్‌ల ద్వారా ఇక్కడి యువతకు శిక్షణ ఇచ్చి వారి ఉజ్వల భవితకు తోడ్పాటు అందించాలనే ఉద్దేశ్యంతో యునైటెడ్ స్టేట్స్‌లోని కాలిఫోర్నియాకు చెందిన యూనివర్సిటీ ఆఫ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్‌తో గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా (ఈఎస్‌సిఐ) భాగస్వామ్య ఒప్పందం చేసుకుంది. ఎస్కీ బోర్డు రూమ్‌లో జరిగిన ఈ సమావేశంలో ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ వావుతో పాటుగా, కార్యాలయ చీఫ్ లక్ష్మి కాంత రావు, పలు డివిజన్‌లకు చెందిన హెడ్స్ ఆఫ్ డిపార్ట్ మెంట్స్, యూనివర్సిటీ ఆఫ్ ఎమర్జింగ్ టెక్నాలజీ అసోసియేట్ వైస్ ఛాన్సలర్ చంద్ర ఎస్.దసకతో పాటుగా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రసాద్ మావూదూరి, ఆర్.డి.వి ప్రసాద్‌లు పాల్గొన్నారు. ఈ కోర్సులను స్టడీ చేసిన యువత మేకిన్ ఇండియాలో భాగంగా ఇక్కడే అద్భుతమైన ప్రతిభను చూపెట్టే అవకాశం ఉంటుందని, ఇలాంటి కోర్సులను ప్రవేశపెట్టాలనే ఆలోచనకు యూనివర్సిటీ ఆఫ్ ఎమెర్జింగ్ టెక్నాలజీ ప్రతినిధులు సహకరిస్తున్నందుకు వారికీ ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు ధన్యవాదాలు తెలిపారు.

ఆశ్రయించిన కేజ్రీవాల్

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు తప్పుడు కేసులు తనపై బనాయించారని కేజ్రీవాల్ మొదటి నుండీ వాదిస్తున్నారు. అవిశ్వనీయ సమాచారంతో ఇడి అధికారులు తనను అరెస్టు చేశారని ఆయన వాదిసున్నారు. కానీ ఈ కేసులో హైకోర్టు ఆయనకు వ్యతిరేకంగా ఎన్‌ఫోర్స్‌మెంటట్ డైరెక్టరేట్‌కు అనుకూలంగా తీర్పు చెప్పింది. కేజ్రీవాల్ తరపు న్యాయవాది వివేక్ జైన్ పిటిఐ వార్తాసంస్థతో మాట్లాడుతూ, ''మేం సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేశాం, హైకోర్టు వ్యాఖ్యలనను సవాలు చేశాం, ఇడికి అనుకూలంగాఉన్న ఆ ఉత్తర్వులను మేం వ్యతిరేకిస్తున్నాం, ఇది పూర్తిగా విశ్వసనీయతలేని సమాచారం'' అన్నారు. ఐతే పలు సార్లు కేజ్రీవాల్‌కు ఇడి అధికారులు ఇచ్చిన సమన్లను తిరస్కరించారు. వారు చెప్పినవిధంగా వారి ఎదుట ఆయన హాజరుకాలేదు. వ్యక్తిగతస్థాయిలో కేజ్రీవాల్ ఈ అవినీతి సొమ్మును అక్రమమార్గంలో తరలించిన కేసులో నిందితుడుగా ఉన్నాడని హైకోర్టు తన తాజా తీర్పులో ఇడి అధికారును సమర్థించడంతో కేజ్రీవాల్ ఆగ్రహించి సుప్రీంకోర్టులో సవాలు చేశారు. హైకోర్టు ఆయనకు రక్షణ ఇచ్చేందుకు తిరస్కరించడంతో మార్చి 21నఇడి అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారు.

రిమాండ్ పొడిగింపు (మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. కోర్టు రిమాండ్ విధించిన అనంతరం చంచల్‌గూడ జైలుకు తరలించారు.

ప్రత్యేక పిపిని నియమించనున్న ప్రభుత్వం!

మరోవైపు ఈ కేసుకు సంబంధించి కోర్టులో విచారణ కోసం ప్రత్యేక పిపిని నియమించే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. నెలరోజులుగా పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. రాధాకిషన్‌రావుతో పాటు మాజీ అడిషనల్ ఎస్‌పిలు భుజంగరావు, తిరుపతన్న, మాజీ డిఎస్‌పి ప్రణీత్‌రావులను అరెస్ట్ చేశారు. హై ప్రొఫైల్ కేసు కావడంతో ప్రత్యేక పీపీని నియమించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

పెకిలించాలి (మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఇండియా కూటమి అభ్యర్థి అశీష్ కుమార్, అగర్తలా అసెంబ్లీ నియ్జోకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికల్లో పోటీ చేస్తున్న రతన్‌దాస్‌కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో మాణిక్ సర్కార్ పాల్గొని ప్రసంగించారు. అధికార బిజెపి దుష్టపాలనపై ఆయన మండిపడ్డారు. దేశంలో పేదరికం, నిరుద్యోగం, అరకొర వేతనాలు, విద్య ప్రైవేటీకరణ, ఆరోగ్యం వంటి మొదలైనవి దేశంలో ప్రబలంగా ఉన్నాయని, అందుకే ప్రస్తుత ప్రభుత్వాన్ని గద్దెదించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలకు మద్దతు పలకాలకు మాణిక్ విజ్ఞప్తి చేశారు. 'ప్రజలు ఉద్యోగాలు కోల్పోతున్నారు. కంపెనీలు మూతపడుతున్నాయి. శ్రామిక వర్గ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు' అని అన్నారు. ఈ నేపథ్యంలో ఒకవైపు లోక్‌సభ ఎన్నికల పోరు, మరోవైపు ఉనికి కోసం పోరాటం చేస్తున్నారన్నారు. సమావేశాలకు హాజరుకాకుండా, రాజకీయ ప్రసంగాలు వినకుండా కుటుంబ సభ్యులను సంఘటితం చేయాలని ప్రజలను కోరారు. '2023 (అసెంబ్లీ ఎన్నికలు)లో ఏమి జరిగిందో మీరు చూశారా?... మీకు కావాలా? ' అని ప్రశ్నిస్తూ కచ్చితంగా దీనిని ఎవరూ కోరుకోరన్నారు. అందరు తప్పకుండా ఓటు వేయాలని మాజీ సిఎం కోరారు. తాము మీతోనే ఉన్నామని, మిమ్మలను ఎవరైనా అడ్డుకుంటే రోడ్డుపై కూర్చొని నిరసన తెలపాలని సూచించారు.

ఎన్నికల రణక్షేత్రంలోకి

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం.నరేందర్ రెడ్డి, భువనగిరి లోక్‌సభ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంఎల్‌ఎలు మల్‌రెడ్డి రంగారెడ్డి, వేముల వీరేశం, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జనగామ అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డితో పాటు భువనగిరి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన పార్టీ సమన్వకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనగిరి లోక్‌సభ నియోజకవర్గంలో తాజా రాజకీయ పరిస్థితులు, ప్రచారం చేయాల్సిన అంశాలు, ప్రత్యర్థుల బలాబలాలు, ప్రచార కార్యాచరణ, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు తదితర అంశాలపై సిఎం రేవంత్ రెడ్డి చర్చించారు. ఈ నెల 12 నుండి 18వ తేదీ వరకు ఏడు నియోజకవర్గాల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించాలని, ఈ నెల 21న నామినేషన్ దాఖలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. కాగా రంజాన్ పండగ తర్వాత ఈనెల 12 నుండి పోలింగ్ జరిగే 'మే 13' వరకు కార్యకర్తలంతా క్షేత్రస్థాయిలోనే ఉండేలా కార్యచరణ ను రూపొందించుకోవాలని రేవంత్‌రెడ్డి పార్టీ శ్రేణులకు సూచించినట్టు తెలిసింది. కాగా భువనగిరి గెలపుబాధ్యతలను ఎంఎల్‌ఎ రాజగోపాల్ రెడ్డికి అప్పగించారు.

2 లక్షల మెజార్టీ తగ్గకుండా గెలిపిస్తాం రాజగోపాల్ రెడ్డి

భువనగిరి ఎంపి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని రెండు లక్షల మెజార్టీ తగ్గకుండా గెలిపిస్తామని కాంగ్రెస్ ఎంఎల్‌ఎ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. సమావశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు అప్పగించిదని, అనేక అంశాలతో పాటు ఎన్నికల్లో ముందుకెళ్లే అంశాలపై కూడా సమీక్షించామన్నారు. నామినేషన్ కార్యకర్తల సమావేశం,భువనగిరి లోక్‌సభ పరిధిలో టిఆర్‌ఎస్ చాప్టర్ క్లోస్ అయిందని, బిజెపి లేదని, తదమే గెలుపు తధ్యమని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త రాత్రింబవళ్లు కష్టపడాల్సిందేనని, పోలింగ్ వరకు ప్రతి నియోజకర్గంలో అతి విశ్వాసంతో పోకుండా , విశ్వాసంతో ముందుకెళ్లాలని సూచించారు. ఎంపి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 12 నుంచి నియోజక వర్గాల వారిగా విస్తృత స్థాయి సమావేశాలను నిర్వహిస్తామన్నారు. ప్రతి రోజూ ఒక్క నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తలను కలువాలి. ర్యాలీలను నిర్వహించాలని సిఎం సూచించిన విషయాన్ని కిరణ్ కుమార్‌రెడ్డి తెలిపారు.

మేం గుడ్డివాళ్ళం కాదు, క్షమించేదిలేదు

(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నం చేస్తున్నారని ధర్మాసనం విమర్శించింది. ఈ కేసులో తృణీకరణభావంతో వ్యవహరిస్తున్న ఈ ఇద్దరికీ సంబంధించిన మొత్తం గత చరిత్ర విషయాలు కూడా పరిగణనలోకి తీసుకుంటామని, వారు తీరిగ్గా దాఖలు చేసిన అఫిడవిట్‌ను సమ్మతించే విషయంలో తమకున్న మినహాయింపులనను వ్యక్తం చేశామని పేర్కొంది. తదుపరి ఈ కేసు విచారణను ఈనెల 16వ తేదీకి వాయిదా వేశారు. ఈ కేసులో రామ్‌దేవ్ బాబా, బాలకృష్ణలు మొదట క్షమాపణలు చెప్పాల్సింది కోర్టుకు కాదనీ, మీడియాకు క్షమాపణలు తెలియజేయాలని ధర్మాసనం మొదటే చెప్పింది. చాలా ఆలస్యంగా ఈ క్షమాపణల అఫిడవిట్ దాఖలు చేశారని విమర్శించింది. రాష్ట్ర లైసెన్సింగ్ అథారిటీకి చెందినవారంతా మొద్దునిద్రలో కూరుకుపోయారని విమర్శించింది. ఈ క్రియారాహిత్యానికి కారణం ఏమిటో వివరణ ఇవ్వాలని కోరింది. మా ఉత్తర్వులను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేశరని కోర్టు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీకి స్పష్టం చేసింది. రామ్‌దేశ్ బాబా, బాలకృష్ణ వేరు వేరుగా క్షమాపణలు తెలిజేస్తూ రెండు అఫిడవిట్‌లు దాఖలు చేశారు. ఏ వైద్య ఉత్పత్తులైనా మార్కెటింగ్‌చేసేటప్పుడు ఇకమీదట చట్టాలను ఉల్లంఘించకూడదని, తమ తమ బ్రాండ్ల ప్రకటనల విషయంలో కూడా మితి మీరిన అతిశయోక్తులు ప్రదర్శించకూడదని ధర్మాసనం నవంబరు21న జారీ చేసిన ఉత్తర్వులలో స్పష్టం చేసింది. మీడియా వార్తలను గానీ, తమ ఉత్తర్వులను గానీ పతంజలి కంపెనీ లక్ష్యపెట్టకపోవడంతో ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సుప్రీంకోర్టులో పతంజలి సంస్థకు వ్యతిరేకంగా పిటిషన్ దాఖలు చేసింది. దీనిపైనే ఈ విచారణ కొనసాగుతున్నది. ఆ సంస్థ ఉత్పత్తుల చెల్లుబాటు విషయంపై నిగ్గదీస్తూ వేసి ప్రశ్నలకు రామ్‌దేశ్ కోర్టుకు స్పష్టమైన సమాధానాలు చెప్పడంలో గడచిన మార్చి 19న విఫలమయ్యారు.

అప్పులు బారెడు.... పొదుపు మూరెడు

(మొదటి పేజీ తరువాయి)

ఆశ్చర్యకరమేమి కాదని నివేదిక తెలిపింది. ఆర్‌బిఐ సెప్టెంబర్ 2023లో విడుదల చేసిన గణాంకాలలో సైతం కుటుంబ పొదుపు గడిచిన దశాబ్దాల కాలంలో కనిష్ఠానికి చేరినట్లు రూఢీ చేసింది. 2022 ఆర్థిక సంవత్సరంలో జిడిపిలో 7.2 శాతం ఉన్న నికర విత్త పొదుపు, 2023 ఆర్థిక సంవత్సరం నాటికి 5.1 శాతానికి పడిపోయిందని పేర్కొంది. అదే సమయంలో కుటుంబ రుణాలు 3.8 శాతం నుండి 5.8 శాతానికి పెరిగింది. అయితే ప్రజలు రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు, ఇళ్ళు, వాహనాలు వంటికి కొనుగోలు చేసేందుకు రుణాలు తీసుకున్నందుకే రుణ భారం పెరిగిందని ప్రభుత్వ వర్గాలు సమర్థించుకున్నాయి.

ఈ ఏడాది కూడా అంతే

మరోవైపు ఓస్వాల్ నివేదిక ప్రస్తుత ఆర్థిక సంవత్సరం గురించి కూడా అంచనా చెప్పింది. గత ఆర్థిక సంవత్సరం(2023–24) కంటే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024–25లో వాస్తవ జిడిపి వృద్ధి పెంపుదలకు పెట్టుబడులు పెద్దగా ఉపయోపడబోదని పేర్కొంది. ఎందుకంటే పెట్టుబడులు మందగమనం కొనసాగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. పార్లమెంటు ఎన్నికల తరువాత కార్పొరేట్ పెట్టుబడులు పెరుగుతాయని ఆశాభావం ఉన్నప్పటికీ, 2025 విత్త సంవత్సరంలో వాస్తవ పెట్టుబడులు గత ఏడాది కంటే నెమ్మదిగా పెరుగతాయని పేర్కొంది. అదే సమయంలో నికర విత్త పొదుపులో ఏ మాత్రం మార్పు ఉండబోదని అంచనా వేసింది.

భారతీయ కుటుంబాలు మునిగిపోతున్నాయి : కాంగ్రెస్

భారత ఆర్థిక వ్యవస్థ ప్రమద ఘంటికలు మోగిస్తున్నప్పటికీ ప్రధాని మోడీ వినిపించుకోవడం లేదని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ విమర్శించారు. ఆర్థిక వ్యవస్థను గందరగోళం చేయడంలో మోడీ ప్రభుత్వం విశ్వగురువు అని ఎద్దేవా చేశారు. మోడీ నిత్యం కుటుంబం (పరివారం) అని మాట్లాడుతారని, చరిత్రలో కుటుంబాల అప్పుల భారం ఎన్నడూ లేనంత పెరిగిపోయినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. కుటుంబాల దేశ స్థూల పొదుపు 50 ఏళ్ళలో కనిష్ట స్థాయికి పడిపోయిందని ఎఐసిసి అధ్యక్షులు మల్ల

చంద్ర రాజేశ్వరరావుకు నివాళులు

ప్రజాపక్షం/హైదరాబాద్: భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వర రావు 30వ వర్ధంతి సందర్భంగా కొండాపూర్‌లోని సి.ఆర్. ఫౌండేషన్‌లో చంద్ర రాజేశ్వర రావు విగ్రహానికి సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సూరవరం సుధాకర్ రెడ్డి, జాతీయ కార్యదర్శి నారాయణ, సి.ఆర్. ఫౌండేషన్ కార్యదర్శి చెన్నంనేని వెంకటేశ్వర రావు, కోశాధికారి చెన్నకేశవ రావు, ఎఐటియుసి మాజీ జాతీయ కార్యదర్శి బి.వి. విజయలక్ష్మి, మహిళా సమైక్య నాయకురాలు దేవభక్తిని కృష్ణకుమారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మగ్దూం భవన్‌లోః హైదరాబాద్ హిమాయత్ నగర్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్‌లో చంద్ర రాజేశ్వర రావు 30వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంఎల్ఏ చాడ వెంకటరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఆఫీస్ ఇన్‌చార్జ్ బోయ శ్రీరాములు, బోడ అంజయ్య, ఎఐఎస్ఎఫ్ నాయకులు దస్తగిరి, ఆఫీస్ కార్యాలయం సిబ్బంది సురేందర్, కృష్ణ, వినోద్ కుమార్, విజయ్, రాము తదితరులు పాల్గొన్నారు.

సామాజిక ఉద్యమ కెరటం మహాత్మా జ్యోతిరావ్ పూలే జీవితం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్: ఒక సామాన్యుడిగా మొదలై, ఒక సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన మహాత్మా జ్యోతిరావ్ పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. సామాజిక కార్యకర్తగా, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త పూలేఅని, ఆయన భావి తరాలకు కూడా మార్గదర్శకుడని గుర్తు చేసుకున్నారు. మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి ఆయనను స్మరించుకున్నారు. పూలే 198వ జయంతి (ఏప్రిల్ 11) సందర్భంగా ఆయన త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సమాజంలో వివక్షకు తావు లేదని, సమానత్వం ఉండాలని, జీవితాంతం పోరాడిన మహనీయుడు పూలేకు సిఎం రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. వెనుకబడిన వర్గాలు, దళిత జనోద్ధరణకు పూలే ఎంచుకున్న బాట, అనుసరించిన మార్గం సమాజ శ్రేయస్సును కాంక్షించే వారందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజునే ప్రగతి భవన్ కు మహాత్మా జ్యోతిభా పూలే పేరు పెట్టి, ప్రజా భవన్ గా మార్చిన విషయాన్ని సిఎం గుర్తు చేశారు. మహిళల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు రూ.500లకు గ్యాస్ సిలిండర్ పథకాలను ఇప్పటికే అమలు చేసిందన్నారు. పూలే జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ : రేవంత్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్: అన్ని సేవలకు మించి మానవ సేవ అత్యున్నతమైనదని చాటి చెప్పే రంజాన్ పండుగ లౌకిక వాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. రంజాన్ పండుగను ముస్లింలు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకోవాలన్నారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని, ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి వంద రోజుల్లోనే పాత బస్తీలో మెట్రో రైలు లైన్‌కు శంకుస్థాపన చేయడంతో పాటు మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్ కేటాయింపులను పెంచిందని సిఎం గుర్తు చేశారు. మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల సొంత భవనాల నిర్మాణానికి స్థలాలను సమకూర్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించేలా అల్లా అశీర్వాదాలుండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రార్థించారు. రంజాన్ పండగ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ సిఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను రాష్ట్రంలోని ముస్లింలందరూ ఆనందంగా జరుపుకొని,అల్లా దీవెనలను అందుకోవాలని ఆకాంక్షించారు.

దేదీప్యమానంగా భద్రాద్రి రామాలయం

ప్రజాపక్షం/భద్రాచలంః శ్రీరామ నవమి కళ్యాణోత్సవంలో భాగంగా భద్రాచలంలో తిరు కళ్యాణ మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఈనెల 17న సీతారాముల కళ్యాణం జరగనుండగా, 18న శ్రీరామ పట్టాభిషేకం జరిపిస్తారు. ఇందులో భాగంగా ఆలయ పరిసరాలతో పాటు పట్టణం సర్వాంగం సుందరంగ ముస్తాబవుతోంది. ఈ సందర్భంగా భద్రాద్రి రామాలయం విద్యుత్ దీపాల కాంతులతో దేదీప్య మానంగా వెలిగిపోతోంది. గాలిగోపురంతో పాటు చుట్టు ప్రకారాలకు రంగురంగుల విద్యు దీపాలు వెలిగించారు. ఇందులో సీతారాముల ఉత్సవమూర్తుల రూపంలో విద్యుత్ దీపాలను అలంకరించారు. ఆలయం ఎదురుగా గోదావరి అవతలి ఒడ్డు నుండి చూసినా కూడా రామాలయం ధగధగా మెరిసిపోతంది. దీంతో భద్రాచలంలో రాముల వారి పెళ్లి సందడి మొదలైంది.

టిపిసిసి ఆర్‌టిఐ చైర్మన్‌గా పొన్నం అశోక్ గౌడ్

ప్రజాపక్షం/హైదరాబాద్: టిపిసిసి లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్, ఆర్.టి.ఐ చైర్మన్‌గా పొన్నం అశోక్ గౌడ్ నియమితులయ్యారు. తనను ఛైర్మన్‌గా నియమించినందుకు ఎఐసిసి, టిపిసిసి నాయకత్వానికి పొన్నం అశోక్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ఎఐసిసి ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కార్యదర్శులు రోహిత్ చౌదరీ, విష్ణు నాథ్, మంత్రులు, జాతీయ కార్యదర్శి విపుల్ మహేశ్వరి తదితరులకు అశోక్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

స్థానికులా... స్థానికేతరులా...

- కాంగ్రెస్‌లో ప్రధాన పోటీదారులుగా రాయల, మండవ
- వంకాయలపాటి రాజాకు అవకాశం...?



ప్రజాపక్షం/ ఖమ్మం : ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి విషయంలో కాంగ్రెస్ అధిష్టానం ఓ నిర్ణయానికి రాలేకపోతుంది. అయితే మంత్రుల కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించరాదని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మంత్రుల కుటుంబ సభ్యులను కాదన్న తర్వాత ఇప్పుడు స్థానికులకు ఇవ్వాలా స్థానికేతరులకు ఇవ్వాలా అన్న విషయంలో కాంగ్రెస్ తేల్చుకోలేకపోతుంది. సామాజిక వర్గ పరంగా ఆలోచించినప్పటికీ స్థానికులు బలమైన అభ్యర్థులుగా ఉండడంతో తుది నిర్ణయం తీసుకోవడానికి కాలయాపన చేస్తున్నది. ఇప్పటికే బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులు ప్రచారం నిర్వహిస్తుండగా కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించక పోవడంతో కొంత స్తబ్దత ఏర్పడింది. ఈనెల 12 లేదా 13 తేదీలలో కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉందన్న ప్రచార నేపథ్యంలో స్థానికులకు అవకాశం కల్పిస్తారా లేదా స్థానికేతరులకు అవకాశం ఇస్తారా అన్న చర్చ సాగుతుంది. 1952లో ఏర్పడిన ఖమ్మం నియోజక వర్గం నుంచి స్థానికేతరులైనా లక్ష్మి కాంతమ్మ, పివి రంగయ్య నాయుడు, నాదెళ్ల భాస్కర్‌రావు, రేణుకాచౌదరి కాంగ్రెస్ ఎంపిలుగా ఎన్నికయ్యారు. ఖమ్మం ఎంపి స్థానానికి ఇప్పటి వరకు 17 సార్లు ఎన్నికలు జరగగా రెండు సార్లు సిపిఐ, ఒక సారి సిపిఎం, 11 సార్లు కాంగ్రెస్, ఒక్కోసారి వైసిపి, బిఆర్ఎస్, టిడిపిలు విజయం సాధించాయి. కాంగ్రెస్ అభ్యర్థి గా ఖరారు చేసుకుంటే చాలు గెలుపు ఖాయమన్న పరిస్థితుల్లో ఖమ్మం స్థానానికి తీవ్రమైన పోటీ ఏర్పడింది. తొలుత జిల్లాకు చెందిన మంత్రుల కుటుంబ సభ్యులు తీవ్రమైన ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ అధిష్టానం ఇటీవల జరిగిన తుక్కుగూడ బహిరంగ సభ తర్వాత మంత్రుల కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించరాదన్న నిర్ణయం తర్వాత అనూహ్యంగా మండవ వెంకటేశ్వరరావు పేరు తెరపైకి వచ్చింది. మండవ వెంకటేశ్వర రావు తుమ్మల నాగేశ్వరరావుకు అత్యంత సన్నిహితుడనే పేరు ఉంది. తెలుగు దేశం పాలనా కాలంలో మండవ అత్యంత కీలక నేతగా వ్యవహరించారు. వివాదరహితుడిగా మండవకు పేరుంది. కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో 17 స్థానాల్లో ఎక్కడ కమ్మ సామాజిక వర్గానికి కాంగ్రెస్ పార్లమెంటు సీటు కేటాయించకపోవడంతో ఖమ్మం స్థానం నుంచి అవకాశం కల్పిస్తారన్న చర్చ సాగుతుంది. మంత్రుల కుటుంబ సభ్యుల పేర్లు పరిగణలో లేకపోవడంతో ఇప్పుడు స్థానిక కాంగ్రెస్ నాయకుడు రాయల నాగేశ్వరరావు పేరు వినపడుతుంది. ఉన్నత విద్యావంతుడైన రాయల నాగేశ్వరరావు ఇటీవల జరిగిన శాసన మండలి ఎన్నికల్లో కాంగ్రెస్ పక్షాన పోటీ చేశారు. అందరితో కలివిడిగా ఉండే రాయల నాగేశ్వరరావు గతంలో పాలేరు టికెట్ ఆశించి గడిచిన ఐదేండ్లుగా ఆ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన కార్యక్రమాలు నిర్వహించారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడంతో తప్పని స్థితిలో కాంగ్రెస్ పార్టీ టికెట్ పొంగులేటికి కేటాయించారు. ఇటీవల గిడ్డంగుల సంస్థ కార్పోరేషన్ ఛైర్మన్‌గా రాయల నాగేశ్వరరావు నియమించారు. మంత్రుల కుటుంబ సభ్యులు పోటీలో లేకపోవడం రాయల నాగేశ్వరరావు సైతం కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు కావడం మల్లు భట్టివిక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, రేణుకాచౌదరితో సన్నిహితంగా మెలగడంతో రాయల నాగేశ్వరరావుకు దక్క వచ్చునని భావిస్తున్నారు. ఆది నుంచి కాంగ్రెస్ కుటుంబానికి చెందిన పారిశ్రామికవేత్త వంకాయలపాటి రాజా పేరు సైతం వినపడుతుంది. ఆయన ఢిల్లీలో ఉండి అధిష్టానంతో సంప్రదింపులు జరుపుతూ టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. ఈ ముగ్గురిలో ఎవరికో ఒకరికి అవకాశం దక్కవచ్చునని తెలుస్తుంది. మొత్తంగా నామినేషన్లకు మరో వారం రోజులు గడువు ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించక పోవడం చర్చనీయాశంమైంది.

పోలీసు శాఖకు విశిష్ట సేవలందించిన రాజీవ్ రతన్

అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

ప్రజాపక్షం/హైదరాబాద్: హైదరాబాద్‌లోని రాయదుర్గం మహాప్రస్థానంలో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డిజి రాజీవ్ రతన్ అంత్యక్రియలు బుధవారం ముగిశాయి. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం అధికార లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహించింది. అంతిమ సంస్కారాలకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తో పాటు ఐఏఎస్,ఐపిఎస్‌లు,పలువురు సైనిక అధికారులు హాజరై నివాళులు అర్పించారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డిజిపి రవిగుప్తా, ఇంటలిజెన్స్ అదనపు డిజి శివధర్ రెడ్డితదితరులు రాజీవ్ రతన్ భౌతికకాయానికి నివాళ్లు అర్పించారు. కాగా ఈనెల 9న ఉదయం (మంగళవారం) కుమారునితో కలిసి రాజీవ్‌రతన్ జాగింగ్‌కు వెళ్లారు. కొద్దిసేపటికే ఆయన అస్వస్థతకు గురై విపరీతమైన గుండెనొప్పితో బాధపడగా ఆయన కుమారుడు సిపిఆర్ చేశారు. అయినప్పటికీ నొప్పి ఇంకా ఎక్కువ కావడంతో కుటుంబ సభ్యులు గచ్చిబౌలిలోని ఎఐజీ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో గుండెపోటుతో మృతి చెందారు.

ముక్కుసూటి అధికారి... 1991 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన రాజీవ్‌రతన్ ఇటీవల మేడిగడ్డ ప్రాజెక్టుపై చేపట్టిన విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణకు ఆయన నాయక త్వం వహించారు. గతంలో ఆయన కామారెడ్డి ఎఎస్‌పిగా, విశాఖపట్నం అదనపు ఎస్‌పిగా, విశాఖపట్నం, కరీంనగర్ ఎస్‌పిగా పనిచేశారు. రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజీలో చదువుకున్నారు. అగ్నిమాపక డైరక్టర్ జనరల్‌గా, హైదరాబాద్ రీజియన్ ఐజి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండిగా వివిధ హోదాల్లో పని చేశారు. రాజీవ్ రతన్‌కు పోలీస్ శాఖలో ముక్కుసూటి అధికారిగా పేరుంది. సుదీర్ఘ కాలం పోలీసు విభాగానికి ఆయన విశిష్ఠ సేవలందించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు.

కమీషన్లు బొక్కి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు

ఎంఎల్ఏ రామ్మోహన్ రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్: అడ్డదిడ్డంగా కమీషన్లు బొక్కి, ఆ డబ్బు మదంతో హరీష్ రావు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ ఎంఎల్ఏ రామ్మోహన్ రెడ్డి మండిపడ్డారు. కాళేశ్వరంలో హరీశ్‌రావు భాగోతం బయటపడబోతుందని, ఆయన కమీషన్ల వ్యవహారాన్ని కక్కిస్తామని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డిపైన హరీశ్‌రావు నోటికొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదన్నారు. కెసిఆర్ చెడ్డి గ్యాంగ్ లీడర్ , కెటిఆర్,కవిత, హరీశ్‌రావుఆ గ్యాంగ్ సభ్యులని ఎద్దేవా చేశారు. పదేళ్ల పాటు తెలంగాణను దోచుకున్న కుల్వకుంట్ల కుటుంబమే పెద్ద చెడ్డీ గ్యాంగ్ అని అన్నారు. చెడ్డీ గ్యాంగ్ అర్ధ నగ్నంగాదొంగతనాలు చేస్తుందని,కానీ కెసిఆర్ గ్యాంగ్ తెలంగాణ ప్రజలను పట్టపగలే నిలువునా దోచేశారని మండిపడ్డారు. సాగునీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో రంగనాయక సాగర్ దగ్గర పేద రైతులను బెదిరించి 13 ఎకరాలలో హరీశ్‌రావు ఫామ్‌హౌజ్ కట్టుకోలేదా అని ప్రశ్నించారు. రైతులపైన ప్రేమ ఉన్నట్లు హరీష్ రావు తెగ బాధపడుతున్నారని, బలవంతంగా భూములు గుంజుకున్నప్పుడు ఆ రైతులు గుర్తు రాలేదా అని నిలదీశారు. 'నవ్వు, నీ' బామ్మర్ది ఫామ్ హౌస్ వ్యవహారాల అన్నింటినీ బయటకు తీస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే రుణమాఫీ కాలేదని ఇప్పుడు పెడబొబ్బలు పెడుతున్నారన్నారు. 2018లో రుణమాఫీ హామీ నిచ్చి,2023 వరకు కూడా ఆ హామీని అమలు చేయని కెసిఆర్‌ను హరీష్ రావు ఎందుకు నిలదీయలేదన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ ఉండబోదని, ఒక వేళ ఆ పార్టీ ఉన్నా అందులోహరీష్ రావు ఉండబోరన్నారు. హరీష్ రావు ఎంత గింజుకున్నా, కనీసం మెదక్ ఎంపి సీటును కూడా బీఆర్ఎస్ గెలవదని, మెదక్ లో బిఆర్ఎస్ ఓడిపోయిన తర్వాత హరీష్‌కు ఆ పార్టీ లో కౌంటడౌన్ మొదలవుతుందని తెలిపారు.

75 ఏళ్ళ స్వతంత్ర భారతంలోనూ ద్వితీయశ్రేణి పౌరులుగా ...

రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క)

ప్రజాపక్షం/ఏటూరునాగారం : ఏటూరునాగారం మండల కేంద్రంలోని శ్రీనివాస్ కళ్యాణ మండపంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్ట మట రఘు అధ్యక్షతన మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖమంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల తర్వాత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ద్వితీయ శ్రేణి పౌరులుగా బతికే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో అల్లర్లు, ఘర్షణలు జరిగితే పాలకులు అణచివేసేవారని, కానీ పాలకులుగా ఉన్నవారే ఘర్షణలకుకారణమవుతున్నారంటూ మణిపూర్ గుజరాత్ ఘటనల్ని ఉదహరించారు. ఇది దేశ శ్రేయస్సుకు మంచిది కాదని బీజేపీకి దేశ ప్రయోజనాల కంటే, సొంత ప్రయోజనాలే ముఖ్యమని ఆరోపించారు.

బిజెపి పాలనలో.. దేశం తిరోగమనం బాట పట్టిందన్నారు. రాహుల్ గాంధీ కావాలనుకుంటే యూపీఏ పదేళ్ల కాలంలోనే ప్రధాన మంత్రి అయ్యేవారని, కానీ ఏనాడూ ఆయన పదవిని ప్రేమించలేదని మంత్రి సీతక్క అన్నారు. ప్రజలను ప్రేమించడం, ప్రజలందరిని కలిపి ఉంచడమే రాహుల్ గాంధీ లక్ష్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను పక్క అమలు చేస్తామని స్పష్టం చేశారు. నిరుపేదలను గుర్తించి ఇల్లు రూ.5 లక్షల తో కట్టిస్తామని, ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 10 లక్షల ఆరోగ్య శ్రీ పథకం అమలు చేశామని, ఇంకా 4 గ్యారంటీలు త్వరలోనే అమలు చేయబోతున్నామని మంత్రి సీతక్క అన్నారు.

కెసిఆర్ 10 యేండ్ల పాలనలో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

మాది ప్రజా ప్రభుత్వం.. ప్రజా సంక్షేమం కోసం పనే చేసే ప్రభుత్వం అని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్నామని మంత్రి వర్యులు సీతక్క అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పొరిక బలరాం నాయక్‌ని భారీ మెజార్టీ తో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, ఎన్నికల ఇంచార్జీలు కుచన రవళి రెడ్డి, డాక్టర్ పులి అనీల్ ఇర్సవడ్ల వెంకన్న, ఎరబెల్లి మనోజ్, గుడ్ల దేవేందర్, ఎలయ్య, మధు, నామ కరం చందు గాంధీ, ఆఫ్సార్, అయూబ్ ఖాన్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో నాలుగు రోజులపాటు వర్షాలు

ప్రజాపక్షం/హైదరాబాద్ : రాష్ట్రంలో రానున్న నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. పలు చోట్ల ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 3040 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో వర్షం కురిసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ఈ మేరకు ఎల్లో హెచ్చరిక జారీ చేశామన్నారు. బుధవారం నుంచి గురువారం వరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు నిజామాబాద్‌లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. గురువారం నుంచి శుక్రవారం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలో వర్షాలు కురుస్తాయన్నారు. శుక్రవారం నుంచి శనివారం వరకు ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్‌తో పాటు జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మెదక్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వర్షాలు కురుస్తాయని చెప్పారు. శనివారం నుంచి ఆదివారం వరకు ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్‌తో పాటు జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అధికారులు వివరించారు.

టెట్ ఫీజు తగ్గించాలి.. సెంటర్ల సంఖ్య పెంచాలి

ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్

ప్రజాపక్షం/హైదరాబాద్ : ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్ 2024) ఫీజులు తగ్గించి, పరీక్ష కేంద్రాల సంఖ్యను పెంచాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ పాఠశాల విద్యాశాఖ, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీజులు పెంచడం వల్లే అభ్యర్థులు ఎక్కవ సంఖ్యలో దరఖాస్తు చేసుకోలేకపోయారని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో అన్నారు. గతంలో ఉన్న ఫీజులను మాత్రమే తీసుకోవాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా టెట్ సెంటర్లను కేవలం 11 ప్రాంతాల్లోనే నిర్వహించడంతో అభ్యర్థులు ప్రయాణ దూరం, ప్రయాణ ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉందన్నారు. కావున 33 జిల్లాల్లో 33 సెంటర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

15, 16తేదీలలో ఎఐవైఎఫ్ రాష్ట్ర సదస్సు

ప్రజాపక్షం/హైదరాబాద్ : ఎఐవైఎఫ్ రాష్ట్ర స్థాయి సదస్సును ఈనెల 15, 16 తేదీలలో హైదరాబాద్ హిమాయత్ నగర్ సత్యనారాయణ రెడ్డి భవన్‌లో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఉపాధ్యాక్షులు మర్రి శ్రీమాన్‌లు బుధవారం ఎఐవైఎఫ్ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ధర్మేంద్ర మాట్లాడుతూ యువజన రంగంపై ప్రభుత్వ విధానాలపై ఈ సదస్సులో విస్తృత స్థాయిలో చర్చిస్తామని తెలిపారు. భావోద్వేగ మత రాజకీయాలు, ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం, యువతపై ప్రభావ, ప్రస్తుత రాజకీయాలు తదితర అంశాలపై చర్చించనున్నట్లు చెప్పారు. ఈ సదస్సుకు అన్ని జిల్లాల నుంచి యువజన ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు.

కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థిగా నివేదిత

అధికారికంగా ప్రకటించిన పార్టీ అధ్యక్షుడు కెసిఆర్

ప్రజాపక్షం/హైదరాబాద్ : బిఆర్ఎస్ కంటోన్మెంట్ అభ్యర్థిగా జ్ఞాని నివేదిత పేరును ఆ పార్టీ అధినేత కెసిఆర్ ఖరారు చేశారు. ఈ మేరకు కెసిఆర్ బుధవారం అధికారికంగా ప్రకటించారు. పార్టీ ముఖ్య నేతలతో చర్చించిన అనంతరం దివంగత ఎంఎల్ఏ జి. సాయన్న కూతురు నివేదితను కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థిగా కెసిఆర్ ప్రకటించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో ఇటీవలే మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. లాస్య నందిత సోదరి నివేదితను బరిలోకి దింపారు. లోక్ సభ ఎన్నికలతో పాటు మే 13వ తేదీన కంటోన్మెంట్ అసెంబ్లీకి ఉప ఎన్నిక జరగనుంది.

లాస్య నందిత సోదరి..

దివంగత ఎంఎల్ఏ లాస్య నందిత సోదరి జ్ఞాని నివేదితకు పార్టీ టికెట్ ఇచ్చింది. గత ఏడాది కంటోన్మెంట్ ఎంఎల్ఏ సాయన్న అనారోగ్యంతో చనిపోయారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన చిన్న కూతురు లాస్య నందితకు బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇచ్చింది. ఆ ఎన్నికల్లో సెంటిమెంట్ ఫలించింది. లాస్య నందిత విజయం సాధించారు. ఆ తర్వాత జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. ఉప ఎన్నిక అనివార్యం కావడంతో మరోసార

ప్రజాపక్షం
గురువారం, ఏప్రిల్ 11

ఆర్థిక వృద్ధిలో కల్పిత మెరుపులు

కరోనా సంక్షోభం తదుపరి త్వరితగతిన కోలుకుంటున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో ''సరిలేరు మనకెవ్వరూ' అని మోడీ ప్రభుత్వం ఊహాజనిత గణాంకాలతో గొప్పలకు పోతున్నది. కాని దేశంలో కుటుంబాల అప్పులు జిడిపిలో 40శాతానికి పెరిగాయని, పొదుపు గత 40 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా ఆందోళనకరంగా 5 శాతానికి పడిపోయిందని అంతర్జాతీయ ఆర్థిక నివేదికలు కుండబద్దలు కొడుతున్నాయి. ప్రభుత్వం తమ వృద్ధిరేటు అంచనాలను సమర్థించుకుంటూనే, ప్రజలు ఇళ్లు, వాహనాలు కొనుగోలు చేయటం పెరిగినందున పొదుపు తగ్గిందని కుంటివాదన చేస్తోంది. యుపిఎ ప్రభుత్వకాలంలో ఐదేళ్లపాటు 8శాతంపైగా ఉన్న వృద్ధిరేటును అందుకోవటంలో మోడీ ఎన్‌డిఎ ప్రభుత్వం ఈ పదేళ్లలో విఫలమైంది. అయితే కరోనా మహమ్మారి సంవత్సరాల్లో అతి కనిష్టస్థాయికి పడిపోయిన ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటును ప్రాతిపదిక(బేస్)గా తీసుకుని మన ఆర్థిక వ్యవస్థ వేగంగా కోలుకుంటున్నదని అంకెలగారడీ చేయటం వాస్తవాన్ని ప్రతిబింబించదు. ఆర్థిక వ్యవస్థ వృద్ధి స్పెక్యులేటివ్ షేర్ మార్కెట్లో ప్రతిబింబిస్తోంది, సూచీలు పరుగులు పెడుతూ సంపన్నవర్గాల ఆస్తుల విలువ పెంచుతోంది. కాని అత్యధిక మెజారిటీ దేశ ప్రజల జీవితాల్లో కనిపించటం లేదు. ఒకవైపు తాండవిస్తున్న నిరుద్యోగం, రెండోవైపున కుటుంబాల మనుగడకోసం పెరుగుతున్న అప్పుల భారం ఇందుకు నిదర్శనం. 2023 డిసెంబర్ ముగింపునాటికి స్థూల దేశీయోత్పత్తి (జిడిపి)లో కుటుంబాల రుణభారం 40శాతానికి చేరిందని, మరోవైపు పొదుపు సామర్థ్యం 5 శాతానికి దిగజారిందని మోతీలాల్ ఓస్వాల్ పరిశోధకులు అంచనా వేశారు. 2023–24లో ప్రైవేటు వినిమయం, కుటుంబాల మదుపులో వృద్ధి బలహీనంగా ఉంది. కుటుంబాల వార్షిక అప్పులు సగటున 5.8 శాతం పెరిగే అవకాశముంది. ప్రజల అప్పులే కాదు – ప్రభుత్వం చేసిన అప్పులు కూడా మోడీ రెండవ ప్రభుత్వకాలంలో విపరీతంగా పెరిగాయి. నిత్యావసరాల ధరలు ప్రజలకు మోయలేనిభారమైనాయి. నిరుద్యోగం ఎన్నడూలేనంత స్థాయికి ఎగబాకింది – దీనితో కుటుంబపోషణకు ఆదాయాలు తగ్గి అప్పులు పెరుగుతున్నాయి. ఇది వాస్తవం. కానట్లయితే 25కోట్లమందిని దారిద్ర్యం నుండి గట్టెక్కించిన ఘనత తమదేనని చెప్పుకుంటున్న నరేంద్రమోడీ బిజెపి ప్రభుత్వం 80 కోట్ల జనాభాకు వచ్చే ఐదేళ్లపాటు ఉచిత రేషన్ ఇస్తూ ఎందుకు నిర్ణయించినట్లు? ఓట్ల కోసమా? నిజంగా ఉన్న పేదరికాన్ని ఆహార సబ్సిడీతో ఓట్లుగా మార్చుకోవటం కోసం అనటం సబబుగా ఉంటుంది.

భారత ఆర్థిక వ్యవస్థ ఇటీవలి జిడిపి సంఖ్యలు సూచిస్తున్నట్లు మెరుపులు మెరిసే అవకాశం లేదు. కుటుంబాల పొదుపు సామర్థ్యం కనిష్ట సామర్థ్యానికి పడిపోయినందున వినిమయ డిమాండ్ తగ్గి రానున్న త్రైమాసికాల్లో వృద్ధి నెమ్మదించే అవకాశముందని గ్లోబల్ కంట్రీ రిస్క్ రీసెర్చి కంపెనీ బిఎంఐ మంగళవారం హెచ్చరించింది. పాలకపార్టీ తమ మద్దతుదారుల పునాదిని నిలుపుకోవటానికి మత విజ్ఞప్తులపైన, హిందూ జాతీయతావాదంపైన ఆధారపడటంవల్ల రాజకీయ రిస్కులు కూడా తలెత్తుతాయని, పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా గతంలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తమైనందున, ఇప్పుడు దాన్ని అమలులోకి తేవటంవల్ల సాంఘిక స్థిరత్వానికి భంగం వాటిల్లవచ్చునని, వీటన్నింటివల్ల విదేశీ పెట్టుబడులకు దేశం ఆకర్షణీయం కాకపోవచ్చని హెచ్చరించింది.

అక్టోబర్ – డిసెంబర్ త్రైమాసికంలో నమోదుచేసిన 8.4 శాతం జిడిపి వృద్ధి రేటు అసాధారణంగా గణాంకాల గందరగోళాన్ని, అపసవ్యతలను సూచిస్తోందని పేర్కొన్నది. ఈ అపసవ్యతలు ఎంత తీవ్రంగా ఉన్నాయంటే 2023 ఏప్రిల్ – డిసెంబర్ మధ్య సంభవించిన జిడిపి వృద్ధిలో అవి సగానికి మూలమని తెలిపింది. ఎరువులపై తగ్గించిన సబ్సిడీ ఉత్పత్తి డేటాలో ప్రతిబింబించనందున గణాంకాల్లో పెద్ద వ్యత్యాసాలు వచ్చాయని ప్రభుత్వం వివరించింది. తాము జివిఎ లేదా ఉత్పత్తి డేటానే తీసుకున్నామని తెలిపిన బిఎంఐ, అక్టోబర్–డిసెంబర్ త్రైమాసికం వృద్ధిరేటు అంతకుముందు త్రైమాసికంలోని 7.7శాతంనుంచి 6.5శాతానికి నెమ్మదించిందని పేర్కొన్నది. 2024–25లో జిడిపి వృద్ధిరేటు గత ద్రవ్య సంవత్సరం అంచనా 7 శాతం నుంచి 6.5శాతానికి తగ్గుతుందని ఆ సంస్థ అంచనా. అంటే ఆర్థికాభివృద్ధిలో మందగమనం ప్రవేశించనుంది.

అసలైన ఉగ్రవాద సంస్థ నాటో!

నాటో(నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్) ఆవిర్భవించి ఏప్రిల్ 4వ తేదీనాటికి 75 సంవత్సరాలు పూర్తయింది. ఒకవైపు ఉక్రేన్, మరోవైపు ఇజ్రాయిల్ సంక్షోభ పూర్వరంగంలో 'నాటో' పై విస్తారమైన చర్చ జరుగుతోంది. నాటో వల్ల జరుగుతున్నదేమిటి? అసలు నాటో ఎందుకు? ప్రపంచానికి దాని అవసరం ఏమిటి? అనేవే ప్రస్తుత మౌలిక ప్రశ్నలు. అంతర్జాతీయ రాజనీతిజ్ఞులు, శాంతి ఉద్యమ నాయకులు ఈ ప్రశ్నలపై స్పష్టమైన దృక్పథంతో ఉన్నారు. అసలు నాటోయే నిజమైన ఉగ్రవాద సంస్థ అని శాంతికాముకులు ఎలుగెత్తి చాటుతున్నారు. ఎందుకంటే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ సంక్షోభానికి అది మూలం; వందలకోట్లమంది ప్రజల జీవనానికి ఆటంకాలు సృష్టిస్తోంది. అన్నింటికంటే ముఖ్యమైనది భూగోళంపై వాతావరణ వ్యవస్థ అత్యంత ప్రమాదకర సంకేతాలు ఇస్తున్న తరుణంలో సామాన్య మానవుడి ప్రాథమిక హక్కులకు కూడా నాటో అత్యంత ప్రమాదకారిగా మారింది.

సోవియట్ యూనియన్‌ను హిట్లర్ సైన్యాలు తుడిచిపెడతాయని, కార్మికవర్గాన్ని ఫాసిజం తన గుప్పిట్లోకి తీసుకుని అణచివేస్తుందని 1930లోనే పెట్టుబడిదారీ దేశాలు చాలా గట్టిగా విశ్వసించాయి. కానీ వారి అంచనాలు తలకిందులైనాయి. హిట్లర్‌తోపాటు అతడి ప్రియురాలు కూడా అజ్ఞాతవాసానికి వెళ్లి ఆత్మహత్య చేసుకోవలసి వచ్చింది. హిట్లర్ వల్ల యూరప్‌లో పెట్టుబడిదారీ కీలకప్రాంతాలు ధ్వంసమైనాయి. ఆకలి కేకలు పెరిగాయి.సోవియట్ ఆధిపత్యాన్ని అడ్డుకునేందుకు యుద్ధం ముగించటం అనివార్యమైన చర్యగా అమెరికా భావించింది. ఆ తరువాత ఒక దివ్యాస్త్రాన్ని (హిరోషిమానాగసాకీలపై అణుబాంబులు) ప్రయోగించింది. 1947 మార్చి 12 న నాటి అధ్యక్షుడు ట్రూమన్ కీలక ప్రకటన చేస్తూ ప్రపంచంలో ఎక్కడైనా జోక్యం చేసుకునే హక్కు తమకు ఉందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యం, మానవహక్కులు ఈ రెంటినీ అస్త్రాలుగా ప్రయోగించి దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నది. విదేశీగడ్డపై ఒక అమెరికన్‌కు అన్యాయం జరిగినా సహించబోమనే సాకుతో 'స్వీయ రక్షణ కోసం ఏ దేశంపైనైనా యుద్ధం చేసే చట్టాన్ని' సెనేట్‌లో చేసింది.

హిట్లర్ ఆత్మహత్య తరువాత ఆనాడు స్టాలిన్ మధ్యేమార్గంగా స్నేహహస్తం అందిస్తే విన్‌స్టన్ చర్చిల్ తిరస్కరించారు. అప్పుడే అమెరికా, బ్రిటన్ మధ్య ప్రత్యేక అనుబంధం ఏర్పడింది. ఒకరకంగా చెప్పాలంటే బ్రిటన్ దేశం అమెరికాలో 51వ రాష్ట్రంగా మారిపోయింది. ఆ ముద్రను తొలగించుకోవడానికి నూతనశతాబ్ద ఆరంభంలో బ్రిటన్ ఒక ప్రత్యేక ప్రకటన కూడా చేయాల్సి వచ్చింది. ఆ స్థాయిలో రెండు దేశాల మధ్య స్నేహబంధం అల్లుకుపోయింది. అమెరికా సైన్యాన్నే, తన సైన్యంగా బ్రిటన్ భావిస్తూ వచ్చింది. ''నాటో కూటమి యుద్ధ కూటమే తప్ప శాంతి కూటమి కాదు'' అని 1949 ఏప్రిల్‌లో ఆ కూటమి ఆవిర్భావంనాడే సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రకటన చేసింది. నాటి అమెరికా అధ్యక్షుడు హ్యారీ ట్రూమన్ సృష్టించిన నాటో సిద్ధాంతం కొనసాగింపే విన్‌స్టన్ చర్చిల్ ఆలోచనావిధానం. వీరి కలయికగా కమ్యూనిజానికి వ్యతిరేకంగా నాటో బహిరంగ యుద్ధం ప్రకటించింది. నాటోకూటమి చర్యల కారణంగానే సోవియట్ యూనియన్ నాయకత్వంలో తూర్పు యూరప్ దేశాలు సభ్యులుగా వార్సా కూటమి ఆవిర్భవించింది.

నాటో ఆవిర్భవించినప్పటినుంచి ఆ కూటమి ప్రధాన దృష్టి సోవియట్ యూనియన్‌మీదే ఉండేది. తూర్పు జర్మనీని విచ్ఛిన్నం చేసి బెర్లిన్ గోడ కూలగొట్టాలని కృతనిశ్చయంతో దశాబ్దాలపాటు అమెరికా గూఢచారి సంస్థ సిఐఎ, నాటో కూటమి కృషి చేశాయి. అదే సమయంలో చైనా, సోవియట్ యూనియన్ మధ్య ఉన్న అంతర్గత విభేదాలను కూడా నాటో సొమ్ము చేసుకుంది. తూర్పు యూరపు దేశాలలో కమ్యూనిస్టు పార్టీల్లో అంతర్గత విభేదాలు నాటోకు వరంలా కలిసొచ్చాయి. ఆయా దేశాల సైన్యంతో, పెంటగాన్ సిఐఎ సంబంధాలు పెట్టుకుని చిచ్చురేపాయి. ఆ విధంగా సోవియట్ యూనియన్‌ను కూల్చివేయటంతో పాటు తూర్పు యూరపు దేశాలలో కమ్యూనిజాన్ని నిర్మూలించే ప్రక్రియ పూర్తిచేసింది. దీంతో నాటో ఆవిర్భావ లక్ష్యం నెరవేరింది. కానీ నాటోకూటమి రద్దు కాలేదు. అమెరికా విశ్రమించలేదు. క్యూబా అధ్యక్షుడు ఫైడల్ కాస్ట్రోమీద కూడా వందలసార్లు హత్యాప్రయత్నాలు చేసింది. సోవియట్ యూనియన్‌లో విధ్వంసాలు సృష్టించేందుకు సిఐఎ వెనుకాడలేదు. ఈ ప్రచ్ఛన్నయుద్ధకాలంలో సోవియట్ యూనియన్‌ను భూతంగా చిత్రీకరిస్తూ దానిని అంతం చేసే అనేక కథనాలను హాలీవుడ్ చిత్రాలుగా మలిచి పెట్టుబడిదారీ శక్తులు వేలకోట్ల రూపాయల వ్యాపారం చేశాయి. ప్రచ్ఛన్నయుద్ధం తరువాత రష్యా శాంతియుత జీవనం ప్రారంభించింది. తన ఇంటిని చక్కదిద్దుకునే పనిలో పడింది. రెడ్ ఆర్మీ నుండి ప్రతిఘటించే కవ్వింపు చర్యలేమీ లేవనీ, కొత్త ఆయుధాల ఉత్పత్తి ప్రమాదం లేదని రష్యా సైన్యం నిరూపించిన తరువాత కూడా నాటో వెనక్కి తగ్గలేదు. వివిధ దేశాల అంతర్గత వ్యవహారాలలో దాని ప్రత్యక్ష జోక్యం పెరిగింది. తరువాత కూడా నాటో దురాగతాలు మరింత పరాకాష్ఠకు చేరాయి. అంటే కమ్యూనిజం నిర్మూలన అనేది ఒక సాకుమాత్రమే. మైకేల్ గోర్బచేవ్ నాటో కూటమితో సంబంధాలు పెట్టుకునేందుకు ఉద్రిక్తతలు సడలించి సాధారణ స్నేహసంబంధాలు కొనసాగించేందుకు చేసిన ప్రయత్నాలను నాటో కూటమి తిరస్కరించింది. అయితే తమ కూటమి తూర్పుదిశగా విస్తరించబోమని నాటో వాగ్దానం చేసింది. కానీ అందుకు విరుద్ధంగా, ఉక్రేన్ దాకా చొచ్చుకు వచ్చిన నాటో, ఈనాడు రష్యాకు పక్కలో బల్లెంలా తయారైన కారణంగానే యుద్ధం వచ్చింది. భౌగోళికంగా ఉక్రేన్, రష్యా పక్కపక్కనే ఉన్నాగానీ ఈ రెండూ శత్రువులుగా మారటానికి నాటో వ్యూహమే కారణం. భాషా సంస్కృతులపరంగా రష్యా, ఉక్రేన్ మధ్య శతాబ్దాల చరిత్ర, అనుబంధం ఉన్నప్పటికీ తన స్వప్రయోజనాలకోసం నాటో ఉక్రేన్‌ను మరుభూమిగా మార్చింది. మీడియా ద్వారా రష్యా వ్యతిరేక ప్రచారంతో పుతిన్‌ను రెచ్చగొట్టింది. ఆయుధాలు సరఫరాచేసి, సైనికులకు శిక్షణ ఇచ్చి ఉక్రేన్‌ను తమపై ఆధారపడేట్టు మార్చింది. శత్రుదేశాలకే కాదు మిత్రదేశాలకి కూడా నాటో వినాశకర శక్తే అని 1949లో సోవియట్ యూనియన్ చేసిన ప్రకటన నిజమైంది. అమెరికా, నాటో కూటమి పలు దేశాలతో స్నేహం పాటిస్తూ మితవాద ప్రభుత్వాలను ప్రోత్సహిస్తోంది. భారత్ సహా ఇప్పుడు ప్రపంచ దేశాలలో దాదాపు 50కి పైగా మితవాద ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయి. ప్రజాస్వామ్యం పేరుతో భారత్ కూడా తరచూ ఈ జోక్యం సమస్య ఎదుర్కొంటోంది.

ఇప్పుడు నాటో ఐనకాడికి ప్రజాస్వామ్యం, మానవ హక్కులు పేరుతో ప్రతిదేశంలోనూ జోక్యం చేసుకుంటోంది. వనరుల అన్వేషణ, ఆధిపత్య అన్వేషణతో కొత్తకొత్త సాకులు వెదుకుతోంది. ఎప్పటికప్పుడు కొత్త సాకులతో విస్తరణవాదాన్ని పెంచి పోషిస్తున్న నాటో కూటమి తాజాగా ప్రజాస్వామ్యానికి చైనా అతిపెద్ద ప్రమాదకారి అని ప్రకటించింది.

ఫిలిప్పైన్స్‌ను రెచ్చగొట్టి కయ్యానికి కాలు దువ్వుతున్నది. దక్షిణ చైనా సముద్రంలో ఇప్పుడు నౌకావిన్యాసాలు చేస్తోంది. పసిఫిక్ సముద్రంలో పెత్తనం కోసం ఆరాటపడుతున్నది. హిందూ మహాసముద్రంలో పరిమిత అణుయుద్ధం చేయాలని నాలుగు దశాబ్దాల క్రితమే పెంటగాన్ సిఐఎ వ్యూహ రచన చేశాయి. కానీ పరిస్థితులు ఇప్పుడు నాటోకు ఏ మాత్రం అనుకూలంగా లేవు. ఇజ్రాయిల్ అమానుష యుద్ధం తరువాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. చాపకింద నీరులా అమెరికాలో నాటో కూటమిపై తీవ్ర అసంతృప్తి కొనసాగుతోంది.

తారా

పెరుగుతున్న నాటో వ్యతిరేకత

రష్యా చైనా అనధికార కూటమితో నాటో ప్రత్యక్షంగా తలపడే సాహసం చేయదు. అలా చేస్తే నాటో స్వీయ విచ్ఛిన్నం కావలసిందే. ఒకవేళ చైనాతో తలపడకపోయినా శాంతి సాధన ప్రక్రియలో నాటో తనకుతానుగా విచ్ఛిన్నం అవుతుందని' ప్రపంచ శాంతి మండలి', 'బ్రిటీష్ పీస్ అసెంబ్లీ' కూడా పరిశోధనాత్మక అంచనాలు వేస్తున్నాయి. దీనికి తగ్గట్టే అమెరికాలో ఈ ఏడాది నవంబర్‌లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో డోనాల్డ్ ట్రంప్ విజయావకాశాలు ఎక్కువగా ఉంటాయని సర్వే నివేదికలు ప్రకటిస్తున్న తరుణంలో నాటో భవిష్యత్, ఉనికి ప్రమాదంలోపడే అవకాశాలు ఉన్నాయని అంచనాలు జోరుగా జరుగుతున్నాయి. తాము అధికారంలోకి వస్తే నాటో ప్రాధాన్యతను తగ్గిస్తామని, నిధుల కేటాయింపు కుదించేస్తామని సభ్యదేశాల ఆర్థిక భాగస్వామ్యం లేకపోతే తామేమీ చేయలేమని ట్రంప్ ఒక విధాన ఆలోచనలో ఉన్నారు. కానీ జో బైడెన్ నాటో ను విస్తరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అమెరికా ఎన్నికల ప్రభావం ఉక్రేన్, ఇజ్రాయిల్, నాటోలపై ప్రత్యక్షంగా పడుతుందని పరిశీలకుల గట్టి అభిప్రాయం. బైడెన్ వృద్ధాప్య సమస్య ఆ పార్టీకి మైనస్‌గా మారితే ట్రంప్ దూకుడు, తగ్గని తెంపరితనం కూడా అమెరికా ఓటర్లను ఆలోచనలో పడేస్తున్నాయి. మరోవైపు ఇజ్రాయిల్ కూడా నవంబర్‌లో చేసిన శపథం ప్రకారం హమాస్‌ను నిర్మూలించేందుకు 6 నెలలు గడువు పెట్టుకుంది. కానీ ఏమీ సాధించలేకపోయింది – సామాన్య ప్రజలను చంపటం తప్ప. సోవియట్ అంతర్ధానం నాటికి 16దేశాల సభ్యత్వం ఉన్న నాటో ఈనాడు 32 దేశాలకు పెరిగింది. తాజాగా ఫిన్‌లాండ్, స్వీడన్ దాని గుప్పిట్లో చిక్కాయి. భారతదేశాన్ని కూడా ఆ ఊబిలోకి దింపాలని పెంటగాన్ బలమైన వ్యూహాలు రచిస్తోంది. ఆ మేరకు నాసా ఇస్రో అంతరిక్ష సంబంధాలపేరుతో భారతమీద పట్టు సంపాదించేందుకు ప్రయత్నం చేస్తోంది. మరోవైపు నాటోనుంచి బయటికి రావాలని, సభ్యదేశాల్లో ప్రజల పోరాటం ఊపు అందుకుంది. బ్రిటన్‌లో కూడా నాటో నుండి ప్రభుత్వం బయటికి రావాలన్న డిమాండ్ పెరుగుతోంది. ఇజ్రాయిల్ అనుకూల ప్రదర్శనల్లో లక్షలాదిమంది ప్రజలు భాగస్వాములవుతున్నారు. దీంతో పోలీసు వ్యవస్థ విఫలమైందని సునాక్ ప్రభుత్వం ఆగ్రహిస్తోంది. మరోవైపు టర్కీ సహా పలు దేశాల్లో నాటో వ్యతిరేక ప్రదర్శనలు ఈ 75వ వార్షికోత్సవం సందర్భంగా జరుగుతున్నాయి. ఐక్యరాజ్యసమితి పాత్రను నాటో, అమెరికా పరిమితస్థాయికి కుదించేశాయి. కానీ ఈ పరిస్థితి దీర్ఘకాలం కొనసాగదని సమకాలీన ప్రపంచ పరిణామాలు రుజువు చేస్తున్నాయి. నాటోకూటమి, దాని సాధికార నాయకుడైన అమెరికాపైనా వ్యతిరేకత పెరుగుతున్నది. క్రమంగా నాటో ముగుసు తొలగిపోతున్నది. ఐక్యరాజ్యసమితిలో అనివార్యంగా రాబోయేకాలంలో సంస్కరణలకు ఉక్రేన్ – ఇజ్రాయిల్ పరిణామాలే ప్రధాన చోదకశక్తులుగా పనిచేస్తాయని శాంతికాముకులు అంచనా వేస్తున్నారు. ఐక్యరాజ్యసమితి పునర్నిర్మాణంతో అది బలపడితే తాజా పరిణామాల నేపథ్యంలో నాటో బలహీనపడే అవకాశాలు గణనీయంగా ఉన్నాయి.

కట్టిన దుస్తులు పసుపు – పట్టిన జెండా ఎరుపు

''ఈ రోజున నా ఆనందానికి మేరలేకపోయింది. పార్టీ సభ్యత్వం లేకుండానే చివరకు చనిపోతానేమోననే మనోవేదనతో బాధపడుతూ వుండేవాడిని. ఇప్పుడు జీవితాంతం వరకూ నేను పార్టీ సభ్యుడినే. నా జీవిత లక్ష్యం పూర్తయింది''. 1955 ఫిబ్రవరిలో పార్టీ సభ్యత్వాన్ని అభ్యర్థించి ఆనాటి పార్టీ కేంద్ర కమిటి కార్యదర్శి అజయఘోష్ దానికి అంగీకరించిన తర్వాత మహా మహోపాధ్యాయుడు, విశ్వవ్యాపితంగా ఎంతోమంది సాహితీవేత్తలకు మేధోస్ఫూర్తి కలిగించిన రాహుల్ సాంకృత్యాయన్ అన్న మాటలవి. భాషా సమస్యపై పార్టీతో వచ్చిన భేదాభిప్రాయంతో 1948లో పార్టీకి దూరమైన ఆయన చనిపోయే నాటికి పార్టీ సభ్యుడిగా వుండాలనే వాంఛని నెరవేర్చుకున్నాడు.

చిన్నతనంలో నెయ్యి వలకపోసి ఇంట్లో కొడ్తారనే భయంతో కొద్దిరోజులు ఇల్లు వదిలి పారిపోయినప్పుడు పడిన బీజంతో భారతదేశంలో విస్తృతంగా పర్యటించడంతో పాటు రష్యా, చైనా, సింహళం, టిబెట్, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్, జపాన్, కొరియా తదితర దేశాల్ని సందర్శించటమే గాక వెళ్లిన ప్రతిచోటా అక్కడి భాషల్ని నేర్చుకున్నాడు. సుమారు 30 భాషలు తెలియటంతోపాటు అనేక భాషల్లో విశేష పాండిత్యం కల్గివున్నాడు. కాని తాను రాసిన 150కి పైగా పుస్తకాలు, వందలాది వ్యాసాల్లో ఎక్కువ హిందీలోనే రాశారు. ఇతర భాషల నుండి అనేక రచనల్ని హిందీలోకి అనువదించారు. ఈ పుస్తకాల్లో ''మేరీ జీవన్ యాత్ర'' పేరిట ఆరు భాగాలుగా రాసిన రాహుల్జీ ఆత్మకథతో పాటు, తత్వశాస్త్ర సహితంగా చెప్పదగ్గ ''దర్శన్ దిగ్దర్శన్''తోపాటు ఋగ్వేద ఆర్యులు, ఓల్గా సే గంగా, దివోదాసు, సింహ సేనాపతి, జయమేధీయ లాంటి ప్రసిద్ధ పుస్తకాలు వున్నాయి. ఇందులో ఓల్గా సే గంగా దాదాపు అన్ని భారతీయ భాషలతో పాటు అనేక ఇతర భాషల్లోకి కూడా అనువదించబడింది. టిబేటన్ భాషలో ఈయన రాసిన వ్యాకరణం, బాలశిక్ష ఇటీవల వరకు అక్కడ పాఠ్యగ్రంథాలుగా వున్నాయి.

సంస్కృతం, పాళీ భాషల్లో రాహుల్‌కున్న పాండిత్యం కారణంగా ఏరకమైన డిగ్రీలు, చదువు లేకపోయినా లెనిన్‌గ్రాడ్ విశ్వవిద్యాలయంలోనూ, సింహళ విశ్వవిద్యాలయంలోనూ సంస్కృతం ఆచార్యునిగా పనిచేశారు.

1893 ఏప్రిల్ 9న ఉత్తరప్రదేశ్‌లోని పంద్రహా గ్రామంలో జన్మించిన కేదర్‌పాండే ఆ తర్వాత దామోదర్‌స్వామిగా వ్యవహరించిన సింహళంలోని బౌద్ధవిహారంలో వున్నప్పుడు రాహుల్‌గా పేరు మార్చుకున్నారు. సాంకృత్యాయన్ అనేది ఆయన ఇంటిపేరు. రష్యాలో వున్నకాలంలో లోలా అనే స్త్రీని వివాహం చేసుకొని కొద్దికాలమే వుండి భారతదేశం వచ్చేశారు. వారిరువురి దాంపత్య ఫలితంగా ఇగోర్ అనే కొడుకు జన్మించాడు. వారు భారతదేశం రాలేక, ఈయన రష్యా వెళ్లలేని పరిస్థితుల్లో కమల అనే రచయిత్రిని వివాహం చేసుకోగా వారికి జయ, జేత అనే పిల్లలు కలిగారు.

టిబెట్‌నొ అనేకసార్లు దర్శించటమేగాక శతాబ్దాల క్రితం బౌద్ధ భిక్షువులు భారతదేశం నుండి తరలించుకుపోయిన అనేక చిత్రాల్ని, గ్రంథాల్ని 22 కంచర గాడిదలపై భారతదేశానికి చేర్చారు. ఈ చిత్రాల్ని పారిస్‌తో సహా కొన్నిచోట్ల ప్రదర్శనకు పెట్టగా ఒక అమెరికన్ మ్యూజియం వారు లక్ష రూపాయలకు కొన్ని చిత్రాలు అమ్మమనగా తిరస్కరించి వాటిని

భారతదేశానికి తెచ్చి పాట్నాలోని మ్యూజియంకి ఉచితంగా ఇచ్చాడు. మనదేశంలో బస్తా బియ్యం ఒక్క రూపాయి అమ్మే రోజుల్లో లక్ష రూపాయలు చాలా పెద్దమొత్తం. అలాగే ఆయన యాత్రా సమయంలో సంవత్సరానికి వేలల్లో ఆదాయం వున్న తిరుమణి మఠానికి అధిపతిగా వుండమని కోరినా తిరస్కరించారు. ఈ భాషాధ్యయనాలు, సాహిత్యకృషితో పాటు స్వాతంత్ర్య సమరంలో పాల్గొని అనేకసార్లు జైలు జీవితం గడిపారు. జైలు జీవితం నిరంతర అధ్యయనానికి ఉపయోగపడింది.

బహుముఖమైన ఈ పనులతో పాటు కమ్యూనిస్టు పార్టీతో కూడా పరిచయమై 1939 అక్టోబర్ 19న ఏర్పడిన కమ్యూనిస్టు పార్టీ బీహార్ శాఖకు వ్యవస్థాపక కార్యదర్శిగా వున్నారు. రాహుల్జీ హజారీబాగ్ జైల్లో వున్న సమయంలో ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు డాంగే, భాట్లివాలా, భరద్వాజ, సోహన్ సింగ్ భక్నా, డాక్టర్ అహమ్మద్, అజయ్‌ఘోష్ కూడా వున్నారు. వారి సహచర్యం కమ్యూనిస్టు పార్టీ పట్ల ఆయన నిబద్ధతను మరింత పెంచింది. ఆ తర్వాత 1940లో అఖిల భారత కిసాన్ సభ అధ్యక్షునిగా ఎన్నికై ఆ హోదాతో..మన రాష్ట్రంలోని విజయవాడలో 1944 మార్చి 14, 15 తేదీల్లో జరిగిన జాతీయ కిసాన్ మహాసభలో పాల్గొన్నారు. రైళ్లు, బస్సుల్లో జనం రాకుండా కట్టడి చేసినా 1500 ఎడ్లబళ్లలోనూ, కాలినడకనా వేలాది ప్రజలు హాజరైన చారిత్రక మహాసభ అది. ఆ సమయంలోనే ఆంధ్ర ప్రాంతంలోని తుమ్మపూడి దావులూరు (తెనాలి తాలూకా) కాటూరు (కృష్ణా జిల్లా)ల్లో రాహుల్జీ పర్యటించారు. ప్రముఖ చిత్ర విమర్శకులు, రచయిత సంజీవదేవ్‌తో కల్సి నాగార్జున కొండను దర్శించుకున్నారు. ఆ సమయంలోనే పుల్లారెడ్డిగూడెం అనే ఒక లంబాడి తండాని దర్శించి వారు మాట్లాడే భాషను కేవలం నిముషాల వ్యవధిలో వారితో సంభాషించాడట. ఆ భాష కాశ్మీర్ ప్రాంతంలో ఒక ప్రాంతంలో మాట్లాడే భాషతో పోలివుందని చెప్పాడట.

డెబ్బయ సంవత్సరాల తన జీవితకాలంలో ముప్పయి నాలుగేళ్ల కాలం నిర్విరామ యాత్రలకే వెచ్చించిన పరివ్రాజకుడు రాహుల్. జబల్పూరు విశ్వవిద్యాలయం వారు డి.లిట్ ఇచ్చినా సింహళ పండితుల సభ సాహిత్య చక్రవర్తి బిరుదుతో సత్కరించినా, కాశీ విశ్వవిద్యాలయం వారు ''మహా పండిత'' ఇచ్చినా, కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి ఇచ్చినా చివరకు 1963లో భారత ప్రభుత్వం ''పద్మభూషణ్''గా గౌరవించినా ఇవేవీ ఆయన పాండిత్య ప్రతిభకు సరితూగేవి కావు. చివరకు అనారోగ్యంగా వున్నప్పుడు కమ్యూనిస్టు పార్టీ చొరవతో ఆయనను వైద్యం కోసం మాస్కో పంపించారు. ఆరోగ్యం కుదటపడకుండానే ఆయన దార్జిలింగు తిరిగి వచ్చారు. ఐదు రోజులు అక్కడ హాస్పిటల్‌లో వుండి 1963 ఏప్రియల్ 14న రాహుల్జీ కన్నుమూశారు. రాహుల్జీ భార్య కమల అక్కడే ఒక చైత్యాన్ని నిర్మించారు.

ఆయన చితాభస్మాన్ని కాశీకి తీసుకుపోయినప్పుడు ఆర్య సమాజికులు, బౌద్ధులు అంతిమ సంస్కారాల్ని తమతమ పద్ధతుల్లో జరపాలని తీవ్రంగా జగడమాడుకున్నారు. పూర్వం కబీరు దాసు శవ సంస్కారం విషయంలో కూడా ధర్మప్రవక్తుల మధ్య ఇదే రకం పోట్లాట జరిగిందట.

కమ్యూనిస్టుల కారణంగా రాహుల్జీకి, ఆయన కారణంగా కమ్యూనిస్టు పార్టీకి భారత సమాజంలో గౌరవం పెరిగింది. కట్టిన దస్తులు పసుపు– పట్టిన జెండా ఎరుపు (Yellow Robe – Red Flag) అని ఆయన గూర్చి ఆస్ట్రేలియాకి చెందిన భంతే యస్. ధమ్మిక ఒక పుస్తక శీర్షిక ఆ మహావ్యక్తిని ఒక్క ముక్కలో ఆవిష్కరించింది.

(ఏప్రిల్ 14 రాహుల్ జీ వర్ధంతి)

చెరుకూరి సత్యనారాయణ

విప్లవ సూరీడు పైలా వాసుదేవరావు

వీర శ్రీకాకుళ విప్లవోద్యమానికి ఆయన ఒక చిరునామా. కమ్యూనిస్టు విలువలకూ, త్యాగానికీ, ఆదర్శాలకూ, నిబద్ధతకూ నిలువెత్తు నిదర్శనం. ఆయన విప్లవ రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం. ఆయనే మచ్చలేని మహా నాయకుడు కామ్రేడ్ పైలా వాసుదేరావు. విప్లవోద్యమమే ఊపిరిగా శ్వాసించి, జీవితమంతా పీడిత ప్రజల విముక్తికోసమే పరితపించి జనం మదిలో విప్లవోద్యమ ధృవతారగా నిలిచి వెలిగారు కామ్రేడ్ పైలా వాసుదేవరావు. 78 ఏళ్ళ జీవన గమనంలో జనమే తప్ప వ్యక్తిగతంలేని అలుపెరుగని అజ్ఞాత విప్లవ సూరీడాయన. శ్రీకాకుళ విప్లవోద్యమం ప్రభుత్వ క్రూర నిర్బంధానికీ, ఎన్‌కౌంటర్ హత్యలకు, అణచివేతకు గురైనా, గుండె నిబ్బరంతో అమరుల నెత్తుటి జెండాను సమున్నతంగా నిలబెట్టిన ధీశాలి.

కామ్రేడ్ పైలా వాసుదేవరావు 2010 ఏప్రిల్ 11వ తేదీన తీవ్రమైన క్యాన్సర్ వ్యాధితో మరణించారు. క్యాన్సర్ వ్యాధి సోకి మరణం అంచుల్లో ఉన్నా... చావుని ధిక్కరించి ఉద్యమ భవిష్యత్ గురించి నిరంతరం పరితపించారు. దేశంలో ముందుకొచ్చిన అనేక అస్తిత్వ, ప్రజాస్వామిక ఉద్యమాలకు బాసటగా ని

తాగునీటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక దృష్టి

ఎక్కడైనా సమస్య ఉంటే వెంటనే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : వేసవి కాలం నేపథ్యంలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. బుధవారం కొత్తపల్లి మండలం కమాన్‌పూర్‌లోని డబుల్‌బెడ్రూం ఇండ్ల వద్ద, చింతకుంటలోని వినాయకనగర్‌లో ఎస్‌డిఎఫ్ నిధులతో కొత్తగా వేసిన బోర్‌వెల్‌లను పరిశీలించారు. ఇబ్బందులు ఉన్నచోట వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. కమాన్‌పూర్‌లో స్థానిక మహిళలతో కలెక్టర్ మాట్లాడారు. మిషన్ భగీరథ నీరు సరిగా వస్తున్నదా? ఎంతసేపు సరఫరా చేస్తున్నారు.. ఇక్కడ తాగునీటికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు సిబ్బందితో శుభ్రం చేయించాలని అధికారులకు సూచించారు. బ్లీచింగ్ పౌడర్ సైతం ట్యాంకుల్లో చల్లాలని తెలిపారు. అదేవిధంగా నాచు పేరుకు పోకుండా తరచూ సంపులను శుభ్రం చేయించాలని పేర్కొన్నారు. అపరిశుభ్రం గా ఉన్న నీరు తాగితే ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశముందని తెలిపారు. స్వచ్ఛమైన నీటిని ప్రజలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉండకుండా అప్రమత్తంగా ఉంటూ ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ డిఇ సూర్య ప్రకాష్, తహసీల్దార్ రాజేష్, ఆర్ఐ అరుణ్, పలువురు అధికారులు, తదితరులున్నారు.

సిఎంఆర్‌ను వెంటనే పూర్తి చేయాలి

రైస్‌మిల్లర్లు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ లక్ష్యాన్ని వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. బుధవారం తిమ్మాపూర్ మండలం అల్గునూరు గ్రామంలోని భాస్కర రైస్‌మిల్లును జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైస్‌మిల్లింగ్ చేసే విధానం, గన్నీ బ్యాగులను పరిశీలించారు. దీంతో పాటు గన్నీ సంచులతో వస్తున్న కాప్రా పురుగును పరిశీలించారు. వాటి నివారణకు తీసుకుంటున్న చర్యలను రైస్‌మిల్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. సెల్ఫోస్ అనే గోలీలను వారం, పది రోజులు గన్నీ సంచుల మధ్య ఉంచుతున్నామని రైస్‌మిల్ నిర్వాహకులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. దీంతో కాప్రా పురుగు చనిపోతుందని, తద్వారా కొంత ఇబ్బంది తప్పుతున్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బియ్యం బస్తాల్లో కాప్రా పురుగు రాకుండా రైస్‌మిల్లర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సిఎంఆర్ విషయంలో ప్రభుత్వ నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. ఈ విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే ఎస్‌బిఐ జీఎం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. సమస్యలను గుర్తించి వాటిని ఎఫ్‌సిఐ అధికారులతో పాటు తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఎండాకాలంలో కాప్రా పురుగు వ్యాప్తి అధికంగా ఉంటుందని, బియ్యం బస్తాల్లో ఆ పురుగు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రైస్‌మిల్ నిర్వాహకులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పాత గన్నీ సంచులకు బదులు కొత్త గన్నీ సంచులను అందిస్తే కాప్రా పురుగు రాకుండా చర్యలు తీసుకుంటామని విజ్ఞప్తి చేశారు. సమస్య అంతా పాత గన్నీ బ్యాగులతోనే వస్తున్నదని వివరించారు. ఈ అంశంపై ఉన్నతాధికారులతో మాట్లాడుతానని కలెక్టర్ పేర్కొన్నారు.

పకడ్బందీగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

రైతులకు ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా వరిధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నిర్వాహకులను ఆదేశించారు. తిమ్మాపూర్ మండలం అల్గునూర్ గ్రామంలో పోరండ్ల వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో కలెక్టర్ మాట్లాడారు. ఇప్పటి వరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కేంద్రానికి వచ్చింది.

తేమ శాతం ఎలా ఉంది? ఇంకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కేంద్రానికి వచ్చే అవకాశం ఉంది? అని జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరిధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పేర్కొన్నారు. నిర్దేశించిన మేరకు ధాన్యానికి సరైన తేమ శాతం వచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే మంచి మద్దతు ధర లభిస్తుందని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏసిఎస్ఒ సురేష్, తహసీల్దార్ కనకయ్య, తాటికొండ శ్రీనివాస్, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన జిల్లా నాయకులు

ప్రజాపక్షం/బీబీనగర్ : మే నెలలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బుధవారం మునుగోడు ఎంఎల్ఎ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నివాస గృహంలో యాదాద్రి భువనగిరి జిల్లా పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరైన సందర్భంగా ఆయనను బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొట్టల శ్యామ్‌గౌడ్ కలిసి ముఖ్యమంత్రిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట భువనగిరి ఎంఎల్ఎ కుంభం అనిల్ కుమార్ రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల రివ్యూ మీటింగ్ సందర్భంగా ..

ప్రజాపక్షం/ఆలేరు : పార్లమెంటు ఎన్నికల రివ్యూ మీటింగ్ సందర్భంగా ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగా ఉపేందర్ రెడ్డి సిఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు ఎన్నికల ఇన్‌చార్జి కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య తదితరులు ఉన్నారు.

మర్యాద పూర్వకంగా సిఎం కలిసిన చెర్వుగట్టు దేవస్థానం మాజీ డైరెక్టర్

ప్రజాపక్షం/నార్కట్‌పల్లి : మండలంలోని చెర్వుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం మాజీ డైరెక్టర్ గడ్డం పశుపతి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఇంట్లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఆయనతో పాటు నార్కట్ పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జెర్రిపోతుల భరత్ గౌడ్ కూడా ఉన్నారు.

ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి : సిఎం రేవంత్‌రెడ్డి

ట్రస్మా నల్లగొండ జిల్లా అధ్యక్షుడు డా.కోడి శ్రీనివాసులుతో మాటామంతి

ప్రజాపక్షం/చండూరు : రాష్ట్రంలోని బడ్జెట్ పాఠశాలల సమస్యలను పరిష్కరించి వాటిని అన్ని విధాల అందుకుంటామని సిఎం రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారని ట్రస్మా నల్లగొండ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు తెలిపారు. మునుగోడు ఎంఎల్ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నివాసంలో బుధవారం భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి సిఎం రేవంత్‌రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులును ఎంఎల్ఎ రాజగోపాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా పరిచయం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులుతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే ప్రైవేట్ పాఠశాల సమస్యలపైన ట్రస్మా రాష్ట్ర కమిటీతో సమావేశం నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ట్రస్మా మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డికి ట్రస్మా డైరీని బహుకరించారు.

బంజరుపల్లెలో మొక్కజొన్న క్షేత్ర ప్రదర్శన

ప్రజాపక్షం/చిగురుమామిడి : సింజెంటా ఎన్‌కే 6802తో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని టెర్రిటరీ మేనేజర్ పోతావేణి సతీష్ తెలిపారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ పరిధిలోని బంజేరుపల్లిలో తాడం వెంకటేష్ అనే యువ రైతు తన వ్యవసాయ భూమిలో వేసిన సింజెంటా ఎన్‌కె 6802 మొక్కజొన్న పంటలో క్షేత్ర ప్రదర్శనను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ రకం మొక్కజొన్న సమానమైన కంకులు, అధిక బరువైన గింజలతో అధిక దిగుబడి, ఎటువంటి తెగులు లేకుండా రోగనిరోధక శక్తిని కలిగి ఉంటుందన్నారు. అదేవిధంగా పురుగుతాకిడి లేకుండా ఎకరానికి 46 క్వింటాల్లా అధిక దిగుబడి వస్తోందని తెలిపారు. వర్షాకాలం, యాసంగి కాలంలో వేసుకోవచ్చన్నారు. ఆర్గనైజర్ గుండెల్లి రాజు, గంధం నారాయణ, గంధం రాములు, తాడం వెంకటేష్, గుండెకారి మాధవ్, పన్యాల శ్రీధర్ రెడ్డి, రాయిని చంద్రయ్య, గంధం చంద్రయ్య, మాదాసు లచ్చయ్య,తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

ప్రజాపక్షం/నార్కట్‌పల్లి : ప్రజలందరికి తిండి పెడుతూ దేశ సంపదను సృష్టిస్తున్న వ్యవసాయ కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కా ర్యదర్శి నారి ఐలయ్య విమర్శించారు. బుధవారం వ్యవసాయ కార్మిక సం ఘం ఆధ్వర్యంలో నార్కట్ పల్లి మండలంలోని గోపాలపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి మాట్లాడుతూ 2005లో అప్పటి యుపిఎ ప్రభుత్వం వామపక్షాల ఒత్తిడితో ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని ఫలితంగా కూలి రేట్లు పెరిగాయని తెలిపారు. కార్మికుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పెండింగులో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డి మాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం గ్రామ అధ్యక్షులు బెల్లి లింగ య్య కార్యదర్శి వడ్లకొండ కావ్య, నాయకులు సాయిని శ్యామల భద్ర బోయిన పద్మ పల్లె బోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి పార్లమెంట్ అభివృద్ధి సిపిఐ(ఎం)తోనే సాధ్యం

నాంపల్లి చంద్రమౌళి

ప్రజాపక్షం/నాంపల్లి : భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాల అభివృద్ధి సిపిఎం పార్టీతోనే సాధ్యమని సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. మండల పరిధిలోని మేళ్లవాయి గ్రామంలో సిపిఎం శాఖ సమావేశం కొమ్ము లక్ష్మ య్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి హాజరై మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు పోటీలో ఉన్నారని అలాగే సిపిఎం నుండి ఎండి. జహంగీర్ పోటీ చేస్తున్నారని గత పాలకుల పుణ్యమా అని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధిలో అమడ దూరంలో ఉందన్నారు. పార్లమెంట్‌లో వామపక్షాల బలం తగ్గడంతో బిజెపి, కార్పొరేట్ శక్తులు గత పది సంవత్సరాల కాలం నుండి ప్రజావ్యతిరేక బిల్లులను తీసుకువచ్చి పార్లమెంట్‌లో ఆమోదింప చేసుకుంటున్నారని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం అత్యంత ప్రమాదంలో పడిందని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత భారత ప్రజలపైన ఉందన్నారు. భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు ఎర్రజెండాల ప్రాతినిధ్యం పార్లమెంట్‌లో ఉండాలన్నారు. భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి ఎండి. జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటి సభ్యులు కొమ్ము ముకేష్, వెంకటయ్య, కుందేళ్ల పర్వతాలు, కృష్ణ, ఎం.గీత, కవిత, జయసుధ, శ్వేత, సుజాత, నాగమణి, గిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడిని సర్వీస్ నుండి తొలగించాలి

ప్రజాపక్షం/గుండాల : యాదాద్రి భువనగిరి జిల్లా గుం డాల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించి లైంగిక వేధింపులకు గురిచేసిన ప్రధానోపాధ్యాయుడు అండెం మాధవరెడ్డిని సర్వీస్ నుండి తొలగించి విచారణ వేగవంతం చేసి బాధిత కుటుంబాలకు సత్వర న్యాయం చేయాలని అఖిల భారత ప్రజాతం త్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అ నురాధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం బాధిత కుటుంబాలను పరామర్శించి పాఠశాల విద్యా కమిటి చైర్మ న్ అనపర్తి మమత మహిళా సంఘాల ప్రతినిధులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడు బాధ్యతను విస్మరించి మద్యం సేవించి విధుల కు హాజరై విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ సంవత్సర కాలంగా లైంగిక వేధింపులకు పాల్పడుతూ విద్యార్థుల తల్లితండ్రులకు చెప్పకుండా వారిని భయభ్రాంతులకు గు రి చేసి గుట్టు చప్పుడు కాకుండా తన అరాచకాన్ని దీర్ఘకాలంగా కొనసాగించాడని ఆరోపించారు. జిల్లా, మండల విద్యాశాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్లు కనబడుతుందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల విద్యార్థినులు, మహిళలకు విద్యా సం స్థలు పని ప్రదేశాలలో రక్షణ కరువై లైంగిక వేధింపులు, అ త్యాచారాలు, హత్యలు ప్రతి నిత్యం జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గుండాలోని బాధిత కుటుంబాలకు స త్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆమె డి మాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు, మండల కమిటి సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ, ఖలీల్, బత్తిని బిక్షం, లక్ష్మీ , శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు సమర్థవంతగా నిర్వహించాలి

నల్గొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరిచందన

ప్రజాపక్షం/సూర్యాపేట : నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గంలో అధికారులు శిక్షణ అనంతరం ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని నల్గొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరిచందన అన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎఆర్ఒలు, సెక్టార్ అధికారులు, నియమించిన బృందాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్ అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయని, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో తుంగతుర్తి 6 మండలాలు ఉన్నాయని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో నియమించిన సెక్టార్ అధికారుల పాత్ర ఎంతో కీలకమన్నారు. వారు ఎన్నికలల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతీ ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగించుకునేలా స్వీప్ కార్యక్రమంలో చేపట్టాలని సూచించారు. జిల్లాలో 729 ప్రాంతాల్లో 1201 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గుర్తించిన 163 ప్రాంతాల్లో 238 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పటిష్టమైన నిఘాను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 18న నోటిఫికేషన్ ప్రక్రియ మొదలవుతుందని, జిల్లాలో కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఉంటే తెలపాలని చెప్పారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావు మాట్లాడుతూ జిల్లా జిల్లాలోని నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్లలో 1201 కేంద్రాల్లో అన్ని మౌళిక వసతులు కల్పిస్తున్నామని, జిల్లాలో 998333 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. జిల్లాలో అంగవైకల్యం ఉన్న ఓటర్లు 17212 మంది, 85 సంవత్సరాలు నిండిన వారు 6424 మంది ఉన్నారని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో 112 రూట్స్, 123 మంది సెక్టార్ అధికారులు నియమించినట్లు చెప్పారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 6296 మంది సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. జిల్లాలో అర్హులైన వారికి 98.55 శాతం ఎపిక్ కార్డులు జారి చేశామని చెప్పారు. జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా సరిహద్దుల్లోని చెక్ పోస్టుల్లో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాల్లో బందోస్తు నిర్వహిస్తున్న చెప్పారు. నల్గొండ ఎస్‌పి చందన దీప్తి మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎక్కడ కూడా ఏలాంటి సమస్య రాకుండా గట్టి నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లోని గోదాంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్స్‌ను పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సూర్యాపేట అదనపు కలెక్టర్లు ప్రియాంక, బిఎస్ లత, నల్గొండ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ట్రైనింగ్ ఐపిఎస్ రాజేష్ మీనా, ఎఎస్‌పి నాగేశ్వర్ రావు, జెడ్‌పి సిఇఒ అప్పారావు, ఆర్‌డిఒ మధుసూదన రాజు, డిఎఫ్ఒ సతీష్ కుమార్, డిసిఒ పద్మ, ఆర్‌డిఒలు వేణుమాధవ్, సూర్యనారాయణ, ఎంపిఒలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్‌ను పరిశీలించిన కలెక్టర్ హరిచందన

ప్రజాపక్షం/మిర్యాలగూడ: లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేయనున్న ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణి కేంద్రం, రిసెప్షన్ కేంద్రాన్ని, ఇవిఎంలు భద్రపరిచే స్ట్రాంగ్‌రూమ్‌లను, ఇవిఎంల కమీషనింగ్ రూమ్‌లను ఆమె పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఏర్పాటు చేయాల్సిన సీసీ కెమెరాలు, భద్రత ఏర్పాట్లు, తదితర అంశాలపై ఆమె అధికారులకు సూచనలు చేశారు. ఆమె వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఆర్‌డిఒ శ్రీనివాస్‌రావు, డిఎస్‌పి రాజశేఖర్‌రాజు, తహసీల్దార్ హరిబాబు తదితరులు ఉన్నారు.

విద్యార్హతలు లేకుండా వైద్యం చేస్తే కఠిన చర్యలు

డిఎంహెచ్ఒ : డాక్టర్ కోటచలం

ప్రజాపక్షం/కోదాడ : విద్యార్హతలు లేకుండా తప్పుడు డిగ్రీలు చదవినట్లు బోర్డులు పెట్టి వైద్యం చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని అవసరమైతే పోలీసు కేసులు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య అధికారి డాక్టర్ కోటచలం అన్నారు. బుధవారం పట్టణంలోని ఆసుపత్రుల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి ఆయన మాట్లాడారు. ఇదే దేశంలో చదివి ఎండి అని విద్యార్హతతో బోర్డు పెట్టిన సాకేత్ కృష్ణ, సాయిదుర్గా ఆసుపత్రిలో తనిఖీలు నిర్వహించి విద్యా అర్హత బోర్డులను తొలగించారు. ప్రతి ఆసుపత్రిలో విధిగా చికిత్సా రేట్లు, ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ల, సిబ్బంది, వివరాలు నోటీస్ బోర్డుపై ఉంచాలని ఆదేశించారు. ఈ నిబంధనలు అతిక్రమించి వైద్యశాలలు నిర్వహిస్తున్న వారికి నోటీస్‌లు జారీచేసి సంజాయిషీ కోరుతున్నట్లు తెలిపారు. భారత వైద్య మండలి తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌లో విధిగా రిజిస్టర్ చేసుకోవాలని లేనిపక్షంలో వారి వైద్యశాలల ను సీజ్ చేస్తామని హెచ్చరించార. సాకేత్ కృష్ణ ఆసుపత్రిలో అర్హత లేని జి.నాగేశ్వరరావు మందులు పంపిణీ చేస్తున్నట్లు, ఈ మెడికల్ హాల్ యాదగిరి ఫార్మాసిస్ట్ పే రు మీద రిజిస్ట్రర్ అయి ఉన్నట్లు ఇతనే మందులు పంపిణీ చేయాల్సి ఉండగా అతని స్థానంలో అర్హతలు లేని వ్యక్తి మందులు పంపిణీ చేస్తున్నట్లు గుర్తించారు. ఈ విషయం జిల్లా డ్రగ్ ఇన్స్‌పెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు.కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్ఒ ఎండి నిరంజన్, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ పి.వెంకటరమణ, జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి జి.చంద్రశేఖర్, జిల్లా మీడియా అధికారి ఏ. అంజయ్యగౌడ్ పాల్గొన్నారు.

కోమటిరెడ్డి బ్రదర్స్‌ను విమర్శిస్తే సహించేది లేదు

కాంగ్రెస్ నేతల హెచ్చరిక

ప్రజాపక్షం/చండూరు : తెలంగాణ ప్రజల ఆపద్బాంధవులు కోమటిరెడ్డి బ్రదర్స్‌ను విమర్శిస్తే ఎంతటివారినైన సహించేది లేదని సరైన సమయంలో ప్రజలే వారికి సరైన బుద్ధి చెపుతారని చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం, పార్టీ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. మంగళవారం చండూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు సంయుక్తంగా మాట్లాడుతూ కొంత మంది బిఆర్ఎస్ నాయకులు కోమటిరెడ్డి బ్రదర్స్ తోనే లబ్ధిపొంది వారిపై చౌకబారు మాటలు మాట్లాడుతున్నారని వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఎంఎల్ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వల్ల చండూరు మున్సిపాలిటీ అబివృద్ధి పనులు ఆగిపోయాయని బిఆర్ఎస్ నాయకులు చేస్తున్నది అసత్య ప్రచారమన్నారు. మున్సిపాలిటీలో బిఆర్ఎస్ నాయకులు రోడ్డు పనులను వానికి అనుకూలంగా మార్చుకోవడం ఎంత వరకు సమంజసం అన్నారు. రోడ్డు విస్తరణ పనులు చేపట్టే కాంట్రాక్టర్ బిఆర్ఎస్ పార్టీ వారు కావడంతో ఉద్దేశపూర్వకంగానే అబివృద్ధి పనులను జాప్యం చేస్తున్నారని అన్నారు. రాజగోపాల్‌రెడ్డి రాజీనామా ఉప ఎన్నిక ద్వారనే మునుగోడు అభివృద్ధికి 570కోట్ల అభివృద్ధి నిధులు వచ్చాయని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో చండూరు మున్సిపాలిటీని రోల్ మోడల్ మున్సిపాలిటీగా మారనున్నట్లు ఎంఎల్ఎ రాజగోపాల్‌రెడ్డి హామీ ఇచ్చారని అన్నారు. భువనగిరి ఎంపిగా కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కోమటిరెడ్డి బ్రదర్స్ సహకారంతో భారీ మెజర్టీతో గెలుపొందడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ,బంగారిగడ్డ ఎంపిటిసి పల్లె వెంకన్న,మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, ఆంజనేయులు, సాపిడి రాములు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్,తదితరులు పాల్గొన్నారు.

సైబర్‌నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తం

ప్రజాపక్షం/కోదాడరూరల్ : సైబర్ నేరాల పట్ల ప్ర

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి : రంజాన్ పండగ మత సామరస్యానికి, సహృద్భావానికి, సర్వ మానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క పేర్కొన్నారు. అల్లా దీవెనలతో రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ మానవాళికి సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని, దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ముగింపు వేడుక అని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. క్రమశిక్షణతో ఉండడం, ఐకమత్యంతో మెలగడం, పేదలకు తోడ్పడడం ఈ పండగ మానవాళికి ఇచ్చే సందేశమని, మనిషిలోని చెడు భావనలను, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండగ రంజాన్ అని మంత్రి సీతక్క అన్నారు.

ఈద్గాలో పనులను పరిశీలించిన అజయ్ సారథిరెడ్డి

ప్రజాపక్షం/మహబూబాబాద్ : మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు కంకర బోర్డ్ లోని ఈద్గాను సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్థానిక 22వ వార్డు కౌన్సిలర్ బి.అజయ్ సారథి రెడ్డి ఈద్గా కమిటీ బాధ్యులు తో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ గత పాలకమండలిలో నాడు చొరవ చూపి ఇక్కడ ప్రధాన రోడ్డును ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. దర్గా అభివృద్ధికి కాంపౌండ్ వాల్ తదితర పనులకు మున్సిపాలిటీ పాలకమండలిపై ఎప్పటికప్పుడు అడుగుతూ పనులు అయ్యేలా చొరవ చూపమన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో అభివృద్ధి పరచడానికి తన వంతు కృషి చేస్తామని అజయ్ సారథి రెడ్డి తెలిపారు. పవిత్ర రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులు సంతోషంతో పండుగ జరుపుకోవాలని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ సలీం, మాజీ కో ఆప్షన్ మెంబెర్ ఈద్గా కమిటీ అధ్యక్షుడు ఇబ్రహీం, యూసుఫ్, రంజాన్, సలీం, ఇన్సాఫ్ జిల్లా కన్వీనర్ ఎండి మహమూద్, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న పాల్గొన్నారు.

పార్టీలు మారే నాయకుల భవిష్యత్తు ప్రజలే నిర్ణయిస్తారు...

మాజీ ఎంపి బోయినిపల్లి వినోద్ కుమార్

ప్రజాపక్షం/కొహెడ: పార్టీలు మారే నాయకుల భవిష్యత్తు ప్రజలే నిర్ణయిస్తారని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినిపల్లి వినోద్ కుమార్ అన్నారు. బుధవారం కొహెడ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎప్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి పార్లమెంటు ఎన్నికల్లో తనను గెలిపించాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజా సంక్షేమ పథకాలు నేడు ప్రజల్లో పదిలంగా ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చి, ఇచ్చిన హామీలను విస్మరించి పాలన సాగిస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బిఎస్‌పి గెలుపు దిశగా పనిచేస్తాం

ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి : మహబూబాబాద్ ఎన్నికలలో బిఎస్‌పి గెలుపు దిశగా పనిచేస్తామని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మహబూబాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి దార్ల శివరాజ్ అన్నారు. బుధవారం ములుగు జిల్లా రిటైర్డ్ భవనంలో బహుజన్ సమాజ్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం ములుగు జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై దార్ల శివరాజ్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో బహుజన్ సమాజ్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతి బహుజన కార్యకర్తలకు ఉందన్నారు. అగ్రకుల పార్టీల అభ్యర్థులను గెలిపిస్తే అగ్రకుల కుటుంబాలు మాత్రమే బాగుపడతాయని, మన బహుజన బిడ్డను గెలిపించుకుంటేనే బహుజన బతుకులు బాగుపడతాయని, స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన ఏ ఒక్క బహుజన కుటుంబ బాగుపడలేదని, ఎందుకంటే అధికారంలో మన బహుజన పార్టీని గెలిపించుకోవాలని అన్నారు. మన పార్టీ ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జిలు మైస సతీష్, పసులాది ముఖేష్, జిల్లా కమిటీ నాయకులు మహేష్, సురేష్, కలువల నరేష్, రఘువీర్, దేవేందర్, అసెంబ్లీ కమిటీ నాయకులు చిన్ని, మండల కమిటీ నాయకులు రమేష్, అజయ్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ, మంచినీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి : ఎంపిడిఒ

ప్రజాపక్షం/కమలాపూర్ : ఉపాధీ హామీ, మంచినీటి సమస్యలపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపిడిఒ గుండె బాబు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు ఉపాధీ హామీ సిబ్బందికి ఉపాధీ హామీ పనులపై మంచినీటి సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఉపాధీ హామీ పనులు ఉదయం 6 గంటలకే ప్రారంభించి 11 గంటల వరకు ముగిసే విధంగా పనిచేయించాలని, ప్రతి ఒక్క ఉపాధీ హామీ కూలీ కొలతల ప్రకారం పనిచేసి 300 రూపాయల వేతనం పొందే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. అదే విధంగా ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబానికి మంచినీరు అందే విధంగా వేసవికాలంలో ఎలాంటి మంచినీటి కొరత లేకుండా చూసుకోవాలని, ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా ఉపాధీ హామీ పనులను, మంచినీటి సరఫరా, నర్సరీ ని ప్రతిరోజు పరిశీలించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి జి. విమల తో పాటు ఉపాధీ హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎన్నికల నేపథ్యంలో ఫ్లాగ్ మార్చ్

ప్రజాపక్షం/నిజాంపేట : నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ నర్లాపూర్ గ్రామాలలో స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సిఆర్‌పిఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గ్రామాలలో శాంతియుత వాతావరణం ఉండాలని ఎన్నికలు సజావుగా సిఆర్పిఎఫ్ బలగాల ఫ్లాగ్ మార్చ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ సిబ్బందితోపాటు సిఆర్పిఎఫ్ బలగాలు పాల్గొన్నాయి.

మంచినీటి సమస్య రాకుండా చర్యలు

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలంలోని లంబాడీ తండా, అన్సాన్‌పల్లి, నాచారం, రుద్రారం గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. బుధవారం మల్హార్ మండలంలో మంచినీటి సమస్య ఉన్న గ్రామాలలో పర్యటించి మంచినీటి సరఫరా ప్రక్రియను క్షేత్రస్థాయిలో మండల ప్రత్యేక అధికారి, గ్రిడ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల మూలంగా భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని తద్వారా మంచినీటి సమస్య ఏర్పడుతున్నట్లు తెలిపారు. మంచినీటి సమస్యను వారం రోజుల్లో పూర్తిగా పరిష్కరిస్తామని తెలిపారు. నీటి ఎద్దడి ఉన్న గ్రామాలలో జియాలజిస్ట్‌లు ద్వారా ప్రత్యేకంగా సర్వే నిర్వహించి భూగర్భ జలాల లభ్యతను పరిశీలించి నూతన బోర్ వెల్స్ ఏర్పాటు చేసి తాగునీటి సరఫరాను చేపడతామని తెలిపారు. మంచినీటి సమస్య ఉన్న గ్రామాలలో తక్షణ పరిష్కారానికి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఒలు, ఎంపిఒలు, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణతో సమస్య సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అవినాష్, తహసీల్దార్ రవి కుమార్, ఎంపిడిఓ శ్యాం సుందర్, గ్రిడ్ డిఇ పరమేశ్వరి, అర్ డబ్ల్యూఎస్ ఎఇ హరిత, తదితరులు పాల్గొన్నారు.

చివరి పాయింట్ వరకు తాగునీరు అందించాలి

మంచినీటి సమస్య రాకుండా పకడ్బందీ కార్యచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ సమీకృత కార్యాలయంలో ఐడిఒసి కార్యాలయంలో ఆర్ డబ్ల్యూఎస్ ఇఇ నిర్మలతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా ఆస్థులైన మంచినీటి పైపులైన్లు ధ్వంసం చేసినా, దుర్వినియోగం చేసినా పోలీస్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆర్‌డబుబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మలహార్ మండల్లో క్రిటికల్ గ్రామాలను గుర్తించి మంచినీటి సమస్య రాకుండా పకడ్బందీ కార్యాచరణ తయారు చేయాలని ఆదేశించారు. చివరి పాయింట్ వరకు మిషన్ భగీరథ నీరు చేరాలని ఆయన పేర్కొన్నారు. మంచినీరు అందక ప్రజలు దాహంతో ఇబ్బంది పడకూడదని, ప్రజల సమస్యను పరిష్కరించాలని అన్నారు. సమస్య ఉంటే పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, పట్టనట్లు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆయన సంబంధిత అధికారులను హెచ్చరించారు. సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

106 ఉద్యోగులపై వేటు

ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్

ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి : ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన 106 ఉద్యోగులకు వేటు వేస్తూ సిద్దిపేట జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 7న సిద్దిపేట రెడ్డి ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డికి మద్దతుగా రాజకీయ పార్టీల సమావేశంలో పాల్గొనటంతో సిద్దిపేట జిల్లా బిజెపి, కాంగ్రెస్ నాయకలు ఫిర్యాదు చేశారు. అలాగే బిజెపి ఎంపి అభ్యర్థి రఘునందన్‌రావు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ జరిపిన ఎన్నికల అధికారి బిఆర్ఎస్ ఎన్నికల సమావేశంలో పాల్గొన్న ఈజిఎస్, సెర్ప్ ఉద్యోగులులను సస్పెంచ్ చేశారు. ఒకే ఓసారి జిల్లాలో 106 మంది ఉద్యోగులను తొలగించటం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయంశమైంది. 38 మంది సెర్ప్ ఉద్యోగులు, 14 మంది ఎపిఎంలు, 18 మంది సిసిలు, వివోఎలు 4గురు, సిఓ 1, ఆడిటర్ ఒకరు ఉన్నారు. అలాగే 68 మంది ఇజిఎస్ ఉద్యోగులున్నారు. ఎపిఒలు నలుగురు, ఇసిలు ఎడుగురు, టిఎలు 38, సిఒలుల 18, ఎప్ఎ 1 ఉన్నారు.

అభివృద్ధి నిధులను సక్రమంగా వినియోగించాలి

మాజీ ఎంఎల్ఎ పెద్ది సుదర్శన్‌రెడ్డి

ప్రజాపక్షం/నల్లబెల్లి : గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజురైనా నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి నిధులను సక్రమంగా వినియోగించాలని మాజీ ఎంఎల్ఎ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎంఎల్ఎ పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఐదెండ్లుగా అభివృద్ధిలో ముందు వరుసలో నర్సంపేట నియోజకవర్గం ఉందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చినంకా ఏ ఒక్క అభివృద్ధి పనినైన ప్రారంభించిందా అని గత బిఆర్ఎస్ ప్రభుత్వం మంజురు చేసి టెండర్ ప్రక్రియ జరిగిన పనులను సైతం రద్దు చేశారన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో కొనసాగిన వివిధ దశలో నిర్మాణమైన పనులను పూర్తి చేయకుండా టెండర్లు ప్రక్రియ జరిగిన అభివృద్ధి పనులను నిలిపివేయడం టెండర్లను రద్దు చేయడం పట్ల మాజీ ఎంఎల్ఎ పెద్ది సుదర్శన్‌రెడ్డి మండి పడ్డారు. నల్లబెల్లి మండలంలో 14 బిటి రోడ్లకు జిఒనంబర్ 242లో 32 కోట్లా 42 లక్షల నిధులను తీసుకురావడం జరిగిందన్నారు. మంజురైన పనులను ఎందుకు ప్రారంభించలేదని మంజురైన నిధులు వెనక్కి వెళ్ళకుండా నియోజకవర్గ ఎంఎల్ఎ చొరవ చూపి వెంటనే పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళేందుకు ప్రజలతో నిరసన కార్యక్రమాలు చేపడుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ ,మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, గందె శ్రీనివాస్‌గుప్త, వక్కల చంద్రమౌళి, మాజీ సర్పంచులు నానబోయిన రాజారాం, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

వరంగల్‌గడ్డపై బిజెపి జెండా ఎగరేయాలి

బిజెపి ఎంపి అభ్యర్థి ఆరూరి రమేష్

ప్రజాపక్షం/కొడకండ్ల: వరంగల్‌గడ్డపై బిజెపి జెండా ఎగరేయాలని బిజెపి ఎంపి అభ్యర్థి ఆరూరి రమేష్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం బిజెపి కొడకండ్ల, పాలకుర్తి, దేవరుప్పుల మండలాల పోలింగ్‌బూత్ అధ్యక్షులు, ఆపై స్థాయి నాయకుల సమావేశం మండల కేంద్రంలోని మార్కండేయ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి అసెంబ్లీ కన్వీనర్ పూసల శ్రీమన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా బిజెపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ పాల్గొని మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే, సురక్షితంగా ఉండాలంటే మరోసారి మోడీ ప్రభుత్వం రావాలన్నారు. అందులో భాగంగానే పిఎం మోడీ 400 సీట్లు లక్ష్యంగా పెట్టుకొని పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎలు మార్తనేని ధర్మారావు, డాక్టర్ టి రాజేశ్వరరావు, వన్నాల శ్రీరాములు, జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంతరెడ్డి, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ కుమార్ స్వామి, రాష్ట్ర నాయకులు లేక రామ్మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు శివరాజ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్, జిల్లా కార్యదర్శి సోమన్న, జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్ తదితరులు పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికల ప్రచార రథం ప్రారంభం

పాల్గొన్న మాజీ మంత్రి, ఎంఎల్ఎ తన్నీరు హరీష్‌రావు

ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి : పటాన్చెరు మండలం రుద్రారం గ్రామ పరిధిలోని సిద్ది గణపతి దేవాలయం (గణేష్ గడ్డ) సమీపంలో బిఆర్ఎస్ మెదక్ లోకసభ ఎన్నికల ప్రచార రథాలను రాష్ట్ర మాజీ మంత్రి, ఎంఎల్ఎ తన్నీరు హరీష్‌రావు, ఎంఎల్ఎ గూడెం మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మెదక్ లోకసభ అభ్యర్థి వెంటకట్రామిరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ గణేష్ గడ్డ మనకు అచ్చోచ్చిన స్థలం, ఎంపి గెలుపు పక్కా 2004 నుండి 2024 వరకు బిఆరఎస్ పార్టీ గెలిచింది. కాంగ్రెస్ పాల పొంగు లెక్క అయ్యింది. హామీలు ఇచ్చి కాంగ్రెస్ మొత్తం మరిచి పోయిందన్నారు. హామీలు చేయక ముఖం దాటేసిందన్నారు. ప్రభుత్వం వచ్చి 125 రోజులు అయినా ఋణ మాఫీ చేయలేదన్నారు. భవిష్యత్తులో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టేనే, ఎవరు అందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అబద్ధాలు చేప్పి అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ మెదక్ అంత నాకు కుటుంబంతో సమానమన్నారు. ఇక్కడ అధికారిగా పని చేసి ఎంపీగా పోటీ చేసే అవకాశం రావడం నా అదృష్టమన్నారు. ఎంపీగా ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో రాజకీయాల్లోకి వచ్చానన్నారు. పార్లమెంట్లో తెలంగాణ గళం వినిపిస్తానన్నారు. మెదక్ ప్రజల ప్రజల సమస్య పరిష్కారం కోసం పోరాటం చేస్తానన్నారు. నన్ను ఆశీర్వదించి మంచి మేజార్టీతో గెలిపించాలని వేడుకున్నారు.

ఏకలవ్య పాఠశాలల ఏర్పాటుకు కృషి

ఎంపి బీబీ పాటిల్

ప్రజాపక్షం/టేక్మాల్ : టేక్మాల్ పొరదేవి మఠం పీఠాధిపతులు బాబూ సింగ్ మహారాజ్, బాబు సింగ్ మహారాజ్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ భోగ్ భండార్ కార్యక్రమంలో ఎంఎల్ఎ వెంకటరమణ రెడ్డితో కలిసి ఎంపి బీబీ పాటిల్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపి బీబీ పాటిల్ మాట్లాడుతూ సేవాలాల్ జయంతి వేడుకలను జాతీయ స్థాయిలో జరుపుటకు అనేక సార్లు పార్లమెంట్‌లో ప్రస్తావించానని తెలిపారు. బంజారా సమాజం కోసం ప్రత్యేక ఏకలవ్య పాఠశాలలు పిట్లం, ఇంకొన్ని మండలాల్లో ఏర్పాటుకు కృషి చేయడం జరిగిందని పేర్కొన్నారు. గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయడం కోసం గత పది సంవత్సరాలుగా కృషి చేస్తున్నాను. అలాగే స్కిల్ డెవలప్మెంట్, స్టడీ సర్కిల్ వంటి అనేక విద్యా రంగంలో ప్రయత్నం చేసినా కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు వేరు వేరు అయినందున అనుకున్న స్థాయి లో అభివృద్ధి పనులు పూర్తి కావాల్సి ఉందని, ఇప్పుడు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశాన్ని విశ్వగురువుగా నిలుపుటకు ఎన్నో రకాలుగా కృషి చేస్తున్నది. అందులో భాగంగా ఇప్పుడు కేంద్రం సహకారంతో తప్పకుండా మిగిలిన పనులు పూర్తి చేసుకుని రెట్టింపు వేగంతో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంను అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎంఎల్ఎ వెంకటరమణ రెడ్డి, మాజీ ఎంఎల్ఎ యెండల లక్ష్మీనారాయణ, మాజీ ఎంఎల్ఎ గంగారం, కామారెడ్డి జిల్లా బిజిపి అధ్యక్షులు అరుణ తార, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజి రెడ్డి, టేక్మాల్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు డాకప్ప గారి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్‌దే

బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి : భువనగిరి పార్లమెంట్ సీటు మనదేనని నాయకులు, కార్యకర్తలు కష్టపడి భారీ మోజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ అభ్యర్థి క్యవ మల్లేశం కోరారు. జనగామ నియోజకవర్గ స్థాయి ఎన్నికల సమావేశంలో ఎంఎల్ఎ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఎల్లంల గ్రామ సమీపంలోని ఉషోదయ పంక్షన్‌హాల్‌లో జరిగింది. ఈ సభకు అభ్యర్థి క్యామ మల్లేశంతో పాటు ఎంఎల్సి హెగ్గె మల్లేశం, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య హాజరయ్యారు. బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం మాట్లాడుతూ తెలంగాణ కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడిన వ్యక్తి కెసిఆర్ అన్నారు. బిఆర్ఎస్ పాలనతో రాష్ట్రం సుభిక్షంగా ఉంటే ఇప్పుడు నీటి గోస, పంటలు ఎండిపోవడం, పనులకు లేకపోవడం వంటి సమస్యలతో అల్లాడుతుందన్నారు. కాంగ్రెస్ మూడు మాసాల పాలన ప్రజల్ని అదోగతి పాలు చేసిందన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన అమలు కానీ హామీలను నమ్మి ఓట్లు వేసిన ప్రజలు ఇప్పుడు చేతి గుర్తుకు ఎదుకు ఓటేస్తిమిరా అంటు బాధపడుతున్నారన్నారు. బిఆర్ఎస్ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, నాయకులు, కార్యకర్తలు తలుచుకుంటే భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరాచక పాలన సాగుతోందని, ఎవరు ఎప్పుడు ఏం మాట్లాడుతారో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న చిత్తశుద్ధి నాయకులకు లేదని, నిత్యం ఎదుటి పార్టీ వారిని తిట్టడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ఎంఎల్సి హెగ్గె మల్లేశం మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కల్లబొల్లి మాటల్ని నమ్మి ఓటేసిన జనంగా ఇప్పుడు వేయడానికి సిద్ధంగా లేరన్నారు. మెజార్టీ స్థానాల్లో బిఆర్ఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు, నాయకులు మరింతగా కష్టపడి పనిచేయాలని, క్యామ మల్లేశంను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. జనగామ ఎంఎల్ఎ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ చెప్పె కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో 420హామీలు, అబద్ధాలు చెప్పి ఓట్లు వేయించుకున్నారన్నారు. గత 10 ఏండ్లలో ఎండిపోని పంటలు ఇప్పుడు ఎండిపోతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం చెరువులు నింపి నీరెందుకు ఇవ్వడం లేదని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికలకు గుణపాఠం అవుతాయని అత్యధిక స్థానాలు బిఆర్ఎస్ గెలుస్తుందన్నారు. కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనగామ మాజీ ఎంఎల్ఎ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల్నె సిద్దిలింగం, బండ పద్మ, యాదగిరిరెడ్డి, ఇర్రి రమణారెడ్డి, బద్దిపడిగె కృష్ణారెడ్డి, కొమురన్న, పోకల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన క్యాంప్ కార్యాలయంలోకి మంత్రి సురేఖ

ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి : అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ కుటుంబ సమేతంగా హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లోకి అడుగుపెట్టారు. మంత్రి కొండా సురేఖకొండా మురళీ దంపతులు, వారి కూతురు సుస్మిత పటేల్ (చిట్టక్క), అల్లుడు అభిలాష్, మనవరాలు శ్రేష్ట పటేల్, మనవడు శ్రీయాన్స్ మురళీ కృష్ణ పటేల్ సమేతంగా గృహ ప్రవేశ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ స్వహస్తాలతో దేవుడి ప్రతిమలను అలంకరించి, గడపను పూజించారు. ఎప్పటిలాగే ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, వారి సమస్యలను పరిష్కరించేందుకు అంకితభావంతో పనిచేస్తానని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ పునరుద్ఘాటించారు.

నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ పునరుద్ధీకరణపై తుదిఅడుగులు

ఎంఎల్ఎ మైనంపల్లి రోహిత్

ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి : నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ పునరుద్ధీకరణపై తుదిఅడుగులు ప్రారంభం అయ్యాయని, చక్కెర కర్మాగారాన్ని తిరిగి ప్రారంభించాలని ప్రభుత్వానికి నిజాం షుగర్స్ పునరుద్ధీకరణ కమిటీ లేఖ ద్వారా స్పష్టం చేసిందని నిజాం షుగర్స్ పునరుద్ధీకరణ కమిటీ మెంబర్, నియోజకవర్గ ఎంఎల్ఎ డా॥ మైనంపల్లి రోహిత్ పేర్కొన్నారు. 2002–2003 నుండి 2014–2015 వరకు మొత్తంగా 13 సీజన్స్ నడిపించిందని, బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2014లో లే ఆఫ్

రేషన్.. పరేషాన్..

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : కేంద్ర ప్రభుత్వం ప్రజాపంపిణీ ద్వారా ప్రజలకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించేందుకు ప్రజాపంపిణీ ద్వారా అందిస్తున్న రేషన్ బియ్యంలో క్వింటాళ్ల రేష న్ బియ్యానికి బలవర్ధకమైన ఒకకిలో ఫోర్టిఫైడ్ రైస్‌ను కలిపి ప్రజలకు అందిస్తుంది. ఇంతవరకు బాగానే ఉంది ఈ ఫోర్టిఫైడ్ రైస్‌పై ఇటు ప్రజల్లో అటు రేషన్ డీలర్లకు అవగాహన లేకపోవడంతో రేషన్ బియ్యంలో వచ్చే ఫోర్టిఫైడ్ రైస్‌తో ప్రజలు పరేషాన్ అవుతున్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఇటీవలే ప్ర జాపంపిణీ ద్వారా తీసుకున్న రేషన్ బియ్యంలో పలువురికి ఫోర్టిఫైడ్ రైస్ వచ్చాయి. దీంతో ఆ రైస్‌ను చూసి ప్లాస్టిక్ బియ్యం అని రేషన్ వినియోగదారులు ఆందోళన చెందినట్లు తెలిసింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజాపంపిణీ ద్వారా అందిస్తున్న రేషన్ బియ్యంలో ఈ బలవర్ధకమైన ఫోర్టిఫైడ్ రైస్‌పై రేషన్ డీలర్లకు అవగాహన సదస్సులు నిర్వహించి డీలర్ల ద్వారా రేషన్ బియ్యం తీసుకునే పేద ప్రజల అనుమానాలు నివృత్తి చేయాల్సిన అవసరం సంబంధిత ప్రజా పౌర సరఫరాల శాఖ అధికారులకు ఎంతైనా ఉంది.

ఉపాధిహామీ పనులు పరిశీలించిన ఎంపిడిఒ

ప్రజాపక్షం/పెంచికల్ పేట్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించాలనే ఉద్దేశంతో ప్రతి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనులు విస్తృతంగా చేపట్టాలని ఎంపిడిఒ పెద్దపుడి ఆల్బర్ట్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని చేద్వాయి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ కూలీలు ఉదయం పూట వచ్చి తమ కూలీ పనిని పూర్తిచేసుకుని ఎండ కాకముందే వెళ్లాలని సూచించారు. ఏమైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మాస్టర్ వెరిఫికేషన్, ఏ పనులు చేపట్టాలి వాటికి సంబంధించిన ఎస్టిమేషన్ కూడా త్వరగా పూర్తిచేయాలని కింది స్థాయి అధికారులకు సూచించారు. ప్రజలకు ఉపాధి హామీ పథకం పై అవగాహన కల్పించి ఎక్కువ మంది కూలీలు పనికి వచ్చే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒ గంగాసింగ్, పంచాయతీ కార్యదర్శి రాధా, ఫీల్డ్ అసిస్టెంట్ మాధవ్, కూలీలు పాల్గొన్నారు.

108లో గర్భిణి ప్రసూతి

ప్రజాపక్షం/ సిర్పూర్ యు/ జైనూర్ : కొమురంభీం జిల్లా సిర్పూర్ (యు) మండలంలోని మత్తురతాండకు చెందిన గర్భిణి ఎం.జ్యోతి 108 లో ప్రసూతించి ఆడ శిశువుకు జన్మనిచ్చింది. బుధవారం గర్భిణి మహిళ జ్యోతికి పురిటి నొప్పులు రావడంతో ఉట్నూర్ ఆసుపత్రికి 108 ద్వారా తరలిస్తుండగా మార్గమధ్యంలో 108 లోనే ప్రసూతి అయిందని ఈఎంటి ఆత్రం రామేశ్వరి, పైలెట్ ఆడ దయాకర్, ఈఆర్‌సి పి. సాయి కిరణ్ తెలిపారు. తల్లి శిశువు క్షేమంగా ఉన్నారని వారు పేర్కొన్నారు.

కోమటిరెడ్డిని కలిసిన తాజా మాజీసర్పంచ్

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: మండలంలోని తాజా మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్‌రెడ్డి బుధవారం ఆయన ని వాసంలో కలిశారు. కాంగ్రెస్ పార్టీ లో చేరబోతున్నట్లు మీడియాకు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలోకి అడుగు పెడుతున్నారని వెల్లడించారు. ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు.పెద్ద ఎత్తున కార్యకర్తలతో వెలుతున్నట్టు విశ్వసనీయ సమాచారం.

ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఫైర్ సేఫ్టీపై అవగాహన

ప్రజాపక్షం/ పెద్దపల్లి ప్రతినిధి: జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఫైర్ సేఫ్టీపై జిల్లా అగ్నిమాపక అధికారులు అవగాహన కల్పించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీదేవి, లీలావతి, శ్రీనివాస నర్సింగ్ హోం, రాజరాజేశ్వర, బాలాజీ, సాయి ఆదిత్య హస్పటల్స్‌లో డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫైర్ సర్వీస్ ఆదేశాల మేరకు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై ఆస్పత్రుల యాజమాన్యాలకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రమాదాలు జరుగకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ప్రతి ఆస్పత్రిలో అగ్నిమాపక సాధనాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ మెన్ ప్రవీణ్‌కుమార్, హోంగార్డ్ ఎండీ అజ్జులతో పాటు తదితరులు ఉన్నారు.

దొంగతనం కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

ప్రజాపక్షం /రామగిరి : రామగుండం కమిషన్ రేట్ పరిధిలో గల రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల లద్నాపూర్ ఒసిపి II వద్ద 05తేదీ రోజున రాత్రి సమయంలో జరిగిన రాగి వైరు దొంగతనం కేసులో బుధవారం పాస్తం తిరుపతి, మోటం అజయ్ ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు మంతిని సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. నాగేపల్లి ఎక్స్‌రోడ్ వద్ద రామగిరి ఎస్ఐ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం వాహనాల తనిఖీ నిర్వహిస్తుండ గా అనుమాదాస్పదంగా ఇద్దరు వ్యక్తులు బైకుపై ఒక సంచితో వెలుతున్న వారిని ఆపి తనిఖీ చేయగా ఒక సంచిలో సుమారు 24 కిలోల కాపర్ వైరు దొరికినది. వీరిని విచారించగా పస్తాం తిరుపతి,గ్రామం నవాబ్ పెట్, మోటం అజయ్‌లు కాగా వీరి దగ్గర దొరికిన రాగి వైరు విలువ దాదాపు 85 వేల రూపాయలు ఉంటుందన్నారు. అట్టి కాపర్ వైరు వీళ్ళు లద్నాపూర్ ఓసిపి2 వద్ద దొంగతనం చేసినట్లు తెలపగా వెంటనే వీరిద్దరిని అదుపులో కి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ కొరకు కోర్టుకు పంపినట్లు సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

ప్రజాపక్షం / ఆసిఫాబాద్ : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రోజ్ గార్డెన్స్‌లో పోలీస్, పరిపాలన శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓటరు అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానికసంస్థలు) దీపక్ తివారి, ఎస్‌పి సురేష్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, డిఎస్‌పి సదయ్య, తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండేలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగం చాలా ముఖ్యమని, రాజ్యాంగం పౌరులకు కల్పించిన విలువైన హక్కు ఓటు అని అన్నారు. ఎన్నికలలో వయసు అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకొని సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. ఎన్నికల కార్యచరణలో భాగంగా ఏప్రిల్ 18న గెజిట్ నోటిఫికేషన్ విడుదల, 25వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు, 26న నామినేషన్ల పరిశీలన, 29న నామినేషన్ల ఉపసంహరణ, మే13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ జరుగుతుందని, జూన్ 6వ తేదీన ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని, అప్పటి వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని తెలిపారు. జిల్లాలో 001సిర్పూర్‌లో 320 పోలింగ్ కేంద్రాలు, 005ఆసిఫాబాద్‌లో 356 పోలింగ్ కేంద్రాలు ఉండగా సహాయక పోలింగ్ కేంద్రాలతో మొత్తంగా 676 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్ సరఫరా, ర్యాంప్‌లతో పాటు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.

సమాజంలో మార్పు ఓటు హక్కు ద్వారా సాధ్యపడుతుందని, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఎన్నికల నిర్వహణ కొరకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఓటర్ హెల్ప్‌లైన్, ఆన్‌లైన్‌లో ఎన్నికల సంఘం వెబ్‌సైట్ల ద్వారా ఓటరు జాబితాలో వివరాలు సరి చూసుకోవచ్చని తెలిపారు. 18 సంల వయసు గల ప్రతి ఒక్కరూ ఈ నెల 15వ తేదీలోగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని, పోలింగ్ కేంద్రానికి రాలేని 85 సంవత్సరాల వయోవృద్ధులు, దివ్యాంగులకు హోం ఓటింగ్ సౌకర్యం కల్పించ డం జరుగుతుందని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకుని అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు వివిధ ప్రచార పద్ధతుల ద్వారా ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, పోలింగ్ రోజున ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే విధానాన్ని వివరించడం జరుగుతుందని తెలిపారు. ఓటు హక్కు వినియోగించుకున్న వారు తమ కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులను ఓటు వేసేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

ప్రజాపక్షం/ మంచిర్యాల ప్రతినిధి : జిల్లా లో రైస్ మిల్లులకు నిర్దేశించిన సిఎంఆర్ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని భారత ఆహార సంస్థ గోదామును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ గోపాల్‌లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిఎంఆర్ ప్రక్రియలో భాగంగా రా రైస్ మిల్లులు ప్రతి రోజు 1 ఎసి కె, బాయిల్డ్ రైస్ మిల్లులు 2 ఎసికె పూర్తి చే సేలా చర్యలు తీసుకొని లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మంచిర్యాలలో ఎఫ్ సిఐ గోదాము స్థలం కేటాయించకపోవడంతో బియ్యం దిగుమతిలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని రైస్ మిల్లర్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో కరీంనగర్ డివిజనల్ మేనేజర్‌తో మాట్లాడి వాగన్ మూమెంట్ త్వరితగతిన చేపట్టి జిల్లాలోని మిల్లర్లు సిఎంఆర్ బియ్యం దిగుమతి పెరిగే విధంగా ఎఫ్‌సిఐలో స్థలం కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని పౌర సరఫరా లశాఖ జిల్లా మేనేజర్‌ను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ ధాన్యాన్ని ట్యాగింగ్ కలిగిన రైస్ మిల్లులకు వాటి సామర్థ్యానికి అనుగుణంగా తరలించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేసే విధంగా అధికారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు హెల్ప్‌లైన్ ప్రారంభం

ప్రజాపక్షం/కొత్తపల్లి : నీటి ఎద్దడి నివారణకు కొత్తపల్లి మున్సిపాలిటీ హెల్ప్‌లైన్ నెంబర్ ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ , సిడిఎం ఆదేశాల మేరకు హెల్ప్‌డెస్క్‌లను ప్రారంభించినట్లు కొత్తపల్లి మున్సిపల్ కమిషనర్ తెలిపారు. అందులో భాగంగా పట్టణ పరిధిలో ఎక్కడ మంచినీటి సమస్య ఏర్పడినా హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్లు 967640727, 9989593973లకు ఫోన్ చేయాలని, మున్సిపల్ సిబ్బంది సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తారని తెలిపారు. ఈ సౌకర్యాన్ని కొత్తపల్లి పట్టణ ప్రజలు సద్వినియోగపరుచుకోగలరని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాలలో మున్సిపల్ పర్మిషన్ లేకుండా అక్రమ లే అవుట్స్, ఇంటి నిర్మాణం, అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టిఎస్‌బిపాస్ ఆన్‌లైన్‌లో నిర్మాణం అనుమతి కొరకు ధరఖాస్తు చేసుకుంటే నిర్ణీత సమయంలో పరిశీలన చేసి మున్సిపల్ కార్యాలయం నుంచి అనుమతి పొందవచ్చని సూచించారు. ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణం చేపడితే ఎంతటివారైనా ప్రభుత్వపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

క్వారీలు... లారీలకు ఆధారాలు చూపించాలి

కాంగ్రెస్ సర్కార్‌లోనే అక్రమంగా ఇసుక తరలింపు
వంద రోజుల కాంగ్రెస్ పాలనపై ప్రజలు ఆలోచన చేయాలే
ప్రెస్‌మీట్‌లో జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్

ప్రజాపక్షం/మంథని : గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నియోజకవర్గంలో నడిచిన ఇసుక క్వారీలు, లారీలన్నీ తనవేనని దుష్ప్రచారం చేసి నోళ్ల వాటికి ఆధారాలు చూపించాలని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. బుధవారం మంథనిలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్ల కాలంలో తాను ఎమ్మెల్యేగా, జెడ్పీటీసీగా ఉన్న సమయంలో తనపై కాంగ్రెస్ నాయకులు నిరాధారమైన ఆరోపణలు చేశారని, ఏ ఒక్కదానిని రుజువు చేయలేకపోయారని అన్నారు. అయితే ప్రజలు చైతన్యవంతులై తనపై చేసిన ఆరోపణలను నిరూపించాలని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత హైదరాబాద్‌కు మకాం మార్చకుండా స్థానికంగా ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించడంతో పాటు పేద ప్రజలకు తనవంతు సాయం , సేవలు అందించానని గుర్తుచేశారు. తాను పేద ప్రజలకు సేవలు,సాయం చేయడాన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు తనపై తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలకు దూరం చేశారన్నారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అవినీతి, అక్రమాలకు పాల్పడి కోట్లు సంపాదించానని బదనాం చేశారని, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉందని, ఈ సమయంలో మంథని ప్రాంతంలో పెద్ద ఎత్తున ఇసుక లారీలు పట్టుబడటం ఏంటని ఆయన ప్రశ్నించారు.ఆనాడు ఇసుక క్వారీల నుంచి ప్రభుత్వానికి ఆదాయం వచ్చేదని, కానీ ఇప్పుడు అక్రమ రవాణాతో కాంగ్రెస్ పాలకులు జేబులు నింపుకుంటున్నారని ఆయన ఆరోపించారు. తన క్వారీలు, లారీలు ఉన్నాయని చెప్పినోళ్లు ఒక్క లారీని, ఒక్క క్వారీని ఎందుకు చూపిస్తలేరో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రాజకీయంగా ఎదిగిన తన అడ్డు తొలగించుకోవాలని చూస్తున్నారని, ఈ క్రమంలో తనను ఖతం చేసే కుట్రలు కూడా జరిగాయని ఆయన వివరించారు. తనకు గన్‌మెన్‌లు లేకపోతే దాడులకు పాల్పడే అవకాశాలు ఉన్నాయని ఆయన వాపోయారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల పాలనను ప్రజలు అర్థం చే సుకోవాలని, కాంగ్రెస్ మంచి చేస్తుందని ఆశించి అధికారం ఇస్తే ఎలాంటి పాలన ఇస్తున్నారో ప్రజలు గమనించాలని ఆయన కోరారు. ఎన్నికల సమయంలో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అదికారంలోకి రావడం అలవాటుగా మారిందని, 2018. 2023లో ఇదే ఆనవాయితీ కొనసాగిందనే విషయాన్ని గుర్తించాలన్నారు. ఇప్పటికైనా తనపై చేసిన ఆరోపణలను రుజువు చేయలని, లారీలు, క్వారీల ఆధారాలతో నిరూపించాలని తన పక్షాన ప్రజలు డిమాండ్ చేయాలని ఆయన కోరారు. ఈ సమవేశంలో నాయకులు తగరం శంకర్‌లాల్, ఆరెపల్లి కుమార్, జక్కు రాకేష్, వేల్పుల గట్టయ్య, ఎరుకల రవితో పాటు తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ కాలువకు నీటిని విడుదల చేసిన జువ్వాడి

ప్రజాపక్షం/మెట్‌పల్లి : జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలో పాడిపంటలు పండించడానికి నీటిని అందించడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న కాలువ కాకతీయ కాలువ గత కొన్నిరోజులుగా అందులో నీళ్లు లేక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్‌రావు అధికారులతో మాట్లాడి బుధవారం కాకతీయ కెనాల్‌కి నీటిని విడుదల చేయించడం జరిగింది. దీనికి మెట్‌పల్లి రైతులు సంతోషం వ్యక్తం చేసి జువ్వాడి నర్సింగ్‌రావు, జువ్వాడి కృష్ణారావులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, రైతులు కొట్టల రవి, లోలప్ అంజయ్య, కందుల లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పుల్లూరి వెంకటేష్, నాగిని సురేష్, బొడ్ల ఆనంద్ రైతులు పాల్గొన్నారు

అర్హతగల ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

జిల్లా ఎస్‌పి సురేష్ కుమార్

ప్రజాపక్షం /ఆసిఫాబాద్ ప్రతినిధి : లోక్‌సభ ఎన్నికలలో పోలింగ్ రోజున అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎస్‌పి సురేష్ కుమార్ అన్నారు. బుధవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని రోజ్ గార్డెన్‌లో నిర్వహించిన పోలీసులు మీ కోసం ఆధ్వర్యంలో స్వీప్ ఆక్టివిటీస్‌లో భాగంగా చేపట్టిన యువతకు ఓటు పట్ల అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేతో పాటు జిల్లా ఎస్‌పి సురేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి సురేష్ కుమార్ మాట్లాడుతూ భారత పౌరులకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ఎంతో విలువైనదని, ఈ హక్కును సక్రమంగా వినియోగించుకుని అభివృద్ధికి పాటుపడే నాయకత్వాన్ని ఎన్నుకోవాలని అన్నారు. ఎన్నికలలో వయస్సు అర్హత, ఓటరు జాబితాలో పేరు గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని అన్నారు. బూత్ స్థాయి అధికారులు వారి పరిధిలో సిబ్బందితో కలిసి అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు వేసేలా ప్రోత్సహించాలని, ఓటు హక్కు కలిగిన వారు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవడంతో పాటు అర్హత గల వారి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు అందరు ఓటు హక్కు వేసేలా చైతన్యపరచాలని తెలిపారు. జిల్లాలో దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్లను ఓటు వేసేలా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో ఎలాంటి కుల, మత, వర్గ, ప్రాంతాల వివక్ష లేకుండా, ప్రలోభాలకు గురి కాకుండా పోలింగ్ రోజున నిస్పక్షపాతంగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లయితే టోల్ ఫ్రీ నం. 1950, సివిజిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో 100 శాతం ఓటింగ్ నమోదు అయ్యేలా ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమ తదనంతరం జిల్లా గర్ల్స్ హై స్కూల్ పోలింగ్ కేంద్రంలో కలెక్టర్ గారి ఆధ్వర్యంలో డెవలప్ చేసిన బిఎల్ఒ అప్‌ను ఎస్‌పి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, డిఎస్‌పి సదయ్య, సిఐలు, ఎస్ఐలు, జిల్లా అధికారులు,యువతీ, యువకులు, విద్యార్థిని, విద్యార్థులు, బూత్ స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన జిల్లా స్థాయి ప్రేరణ పోటీలు

ప్రజాపక్షం/ మంచిర్యాల : గుజరాత్‌లోని వాద్‌నగర్‌లో నిర్వహించబోయే 7 రోజుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా నుంచి ఒక బాలుడు ఒక బాలికను ఎంపిక చేసే నిమిత్తం నిర్వహించిన జిల్లా స్థాయి ప్రేరణ ఉత్సవ పోటీలు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో బుధవారం విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో జిల్లా నుంచి 95 పాఠశాలల నుండి 77 మంది బాలురు, 102 మంది బాలికలు పాల్గొన్నారు. వ్యాసరచన, చిత్రలేఖనము, డ్రాయింగ్, ఉపన్యాసము, నృత్యం, గానము మొదలైన అంశాలలో పోటీలు నిర్వహించడం జరిగింది. జిల్లాలోని గుర్తింపు పొందిన వివిధ యాజమాన్యాల పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఇందులో పాల్గొనడం జరిగింది. ఉదయం నిర్వహించిన మొదటి రౌండ్ పోటీల నుండి ఓవరాల్‌గా 15 మంది బాలికలు 15 మంది బాలురులను ఎంపిక చేయడం జరిగింది. వీరికి మధ్యాహ్న ప్రత్యక్ష ముఖాముఖి పద్ధతిలో ఇంటర్వ్యూ నిర్వహించి ఎంపికైన విద్యార్థుల జాబితాను పై అధికారులకు పంపడం జరిగింది. వీరి నుండి ప్రాధాన్యాలను అనుసరించి ఒక బాలుడు ఒక బాలికను ఎంపిక చేసి వీరిద్దరిని ఎస్కార్ట్ టీచర్ తో సహా త్వరలో గుజరాత్ లోని వాద్ నగర్ లో నిర్వహించబోయే రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమానికి పంపించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాలకు నోడల్ ఆఫీసర్‌గా మంచిర్యాల కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ జె. ప్రసాద్ వ్యవహరించారు. వీరికి సహాయంగా జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎస్కార్ టీచర్స్ విద్యార్థులు, స్థానిక పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఫూలే, అంబేద్కర్ మహనీయుల జయంతి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలి

తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోళ్ల వెంకటస్వామి

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోళ్ల వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాంతాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల, పట్టణ, గ్రామాల్లో బడుగు బలహీన వర్గాలైన ఎస్‌సి, ఎస్‌టి బిసి, మైనార్టీ కులాలకు చెందిన ప్రజల చీకటి జీవితాల్లో వెలుగులు నింపిన బహుజన మహనీయులు, మహాత్మా జ్యోతిరావు పూలే, ప్రపంచ మేధావి, భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత, బోధిసత్వ పరమపూజ్యా, డాక్టర్ బాబా సాహెబ్ బిఆర్ అంబేద్కర్‌లు అని అన్నారు. ఆ మహనీయుల జయంతి వేడుకలను ఈ నెల11న జ్యోతిరావుపూలే,14న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ల జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామాలలో ఘనంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోళ్ల వెంకటతస్వామి అన్నారు.బుధవారం రోజున నిర్మల్ జిల్లా కేంద్రంలోని టిఎన్‌జిఒస్ సంఘ భవనంలో దళిత బహుజన ప్రజా సంఘాల సమావేశము జరిపారు.తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోళ్ల వెంకటస్వామి దళిత బహుజన ప్రజాసంఘాల నాయకులు కలిసి ఆయన మాట్లాడుతూ మనకు స్వాతంత్ర్యం రాక ముందు ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని,అంటారానితనం, మూఢనమ్మకాలు,అస్పృశ్యతా, కులవ్యవస్థ, అణిచివేతలు, బాణిసత్వం,అవమానాలు,మూతికి ముంత,నడుముకు తాటాకు, చేతిలో గంట, కాళ్

పేదల హక్కుల కోసం పోరాటం చేసిన యోధుడు చంద్ర

ప్రజాపక్షం/అబ్దుల్లాపూర్‌మెట్ : పేద ప్రజల హక్కుల కోసం పోరాటం చేసిన గొప్ప యోధుడు చంద్ర రాజేశ్వర్‌రావు అని సిపిఐ రాష్ట్ర సమితి నాయకుడు అందోజు రవీంద్రచారి అన్నారు. బుధవారం పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని కూంట్లూర్ రావినారాయణరెడ్డి నగర్ కాలనీలోని సిపిఐ కార్యాలయంలో రాజేశ్వర్‌రావు వర్ధంతి నిర్వహించారు. రాజేశ్వర్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవీంద్రచారి మాట్లాడుతూ భూస్వామ్య కుటుంబంలో జన్మించినప్పటికీ సమసమాజ నిర్మాణం కోసం తన ఆస్తిని పేదలకు పంచిన గొప్ప నాయకుడు రాజేశ్వర్‌రావు అన్నారు. తెలంగాణ విముక్తి కోసం నిజాం పాలనకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ వ్యవస్థాపకులుగా పోరాడి జైలు జీవితం గడిపిన నాయకుడు రాజేశ్వర్‌రావు అన్నారు. నేటి సమాజానికి రాజేశ్వర్‌రావు పోరాటాలను తెలియజేయాలసిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ హరిసింగ్ నాయక్, వట్టి నవనీత, కాటి అరుణ, పుల్లయ్య, దేవమ్మ, శోభన్, వినోద్, యాదగిరి, రాజు, శివ, భాను, కవిత, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

నత్తనడకన ధాన్యం కొనుగోళ్లు

తక్కువ ధరకు వడ్లుకొనుగోలు చేస్తున్న దళారులపై చర్యలు : సిపిఐ డిమాండ్

ప్రజాపక్షం/తిమ్మాపూర్ : ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగుతోందని సిపిఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి అన్నారు. కొనుగోళ్లను వేగవంతం చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సిపిఐ నాయకులతో ఆయన సందర్శించారు. ఈ సంధర్భంగా తిరుపతి మాట్లాడుతూ వడ్ల కొనుగోలు నత్తడకన సాగడం వల్ల రైతులు పండించిన పంటను ఐకెపి కేంద్రాల్లో పోసి రోజుల తరబడి ఉండడం వల్ల వారికి ఖర్చులు పెరిగిపోతున్నాయని, దీని వల్ల రైతన్న తీవ్రంగా నష్టపోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు వరి ధాన్యం కొనుగోలు చేస్తే ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. అధికారులు రైస్‌మిల్ అలాట్‌మెంట్ ఇవ్వకపోవడంతో కాంటాలు మొదలు కాలేదన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో అధికారుల పర్యవేక్షణ లేక ఆలస్యమవుతోందని, కొనుగోలు కేంద్రంలో నీడ, మంచినీటి సౌకర్యం కరువయ్యిందన్నారు. పలు గ్రామాల్లో వడ్ల కొనుగోళ్లను దళారులు ఇష్టం వచ్చిన రేటును నిర్ణయించి కొంటున్నారని, ప్రభుత్వ మద్దతు ధరలు పెట్టడం లేదని, వీరిపై ప్రభుత్వం నిఘా పెంచి దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల ముందు వడ్లకు రూ.500లు బోనస్ ఇస్తామని చెప్పి నేటికీ అమలు జరగడం లేదన్నారు. గత పాలకులే రైతన్నను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఇచ్చిన మాట కట్టుబడి రైతన్నను ఆదుకోవాలని, లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి ముత్తఏళ్ల స్వామి, సహాయ కార్యదర్శి మేకల శ్రీనివాస్, నాయకులు ఐలయ్య, రవి, గట్టయ్య, తిరుపతి, కొమురయ్య, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

డంప్‌యార్డుతో ప్రజల ప్రాణాలతో మున్సిపల్ పాలకవర్గం చెలగాటం

సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ నగర శివారులోని బైపాస్ రోడ్డులో ఉన్న డంప్ యార్డులో నిత్యం మంటలు రావడంతో పరిసర ప్రాంతాల ప్రజలు పొగతో అనారోగ్యానికి గురవుతున్నారని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం స్థానికంగా వారు మాట్లాడుతూ డంప్ యార్డులో నిత్యం మంటలు అంటుకోవడంతో కోతిరాంపూర్, అలకాపురి కాలనీ, హౌజింగ్ బోర్డు, గణేష్ నగర్, హనుమాన్ నగర్, కట్టరాంపూర్, లక్ష్మీ నగర్ ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. గతంలో నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో రూ.15 కోట్లతో డంప్ యార్డు చెత్తను శుద్ధి చేయడం కోసం మిషనరీ తెచ్చినప్పటికీ మూడు నెలలకే మూలకు పడ్డదని ఆరోపించారు. పలుమార్లు డంపింగ్ యార్డులో అగ్గి అంటుకుని పొగలు రావడం జరుగుతోందని తెలిపారు. డంప్ యార్డులోని పొగతో నగర ప్రజలకు విష జ్వరాలు, ఇతర వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, దీనిని వెంటనే ఇక్కడి నుంచి తొలగించి వేరే ప్రాంతానికి తరలించాలని వారు డిమాండ్ చేశారు. పొగతో బైపాస్ రోడ్డు నుంచి వెళ్లే వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. పొగతో ప్రజలు అనారోగ్యానికి గురువుతున్న మున్సిపల్ మేయర్, కార్పోరేటర్లు మొద్దు నిద్రలో ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నా మున్సిపల్ అధికారులకు చలనం లేకపోవడం సిగ్గుచేటన్నారు. అధికారులు స్పందించి పొగను ఫైరింజన్‌లతో నిలిపివేయాలని, డంప్ యార్డును వేరే ప్రాంతానికి తరలించాలని అధికారులు, పాలకవర్గాన్ని వారు కోరారు

అమరుల ఆశయసాధనకు పాటుపడదాం

రజబ్ అలీ చిరస్మరణీయుడు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని

ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి : అమరుల ఆశయసాధనకు పాటుపడదామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. మాజీ ఎంఎల్ఎ రజబ్ అలీ వర్ధంతిని బుధవారం కొత్తగూడెంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించారు. రజబ్‌అలీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో తనకుంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పచుకున్న గొప్ప నాయకుడు, నిగర్వి రజబ్ అలీ అన్నారు. ఉన్నత కుటుంబంలో జన్మించి కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై ఆస్తిపాస్తులను వదిలి ప్రజాసేవలో నిలిచిన గొప్ప నాయకుడు అన్నారు. ఆరుసార్లు శాసనసభ ఎన్నికల్లో గెలిచిన గొప్ప రాజకీయ నాయకుడు రజబ్ అలీ అన్నారు. తన రాజకీయ జీవితంలో అనునిత్యం పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడిన మహోన్నత నాయకుడన్నారు. అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్న రజబ్‌అలీ రాజకీయ జీవితం నేటి తరం నాయకులకు ఆదర్శం అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, ఎఐటియుసి జిల్లాకార్యదర్శి గెద్దాడ నగేష్, భాష, గుత్తుల



శ్రీను,హరీష్, కరుణాకర్, రమేష్,కన్నయ్య, నారాయణ, గోపి, రాము, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు మహ్మద్ రజబ్ అలీ

ఖమ్మం : సుదీర్ఘ కాలం ఎంఎల్ఎగా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మహ్మద్ రజాబ్ అలీ చిరస్మరణీయుడని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడిగా, కమ్యూనిస్టు పార్టీ నాయకునిగా రజబ్ అలీ ప్రజల హృదిలో నిలిచిపోయారని ఆయన తెలిపారు. మహ్మద్ రజబ్ అలీ వర్ధంతి సందర్భంగా ఖమ్మం గిరిప్రసాద్ భవన్‌లో బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన రజబ్ అలీ తొలి నాళ్లలో ఉర్దూ తెలుగు అనువాదకుడిగా పనిచేశారన్నారు. తెలంగాణలో నాటి ప్రత్యేక పరిస్థితులను చూసి కమ్యూనిస్టు పార్టీలో చేరారన్నారు. ఖమ్మం జిల్లాలో జరిగిన ఆంధ్ర మహాసభ రైతాంగ ఉద్యమంలో, బండి పట్టాల ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. సాయుధ తెలంగాణ పోరాట కాలంలో మూడున్నర ఏళ్ల పాటు రజబ్ అలీ జైలు జీవితం గడిపారన్నారు. ఖమ్మం నియోజకవర్గం నుండి రెండుసార్లు, సుజాతనగర్ నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు శాసనసభకు ఎన్నికయ్యారన్నారు. చట్టసభలలో పేదల వాణి వినిపించి ప్రజల మనిషిగా పేరొందరన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పలు ప్రజా ఉద్యమాలకు రజబ్ అలీ నాయకత్వం వహించారని గణేశ్వరం, వినోభానగర్ తదితర చోట్ల చారిత్రిక భూ పోరాటాలకు నాయకత్వం వహించి వందలాది ఎకరాలను పేదలకు పంపిణీ చేశారన్నారు. గిరిజన సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదని గిరిజనులు ఆయనను ముద్దుగా లంబాడోళ్ల రాందాస్‌గా పిలుచుకునే వారని గుర్తు చేశారు. పాలకుల, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటమే రజబ్ అలీకి మనమిచ్చే సరైన నివాళి అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాబు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, సిహెచ్ సీతామహాలక్ష్మి, మేకల శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు గాదె లక్ష్మి నారాయణ, ఇటికాల రామకృష్ణ, యానాలి సాంబశివారెడ్డి, ఏనుగు గాంధీ, బోడా వీరన్న, ఎస్‌కె సైదా, నాయకులు మేకల రవి, జ్వాలా నర్సింహారావు, ఎస్‌కె చానా పాల్గొన్నారు.

ఆధునిక పరిజ్ఞానంతో పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు చర్యలు

కాలం చెల్లిన రియాక్టర్లు మార్చాలి కలెక్టర్ క్రాంతి వల్లూరి

ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి : పరిశ్రమలలో ప్రమాదాల నివారణకు ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరి అన్నారు. కాలం చెల్లిన రియాక్టర్లను మార్చాలని, ప్రమాదాలు జరగక ముందు అలారం వచ్చే ఏర్పాటు చేసుకోవాలన్నారు. రసాయనిక పరిశ్రమల భద్రతపై అధికారులు, పారిశ్రామికవేత్తలతో కలెక్టర్ క్రాంతి వల్లూరి బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ చాంబర్ పారిశ్రామిక భద్రత, స్టాండర్డ్ ఆపరేటీవ్ ప్రోసీజర్ పై జిల్లాలోని పారిశ్రామిక వేత్తలు, పరిశ్రమల శాఖ అధికారులు అగ్నిమాపకశాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశ్రమల ప్రతినిధులు తమ యూనిట్లలో అగ్ని ప్రమాదాలు, పేలుడులను నివారించడానికి ఏ రకమైన పద్ధతులను పాటిస్తున్నారు, వివరాలు అందించాలన్నారు. ఐదు సంవత్సరాలు నుండి ఇప్పటి వరకు ప్రమాదాలు జరిగిన రసాయన పరిశ్రమల జాబితాను సమర్పించాలని, అలాగే రియాక్టర్ల జీవిత కాలాన్ని ధ్రువీకరించే మూడవ పార్టీ తనిఖీ నివేదికలతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల తనిఖీ నివేదికలతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల తనిఖీ నివేదికలో సమర్పించాలని పరిశ్రమల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈనెల మూడోవారంలో అనుభవజ్ఞులైన వ్యక్తులతో పారిశ్రామిక భద్రత అండ్ స్టాండర్డ్ ఆపరేటీవ్ నోట్ గ్రా ప్రొసీజర్స్ ఎస్‌ఒపిపై సంగారెడ్డి జిలాలోని అన్ని రసాయన పరిశ్రమలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పరిశ్రమ శాఖ అధికారులు ఆదేశించారు. పారిశ్రామిక వేత్తలు, పరిశ్రమల శాఖతో సమన్వయం చేసుకొని పరిశ్రమలలో ప్రమాదాల నివారణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞనాన్ని ఏర్పరచుకోవాలన్నారు. ప్రతి కంపెనీ జిల్లా పరిశ్రమల శాఖ ఇన్స్పెక్టర్ ఆప్ ఫ్యాక్టరీ సొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలన్నారు. రియాక్టర్లు ఉన్న పరిశ్రమలు లాక్ బుక్ నిర్వహించాలన్నారు. ప్రతి కంపెనీలో సేఫ్టీ పరికరాలు అందుబాటులో ఉంచాలన్నారు. కెమికల్ ఫ్యాక్టరీలలో పనిచేసే సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రతి కంపెనీ కార్మికులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గత ఐదు సంవత్సరాలలో జిల్లాలోని ఏ పరిశ్రమలలో ప్రమాదాలు జరిగాయన్నారు. ఇక ముందు ప్రమాదాలు జరగకుండా ఈ రకమైన చర్యలు తీసుకున్నారు. ఇలాంటి పూర్తి వివరాలతో నివేదికను అందించాలని పరిశ్రమల శాఖ అదికారులకు కలెక్టర్ ఆదేశించారు. పరిశ్రమలలో భద్రత నియమాలు పాటించాలని పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇండస్ట్రియల్ జనరల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్, జిల్లా ఫైర్ అదికారి శ్రీనివాస్ ,పిసిబి అధికారి గీత. ఇండస్ట్రియల్ అధికారి కుమార్ పాఠక్, పలువురు అధికారులు ప్రతినిధులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించండి

చెరుపల్లి సీతారాములు

ప్రజాపక్షం/తుంగతుర్తి(జాజిరెడ్డిగూడెం): పార్లమెంట్ ఎన్నికల్లో దేశ ప్రజలు మతోన్మాద బిజెపిని ఓడించి ప్రజల పక్షాన పోరాడే సిపిఐ(ఎం) అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, శాసన మండలి మాజీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. బుధవారం మండల పరిధిలోని అర్వపల్లిలోని శ్రీరాం ఫంక్షన్ హాల్‌లో భువనగిరి సిపిఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని తుంగతర్తి నియోజవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రైవేట్ పరం చేస్తూ, ప్రజలపై భారాలు మోపుతున్నారని అన్నారు. దేశ సమైక్యత సమగ్రతను దెబ్బతీస్తూ భారత రాజ్యాంగానికి తూట్లు పోడుస్తూ మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నింసుందని చెప్పారు. దేశ వ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలు ఉంటే దేశ ఐక్యత పెరుగుతుందని, ఈ ఐక్యతను దెబ్బతీయడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ప్రభుత్వ రంగాన్ని కాపాడాలంటే బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. పది సంవత్సరాల బిజెపి పాలనలో దళిత, గిరిజన మహిళలపై అత్యాచారాలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో నిత్యసవర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు ఏకమైన బిజెపిని ఓడించి సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని కోరారు. సాగు, తాగునీరు, వైద్యం, విద్య, ఉపాధి, మూసీ జలాల కాలుష్య నివారణకు సిపిఎం పార్టీ ఎన్నో ఉద్యమాలను నిర్వహించిందని గుర్తు చేశారు. అనంతరం సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ మాట్లాడుతూ నియోజకవర్గ సమస్యలపై సమగ్ర అవగాహన కలిగిన తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపెల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వర్ రావు, చెరుకు ఏకలక్ష్మి, ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు కోట రమేష్, జగదీష్, పిట్టల రవి, భూపతి వెంకటేశ్వర్లు, సోమన్న, మధు, వజ్జె శ్రీనివాస్, పులుసు సత్యం, కందాల శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

నర్సరీ, ఎవెన్యూ ప్లాంటేషన్‌లలో మొక్కలు ఎండిపోవొద్దు : కలెక్టర్

ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః నర్సరీ, ఎవెన్యూ ప్లాంటేషన్‌లలో మొక్కలు ఎండిపోకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో డిఆర్‌డిఏ పిడి శ్రీనివాస్‌కుమార్, ఏపిడి వెంకటనారాయణలతో కలిసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఏపిఓ, ఈసిలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మొక్కలు నాటేందుకు నర్సరీలలలో మొక్కల పెంపకం పెద్దయెత్తున చేపట్టాలని తెలిపారు. వేసవి ఉష్ణోగ్రతల వలన నర్సరీల్లో మొక్కలు చనిపోయే ప్రమాదం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని నర్సరీలలో జామ, అల్లనేరేడు, అలోవేరా వంటి మొక్కలను పెంచాలని అన్నారు. మొక్కలు పెంపకం పని ప్రదేశాలలో కార్మికులకు త్రాగునీరు, నీడ టెంట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఉపాధిహామీ పథకంలో అన్ని మండలాల్లో ఎక్కువ పనిదినాలు కల్పించే విధంగా చూడాలన్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా జరిగిన పనులకు లేబర్ పేమెంట్, మెటీరియల్ పేమెంట్ వారంలోగా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని బృహత్ పల్లె ప్రకృతి వనాలలో మొక్కలు చనిపోతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలోని ఏపిఓలు, ఈసిలు పాల్గొన్నారు.

ప్రచురణకర్తల పేర్లు తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి)

ఇసి సూచించింది. చీఫ్‌ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్, జ్ఞానేష్‌కుమార్, సుఖ్‌బీర్‌సింగ్‌సంధు ఆదేశాల మేరకు ఈనిర్ణయం తీసుకున్నట్లు అనూజ్‌చండక్ తెలిపారు. ప్రజాప్రతినిధ్య చట్టం 1951 ప్రకారం ఎన్నికల ప్రచారంతో సంబంధం ఉన్న కరపత్రాలు, పోస్టర్లు, ఫ్లకార్డులు, బ్యానర్లపై ప్రచురణకర్త పేరు లేకుండా ముద్రించడానికి వీలులేదన్నారు. అధికారంలో ఉన్న రాజకీయపార్టీలు ప్రభుత్వఖర్చుతో రాజకీయ ప్రకటనలు ఇవ్వరాదని తెలిపారు. ప్రతి రాజకీయ పార్టీ తమ ప్రకటనలను ముందుగానే సర్టిఫికిషేన్ చేయించుకోవాలని ఎన్నికలసంఘం అధికారులు సూచించారు.

చరిత్రను ఎప్పుడూ మార్చలేరు

(మొదటి పేజీ తరువాయి)

పోరాటం సాగుతుందన్నారు. దేశాన్ని ఎప్పుడూ ఐక్యంగా ఉంచాలని కోరుకునే కాంగ్రెస్ ఒకవైపు కాగా, దేశాన్ని ఎప్పుడు విడగొడుదామని ప్రయత్నించే శక్తులు మరోవైపు ఉన్నాయని రాహుల్ బుధవారం హిందీలో పోస్టు చేశారు. దేశాన్ని విభజించాలనుకునే శక్తులతో చేతులు కలిపి వారిని బలపరిచిన వారెవరో, దేశ సమైక్యత, స్వాతంత్ర్యం కోసం ఎవరు పోరాడారో చరిత్రే నిదర్శనమన్నారు. 'క్విట్ ఇండియా ఉద్యమం' సమయంలో బ్రిటిష్ వారికి ఎవరు అండగా నిలిచారు? భారతదేశ జైళ్లు కాంగ్రెస్ నాయకులతో నిండిపోయినప్పుడు, దేశాన్ని విభజించే శక్తులతో రాష్ట్రాలలో ప్రభుత్వాన్ని ఎవరు నడుపుతున్నారు? అని నిలదీశారు. రాజకీయ వేదికల నుంచి అబద్ధాలు చెప్పడం ద్వారా చరిత్ర మారదని ఆయన అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో 'ముస్లిం లీగ్ ముద్ర' ఉందని ప్రధాని నరేంద్ర మోడీ పదే పదే దాడులు చేస్తున్న నేపథ్యంలో గాంధీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో 180 సీట్ల మార్కును దాటేందుకు కూడా బిజెపి కష్టపడుతుందన్న భయంతో ప్రధాని క్లిచ్‌డ్ హిందూముస్లిం లిపిని ఆశ్రయిస్తున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. 1940ల ప్రారంభంలో బెంగాల్‌లో ముస్లిం లీగ్‌తో కలిసి ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వంలో జన్ సంఘ వ్యవస్థాపకుడు, అప్పటి హిందూ మహాసభ అధ్యక్షుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ స్వయంగా భాగమయ్యారని బిజెపిపై కాంగ్రెస్ దుమ్మెత్తి పోసింది.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad - 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com

రంజాన్ శుభాకాంక్షలు : కలెక్టర్ శశాంక

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మండుటెండల్లోనూ ఎంతో నియమ నిష్ఠలతో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు నిర్వర్తించడం గొప్ప విషయ మని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలతో జీవించాలని, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.నెల రోజుల పాటు ప్రత్యేక ప్రార్థనలు,ఉపవాస దీక్షలు,దాన ధర్మాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో నిమగ్నమైన ముస్లిం సోదరులు,అదే స్ఫూర్తితో గురువారం నాటి ఈద్ఉల్ఫితర్ నమాజ్ ను కూడా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక సూచించారు.

బోరు బావులను సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు

ప్రజాపక్షం/ నార్సింగి: గండిపేట మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో తహసీల్దార్ వెంకటరెడ్డి ఆదేశాలతో రెవెన్యూ ఇన్స్పెక్టర్ భూగర్భ జలాలను తరలిస్తున్న 18 బోరు బావులను బుధవారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ బీడు భూములలో ఉన్న బోరు బావుల నుంచి ట్యాంకర్ల ద్వారా అక్రమంగా నీటిని తరలిస్తున్నారన్నారు. రోజుకు వందల ట్యాంకర్లను అవసరాన్ని మించి నీరు తరలిస్తుంటే భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉండే ప్రజలు వాపోతున్నారు. ఇంటిలో ఉండే బోర్లు ఎండిపోతున్నాయని ఖానాపూర్‌లో భయాందోళనకు గుర వుతున్నామని అధికారులకు తెలిపారు. స్పందించిన అధికారులు గండిపేట్ మండలంలో 18 బోరుబా వులను, విద్యుత్ కలెక్షలను సీజ్ చేశామన్నారు. ఎవరైనా అక్రమంగా నీరు తరలించినట్లయితే చట్టపర మైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

101 చలివేంద్రాలు ఏర్పాటు చేసిన జలమండలి

ప్రజాపక్షం/హైదరాబాద్ : వేసవి తాపం వల్ల ఏర్పడే ప్రజల దాహార్తిని తీర్చేందుకు జలమండలి సిద్ధమైంది. వివిధ అవసరాల కోసం బయటకి వచ్చే సామాన్య ప్రజలు, ప్రయాణికులు, పాదచారుల దాహార్తిని తీర్చేం దుకు నగరంలో ప్రధాన ఆస్పత్రులు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రైతు బజార్లు, మార్కెట్లు, ప్రధాన కూడళ్లు తదితర ప్రాంతాల్లో తాగునీరు సర ఫరా చేయనుంది. ఇందు కోసం ఆయా ప్రాంతాల్లో చలివేంద్ర కేంద్రాల్ని ఏర్పాటు చేస్తోంది. ఓఆర్ఆర్ పరిధిలో 70, జిహెచ్ఎంసి పరిధిలో 31, మొత్తం 101 కేంద్రాల్ని ఏర్పాటు చేస్తోంది. వీటిలో ఇప్పటికే నాలుగు కేంద్రాలు ప్రారంభమై అందుబాటులోకి వచ్చాయి. రంజాన్ నేపథ్యంలో మక్కా మసీదు దగ్గర వాటర్ క్యాంపులు ఏర్పాటు చేయనుంది. వాటర్ బాటిల్స్, ప్యాకెట్ల ద్వారా నీరు అందజేస్తారు. మసీదులున్న ఇతర ప్రాం తాల్లో జలమండలి ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా చేయనుంది. చలి వేంద్రాల ఏర్పాటుతో తాగునీటితో పాటు మురుగు నీటి నిర్వహణ కూడా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటోంది. సీవరేజీ ఓవర్ఫ్లో కాకుండా ఉండేం దుకు జెట్టింగ్ మిషన్ ద్వారా మ్యాన్ హోళ్లను శుభ్రం చేయనున్నారు.

మాదిగలకు న్యాయం : మోత్కుపల్లి

ప్రజాపక్షం/హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల్లో మాదిగలకు టికెట్ కేటా యించే అంశాన్ని కాంగ్రెస్ పునరాలోచన చేయాలని కాంగ్రెస్ నేత మోత్కు పల్లి నర్సింహులు అధిష్ఠానాన్ని కోరారు. తనకు ఎంఎల్ఏ పదవి రాకపో యినా ఏనాడూ బాధపడలేదన్నారు. రాష్ట్రంలో మాదిగలను పక్కన పెట్టే పాపాన్ని ఎవరు మూటగట్టుకోవాలని అనుకుంటున్నారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ సీట్ల కేటాయింపు నిర్ణయాలు మాదిగ జాతికి చాలా అవమానంగా భావిస్తున్నామని ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కెసిఆర్ మాదిగలను మోసం చేసి కూడా నాగర్‌కర్నూల్ స్థానాన్ని మాదిగలకు కేటాయించారని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండాలని, రేవంత్‌రెడ్డికి ఒక అన్నగా తోడుండాలని తాను కోరుకునే వ్యక్తిని అని అన్నారు. మాదిగలకు న్యాయం చేసి, కాంగ్రెస్ పార్టీని రక్షిం చుకుందామని మోత్కుపల్లి కోరారు.

లీక్‌లతో పబ్బం గడుపుతున్నారు

బిఆర్ఎస్ మాజీ ఎంఎల్ఎ బాల్కసుమన్

ప్రజాపక్షం/హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏం జరుగుందో సిఎం రేవంత్ రెడ్డి మీడియాకు స్వయంగా చెప్పొచ్చు కదా?, అలా చెప్పకుండా ప్రతి రోజూ ఏదో ఒక లీక్‌తో పబ్బం గడుపుతున్నారని బిఆర్ఎస్ మాజీ ఎంఎల్ఎ బాల్కసుమన్ అన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులు దమ్మీ అభ్య ర్థులన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వత ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని,తాము ఇచ్చిన ఉద్యోగా లను వాళ్లు ఏదో ఇచ్చినట్లుగా డబ్బా కొట్టుకున్నారని మండిపడ్డారు. పచ్చి అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో ప్రజా పాలన కాదని, నయా వంచన పాలన సాగుతోందని ఆరోపించారు .

అమీర్‌పేట్ మెట్రో స్టేషన్‌లో కితాబ్ లవర్స్ బుక్‌ఫెయిర్

ప్రజాపక్షం/హైదరాబాద్ : పుస్తక ప్రియులకు శుభవార్త హైదరాబాద్‌లోని సాహిత్య ప్రియులకు ఒక చక్కని అనుభూతిని అందించేందుకు కితాబ్ లవర్స్ బుక్ ఫెయిర్‌తో ఎల్‌అండ్ టి మెట్రో రైల్ (హైదరాబాద్) లిమిటెడ్ (ఎల్ అండ్ టి ఎంఆర్‌హెచ్ఎల్) చేతులు కలిపింది. దీనితో 2024 ఏప్రిల్ 10 నుంచి 14 వరకు అమీర్‌పేట్ మెట్రో స్టేషన్ కాన్కోర్స్ లెవెల్ పుస్తక ప్రియుల కోసం స్వర్గధామంగా మారనుంది. సాహిత్యానికి సంబంధించి వివిధ విభాగాల్లో ప్రాచుర్యం పొందిన కొత్త, పాత పుస్తకాలు అందుబా టులో ఉండనున్నాయి. అన్ని వయస్సుల వారిని ఆకట్టుకునే విధంగా ఈ కార్యక్రమం రూపొందింది. హైదరాబాద్ మెట్రో రైలు ప్రయాణికులు కొత్త కథలను కనుగొనేందుకు, తమ పరిజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ఇది చక్కని వేదికగా మారుతుందని ఎల్ అండ్ టి ఎంఆర్‌హెచ్ఎల్ కెవిబి రెడ్డి తెలిపారు. ఈనెల 10వ తేదీ నుండి 14 వరకు ఉదయం 10గంటల నుంచి రాత్రి 10గంటల వరకు అమీర్‌పేట్ స్టేషన్‌లో నిర్వహించనున్నారు.

సరస్వతి మృతికి సంతాపం

ప్రజాపక్షం/హైదరాబాద్: అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి తల్లి బత్తుల సరస్వతి బుధవారం రాత్రి గుండెపోటుతో హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. సరస్వతి మృతికి అసోసియేషన్ రాష్ట్ర సమితి సంతాపం తెలిపింది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపింది. సరస్వతి మృతికి అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారు ప్రేమ్‌పావని, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు సమ్మయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నరాటి ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నండూరి కరుణకుమారి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ సిహెచ్ సీతామహాలక్ష్మి తదితరులు సంతాపం తెలిపారు.

రాజీవ్‌రతన్‌కు మంత్రి శ్రీధర్‌బాబు నివాళి

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరు మాక్ ప్రాజెక్ట్ లో సీని యర్ ఐపీఎస్ అధికారి, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ జనరల్ రాజీవ్ రతన్ మంగళవారం తీవ్ర గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర డిజిపి రవి గుప్తా,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక,రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి లు రాజీవ్ రతన్ పార్థివ దేహానికి పుష్ప గుచ్చాలు ఉంచి బుధవారం ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పార్థివ దేహాని జూబ్లీహిల్స్ మహాప్రస్తానమునకు తరలించారు.

ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధం

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి: ఓటును మించిన ఆయుధం లేదని, ప్రతి ఓటరు తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. ఓటుహక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా బుధ వారం జిహెచ్ఎంసి శేర్లింగంపల్లి జోన్ పరిధిలోని కొండాపూర్ బొటానికల్ గార్డెన్స్ నుండి హైటెక్స్ రోడ్ మెటల్ చార్మినార్ వరకు "ఐ ఓట్ ఫర్ షూర్" అనే నినాదంతో నిర్వహించిన 2కె రన్ లో జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకలతో కలిసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధి కారి వికాస్‌రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 2 కె రన్ లో వివిధ వర్గాల వారుస్వచ్ఛందంగా పాల్గొని ప్రజాస్వామ్య పరిణతి చాటారు. అధికారులు, ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్, ట్రాన్స్‌జెండర్లు, యువత, దివ్యాంగులు, వాకర్స్ అసోసియేషన్స్, సైకిలిస్ట్ అసోసియేషన్స్, పోలీసులు, విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున రన్‌లో భాగస్వాములయ్యారు. కొండాపూర్ బొటా నికల్ గార్డెన్స్ నుండి ప్రారంభమైన 2కె రన్ ను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధి కారి వికాస్ రాజ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో అతి కీలకమైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, స్వేచ్ఛయు తంగా నైతిక ఓటింగ్ చేయాలని సూచించారు. పద్దెనిమిది ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని, కొత్త ఓటర్ల నమోదు కోసం ఎన్నికల సంఘం కల్పిస్తున్న అవకాశాన్ని యువత వినియోగించుకోవాలని కోరారు. ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గ కుండా ఓటును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉందని, ఎన్నికల ప్రవర్తనా నియ మావళి ఉల్లంఘనలపై క్షేత్రపరిధి పరిశీలనతో చర్యలు తీసుకుంటున్నా మని తెలిపారు. బాధ్యతగల పౌరులుగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘ నలపై ఫిర్యాదు చేయాలని,"సి"విజిల్ యాప్ ను మొబైల్ ఫోన్లో డౌన్లోడ్ చేసు కుని, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు సంబంధించి ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదు అందిన వంద నిమిషాల లోపు విచారణ చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందనిన్నారు. హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ బుల్లెట్ కన్నా బ్యాలెట్ పవర్ గొప్పదని, మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందన్నారు. హైదరాబాద్ నగరం అన్నింటా ముందున్నా, ఓటింగ్ శాతంలో 50 శాతం మించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ ప్రాంతమైనప్పటికీ, అంద రూ చదువుకున్న వాళ్ళు ఉన్నప్పటికీ, ఓటు వేయడంలో నిరాసక్తత చూపుతు న్నారన్నారు. ఓటరు జాబితాలో తమ పేరు ఉన్నది,లేనిది చెక్ చేసుకోవా లని, లేనట్లయితే ఈనెల 15 లోగా ఫారం 6 లో దరఖాస్తు చేసుకుని ఓటు హక్కు పొందాలన్నారు. ఓటు హక్కు ఉన్న అందరూ నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటు వేయాలన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ శేరిలిం గంపల్లి పెద్ద నియోజక వర్గమని, ఏడు లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారని, ఆదాయం, చదువులో మాత్రమే కాదు,సామాజిక బాధ్యతలో కూడా ముందున్నామని నిరూపించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామన్నారు. ఓటర్ హెల్ప్ లైన్ యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలని, ఓటర్ సర్వీస్ పోర్టల్ లో ఓటర్లు తమ వివరాలను చెక్ చేసు కోవాలని సూచించారు. అనంతరం అందరితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. 2 కె రన్‌లో టాప్‌గా వచ్చిన 5 గురికి మెమొంటోలు అందజేసారు. కార్యక్ర మంలో రంగారెడ్డి అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్, శేరి లింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ శబరీష్, ఎసిపి, వివిధ అధికారులు పాల్గొన్నారు.

వందశాతం ఓటు నమోదుకు కృషి

జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

ప్రజాపక్షం/హైదరాబాద్ : జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలలో పోలింగ్ శాతం పెంచడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. వందశాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేలా చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. బుద్ధ భవన్‌లోని సమావేశ మందిరంలో బుధవారం ఏ.ఆర్.ఓలు, ఎన్నికలు విభాగం అధికారులు, స్వీప్ నోడల్ అధికారులతో ఓటింగ్ శాతం పెరుగు దల, స్వీప్ కార్యక్రమాల కార్యాచరణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నిక లలో 50 శాతం కన్నా తక్కువ పోలింగ్ జరిగిన పోలింగ్ బూత్‌లపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రానున్న 25 రోజుల పాటు స్వీప్ కార్యక్రమాలు విస్తృతం చేయాలన్నారు. అందుకు అవ సరమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, రోజువారీగా వివిధ వర్గాల ప్రజ లతో పలు రకాల కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. బి.ఎల్.ఓలు, బిఎ ల్ఓ సూపర్‌వైజర్లు, సెక్టోరల్ అధికారులు ఇంటింటికి తిరిగి, ప్రతి ఓటరును ఓటు వేసేలా చైతన్య పరచాలన్నారు. ఎన్‌హెచ్‌జిల సహకారంతో ఇంటిం టికి తిరిగి ఓటర్ కార్డు చూసి, ఓటు ఎక్కడ ఉంది, ఓటరు జాబితాలో పేరు ఉన్నది లేనిది చెక్ చేయాలన్నారు. సమావేశంలో హైదరాబాద్ కలెక్టర్, రిట ర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్, సికింద్రాబాద్ ఆర్ఓ హేమంత్ కేశవ్ పాటిల్, ఎన్నికల అదనపు కమిషనర్ అలివేలు మంగతా యారు, అదనపు కమిషనర్ చంద్రకాంత్‌రెడ్డి, జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే, స్వీప్ నోడల్ అధికారి అరుణకుమారి, సికింద్రాబాద్ అసెంబ్లీ కంటోన్మెంట్ ఏ.ఈ.ఆర్ఓ ఆకాష్, ఏఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కార్మికుల సమస్యలు పరిష్కరించండి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనునాయక్

ప్రజాపక్షం/షాద్‌నగర్: జాతీయ ఉపాధి హామీ కూలీల సమ స్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ఉపా ధ్యక్షుడు శ్రీనునాయక్ డిమాండ్ చేశారు. బుధవారం ఫరూక్‌న గర్ మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటిస్తున్న షాద్‌నగర్‌చే వెళ్ల అడిషనల్ ప్రాజెక్టు అధికారి చరణ్ గౌతమ్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనునా యక్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ కూలీల డబ్బులు సకాలంలో చెల్లించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. 9వారాలుగా కూలీలకు డబ్బులు రావడం లేదని, కనీసం పని దినాలను 100నుండి 200లకు పెంచేం దుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి కూలీకి కనీస వేతనం 800 ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేయాల్సిన అవ సరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలకు మౌళిక సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని మంచినీటి సౌకర్యం, మెడికల్ కిట్టు, వడదెబ్బ నుండి ఆరో గ్యాన్ని కాపాడుకునేందుకు టెంటు,ఓఆర్ఎస్ ప్యాకెట్లను సమ కూర్చేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. వారం వారం కూలీ డబ్బులు చెల్లించేందుకు విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. లేనిచో ఆందోళన కార్యక్రమా లను నిర్వహించనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు లింగం, దీప్లా, రవి, వెంకటేష్, నాణ్య నాయక్, తులసిలు పాల్గొన్నారు.

ముస్లింలకు నిత్యావసరాల వస్తువులు అందజేత

ప్రజాపక్షం/కొత్తూరు: ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల కట్టుబడి ఉందని మామిడిపల్లి కాంగ్రెస్ గ్రామ కమిటి అధ్యక్షుడు జి.నవీన్‌కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం నంది గామ మండలం ఉమ్మడి మామిడిపల్లి గ్రామంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం లకు తోఫాను అందజేశారు. ఈ సందర్భంగా నవీ న్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చిం దని వివరించారు. అన్ని వర్గాల ప్రజలకు సము చిత స్థానం కల్పించడమే కాంగ్రెస్ లక్ష్యమని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని పేర్కొ న్నారు. ఏప్రభుత్వంలో చేపట్టిని అభివృద్ధి, సంక్షే మ పథకాలను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, షాద్‌నగర్ ఎంఎల్ఎ వీర్లపల్లి శంకర్ సార ధ్యంలో చేపట్టడం జరుగుతుందని గుర్తు చేశారు. ముస్లింలకు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించు కొని ఎలా తోఫా ఇస్తున్నారో అదే విధంగా హిందూవులకు దసరాకు, క్రైస్తవులకు క్రిస్మస్‌కు బట్టల పంపిణి కార్యక్రమాలను చేపట్టడం జరుగు తుందని తెలిపారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరీ కారణంగా అనేక మంది ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రస్తుతం అలా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సతీష్, బాల్‌రెడ్డి, శ్రీనివాస్, మొయిన్, వెంకట్‌రెడ్డి, చింటు, రమేష్, జనార్ధన్‌రెడ్డి, కటిగపోగు శ్రీని వాస్, గౌస్‌లు పాల్గొన్నారు.

కూలీ డబ్బులు చెల్లించాలి : జంగయ్య

ప్రజాపక్షం/రంగారెడ్డి: మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకంలో పని చేస్తున్నటువంటి కూలీల కూలీ డబ్బులు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికె ఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య డిమాండ్ చేశారు. కందుకూరు మండల పరిధిలోని చిప్పలపల్లి గ్రామంలో మాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి పనులు ఆరు వారాలుగా జరు గుతూ ఉన్న పని ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కోరిన సమ స్యలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు, మహేశ్వరం మండల కార్యదర్శి పల్నాటి యాదయ్య,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రామచంద్రయ్య, అంజమ్మ, కమల, మంగమ్మ, యాదమ్మ, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయానికి కృషి : మధుయాష్కి

ప్రజాపక్షం/వనస్థలిపురం : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునిత మహేందర్‌రెడ్డి గెలుపు దిశగా పార్టీ నాయ కులు, కార్యకర్తలు పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, ఎల్‌బి నగర్ ఇంచార్జ్ మధుయాష్కి గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం వనస్థలిపురంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎల్‌బి నగర్ నియోజకవర్గంలోని 10 డివిజన్ అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం పట్నం మహేందర్‌రెడ్డి కుమారుడు రినీష్‌రెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మధుయాష్కిగౌడ్ మాట్లాడుతూ డివిజన్లో వారీగా ఎన్నికల ప్రచారం చేపట్టాల్సిన తఅరుపై సమీక్షించారు. ఆయా డివిజన్ల వారిగా కార్య కర్తల సమావేశంతో పాటు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించుకోవాలని డివిజన్ అధ్యక్షులకు సూచించారు. ఈ నెల 16 నుంచి ఎల్‌బి నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునిత మహేందర్‌రెడ్డి నియోజకవర్గం అంతట ఎన్నికల ప్రచారంతో పాటు ఎన్నికల ప్రణాళికలు రూపొంది తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. క్షేత్ర స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం తీసుకెళ్లాలని, అన్ని వర్గాల ప్రజలకు కలుసుకుని, పార్టీ మేని ఫెస్టోని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడు తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఎన్నికల ప్రచారానికి దాదాపుగా ఇంకా నెల రోజుల సమయమే ఉండటంతో పార్టీ అభ్యర్థిని గెలిపిం చడమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని ఆయన సూచిం చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎల్‌బి నగర్ మహిళ అధ్యక్షురాలు స్వర్ణ మాధవి, డివిజన్ అధ్యక్షులు మకుటం సదాశివుడు, కుట్ల నర్సింహ యాదవ్, లింగాల కిషోర్ గౌడ్, వేణుగోపాల్ యాదవ్, గజ్జి శ్రీనివాస్ యాదవ్, శ్రీపాల్ రెడ్డి, సురేందర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, బుద్ధ సత్యనారాయణ, మంజులా రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి ఫూలె ఆశయసాధనకు కృషి

ప్రజాపక్షం/షాబాద్ :సావిత్రిబాయి ఫూలె ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సావిత్రిబాయి ఫూలె అవార్డు గ్రహిత, అంబేద్కర్ అవార్డు గ్రహిత కడమంచి మాణ్యేమ్మ నారాయణదాస్‌లు పేర్కొన్నారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని మాడల్ ఆదర్శ పాఠశాల అవర ణలో సావిత్రిబాయి ఫూలె విగ్రహాని పాఠశాల ప్రిన్సిపాల్ డా, లావూరి వాచ్య, కడమంచి జంగయ్య, తెలుగు కృష్ణ, శ్రీనివాస్, దీపిక, రబీయ బేగంలతో కలిసి అవిష్కరించారు. విద్యార్థులకు ఆట పాటల ద్వారా కళకారులు కడమంచి శ్రీనివాస్, రమేష్, దప్పు వెంకటేష్, తూర్పాటి శివయ్య, జైరాంలు సావిత్రిబాయి ఫూలె చరిత్రను ప్రదర్శించారు. తల్లితండ్రుల సేవలను గురించి విద్యార్థుల ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు విని మంచి మార్కులు సాధిస్తే అన్ని రంగాల్లో రాణిస్తారని చెప్పారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రాఘవేందర్, జైపాల్, సంగీత, మంగమ్మ, యాదయ్య, బాస్కర్, పాండు, చిన్న రఘురాం, మహేందర్, చంద్రయ్య పాల్గొన్నారు.

నాగార్జున స్కూల్‌లో కాన్వొకేషన్ డే

ప్రజాపక్షం/వనస్థలిపురం: వనస్థలిపురంలోని నాగార్జున మాంటెస్సోరి, ఐఐటీ ఒలింపియాడ్ స్కూల్‌లో బుధవారం కాన్వొకేషన్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున విద్యా సంస్థల చైర్మన్ విఠల్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మా పాఠశాలల్లో చిన్నారుల పట్ల మక్కువ పెంచ డానికి మా పాఠశాలలో ప్లేవే పద్ధతిలో బోధన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కాన్వకేషన్ డే సందర్భంగా చిన్నారులు నల్లగౌనులతో పాఠశా లకు రావ

తాగునీటికి ఇబ్బందులు రానివ్వం

గోపాల్ దిన్నె రిజర్వాయర్‌ను పరిశీలించిన మంత్రి జూపల్లి

ప్రజాపక్షం/వీపనగండ్ల : బిఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యం వల్ల ఉమ్మడి పాలమూరు జిల్లాలో తాగునీటికి కష్టాలు పడాల్సి వస్తుందని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక, సాంస్కృతి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. చిన్నంబావి, వీపనగండ్ల, పాన్‌గల్ మండలాలకు తాగునీటిని అందించే గోపాల్‌దిన్నె రిజర్వాయర్‌ను మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. రిజర్వాయర్ నుంచి సాగు, తాగునీటి అవసరాల కోసం నీటిని వినియోగిస్తుండగా వర్షాభావ పరిస్థితుల వల్ల ఎగువ ప్రాంతం నుంచి ఈ మారుసరిగా నీళ్లు రాకపోవడంతో సాగునీటికి, తాగునీటికి ఇబ్బందులు పడాల్సి వస్తుంది. తాగునీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి జూపల్లి రిజర్వాయర్‌లో నీటిని పరిశీలించిన అనంతరం సంబంధిత జూరాల అధికారులతో నీటి నిలువలపై ఫోన్‌లో మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలోని ప్రాజెక్టులలో రోజురోజుకు నీటి నిలువలు తగ్గుతున్నాయని, ఎక్కడ కూడా తాగునీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని సంబంధిత అధికారులు మంత్రి జూపల్లికి వివరించారు. గోపాల్‌దిన్నె రిజర్వాయర్‌లో ప్రస్తుతమున్న నీటిని తాగునీటి అవసరాలకు వాడుకోవటానికి రైతులు సహకరించాలని మంత్రి జూపల్లి కోరారు. జిల్లాలోని ఓ మాజీ మంత్రి రిజర్వాయర్‌లో తన బంధువు వ్యవసాయ పొలానికి ప్రత్యేక పైప్‌లైన్ ఏర్పాటు చేసుకొని 50 హెచ్‌పి మోటార్ సాయంతో నీటిని తరలించకపోతున్న జూరాల అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు రైతులు మంత్రి జూపల్లి దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు నాలుగు నెలలు కావస్తుందని గత సంవత్సరం వర్షాలు లేకపోవడం గత ప్రభుత్వం ముందుకు చూపు లేకుండా నీటిని వృధా చేసిందని, అంతేకాక కృష్ణానదిలో రాయలసీమ ఎత్తిపోతల పథకానికి నీళ్లు తరలించకపోయారని, విద్యుత్ అవసరాల కంటూ నీటిని వృధా చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రామచంద్రారెడ్డి, పాన్‌గల్ సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, వీపనగండ్ల మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య, మాజీ సర్పంచులు గంగిరెడ్డి, బీచుపల్లి, రంజిత్‌కుమార్, తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజశేఖర్, నాయకులు బొల్లారం సుదర్శన్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలంటూ మంత్రికి వినతి

మండల కేంద్రమైన వీపనగండ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ సిపిఎం పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతి పత్రం అందజేశారు. గ్రామంలో 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసిన సరియైన వైద్య సిబ్బంది లేక పోవడంతో రోగులకు వైద్యసేవలు అందక ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారని, వైద్యులను నియమించాలని సిపిఎం నాయకులు, మాజీ సర్పంచ్ వెంకటయ్య, మాజీ వార్డు సభ్యులు ఆశన్న, నాయకులు నక్క శీను కోరారు. గోవర్ధనగిరి వద్ద ఆ సంపూర్తిగా నిర్మించి వదిలేసిన బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని, అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన బీటీ డబుల్ రోడ్డు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని, కొల్లాపూర్ డిపో నుండి కొండూరు, తూముకుంట, వీపనగండ్ల, గోపాల్ దిన్నె, గోవర్ధనగిరి గ్రామాల మీదుగా పెబ్బేరు వనపర్తి ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు నడపాలలని కోరారు. గామంలో మురుగు కాలువల నిర్మాణం, సిఇసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయా లంటూ వినతి పత్రంలో మంత్రి జూపల్లిని కోరారు.

గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలి

పాన్‌గల్‌లోః బుధవారం పాన్‌గల్ మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా తాగునీటి సమస్యపై గ్రామాల వారిగా పార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి పాన్‌గల్ మండలానికి రూ. 64 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. నీటి సమస్య తీవ్రంగా ఉన్న గ్రామాలలో కొత్తగా బోర్లను వేయించి తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు, మాజీ జడ్పీటీసీ రవికుమార్ , సింగిల్‌విండో మాజీ వైస్ చైర్మన్ ముంత భాస్కర్ యాదవ్, ఎంపీటీసీలు

హైమావతి, ప్రేమ్‌కుమార్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు రాము యాదవ్ , పుల్లారావు, బ్రహ్మం, నరేందర్‌గౌడ్ , మహేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌కు షాక్ ..

ప్రజాపక్షం/ బాలానగర్ : దేశంలో పార్లమెంట్ ఎన్నికల పురస్కరించుకొని బాలానగర్ మండలంలోని ఉడిత్యాల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రదీప్ కుమార్ గౌడ్ (ఎంపిటిసి1) కాంగ్రెస్ పార్టీ తీర్థపుచ్చుకున్నారు.బుధవారం ఈ మేరకు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ల సమక్షంలో ప్రదీప్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మండల ఓబిసీఎల్ ఉపాధ్యక్షులు రవికుమార్,నాయకులు మహేష్ గౌడ్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ కండువా వేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు శంకర్ నాయక్, వెంకట్ రెడ్డి,రాఘవేందర్ గౌడ్,చంద్రకాంత్ గౌడ్,రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చల్లా వంశీచంద్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం

ప్రజాపక్షం/ జడ్చర్ల : లింబ్యా తండాలో ముత్యాలమ్మ పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివ సేన రెడ్డి .మిడ్జిల్ మండలంలోని లింబ్యా తండాలో కాంగ్రెస్ నాయకుడు రవి నాయక్ నిర్వహించిన ముత్యాలమ్మ పండుగ కార్యక్రమానికి నేడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి హాజరయ్యారు. సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి వారి నివాసంలో అల్పాహారం తీసుకున్నారు.అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోనాలి నివాసానికి వెళ్లి ఆయనతో ముచ్చటించారు.

రంజాన్ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి

జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి : ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. గురువారం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పవిత్రరంజాన్‌మాసంలో ఇళ్లల్లోనే ఉండి 30రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఆచరించిన విధంగానే రంజాన్ పర్వదినాన ఈద్గాలో ప్రార్థనలు చేసుకోవాలని సూచించారు. రంజాన్‌మాస పవిత్రతతో ప్రతివ్యక్తి మానసిక పరివర్తనచెంది ప్రేమమూర్తిగా మార్పుచెందుతారని, ఈమాసంలో ఆధ్యాత్మిక, ఆరాధనతో అనుబంధంమరింత బలపడుతుందని అన్నారు. సర్వ మానవాళి సమానవత్వాన్నిచాటుతూ, దాతృత్వాన్ని అలవర్చే రంజాన్‌పండుగవేళ ఇస్లాంను గౌరవించే ప్రతి ఒక్కరి కుటుంబంలో ఆనందంవెల్లివిరియాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/జడ్చర్లః శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట యువత ఆధ్వర్యంలో కావేరమ్మపేట అంబభవాని దేవాలయంలో బుధవారం త్రైత సిద్ధాంతం తెలుగు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మిద్దె నాగరాజు మాట్లాడుతూ భారతీయ వైదిక విజ్ఞానాన్ని , ఋషి పరంపరా గతమైన సనాతన సాంప్రదాయాలను, పాశ్చాత్య మోజులో కనుమరుగవుతున్న స్వచ్ఛమైన తెలుగు సంస్కృతులను పరిరక్షిస్తూ భావితరాలకు పదిలంగా అందించాలనే ఆకాంక్షతో తెలుగు సంవత్సర క్యాలెండర్ ప్రచురించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం ప్రజలకు శుభాలు, జయాలు, సంతోషాలు, సిరిసంపదలతో ఆయురారోగ్యాలు కలగాలని ఆ దేవదేవుని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఏఎంసి డైరెక్టర్ కమతం వెంకటేశ్వర రెడ్డి, యువకులు గుండు నరేశ్, శ్రీనివాసులు, కంబు వంశీ, నాగరాజు, వెంకటేశ్, రమేశ్ తదితరులు ఉన్నారు.

విద్య, ఆరోగ్యమే రత్నగిరిఫౌండేషన్ లక్ష్యం

ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి : నిరుపేద నిరుద్యోగయువతీ యువకులకు ఉన్నతమైన విద్య పేదప్రజలకు ఆరోగ్యమే లక్ష్యంగా రత్నగిరి ఫౌండేషన్ కృషి చేయాలని రాష్ట్ర ఎక్సైజ్‌టూరిజంశాఖమంత్రి జూపల్లికృష్ణారావు అన్నారు. కొల్లాపూర్ పట్టణశివారులోని జూపల్లి క్యాంపుకార్యాలయంలో రత్నగిరి ఫౌండేషన్ నూతన కార్యాలయాన్ని ప్రజాప్రతినిధులు, ఫౌండేషన్ నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు.

ఈసందర్భంగా జూపల్లి మాట్లాడుతూ నిరుపేద ప్రజలు ఆరోగ్యంపట్ల నిర్లక్ష్యంవహిస్తూ కార్పొరేట్‌స్థాయి ఆస్పత్రికి వెళ్లి వేలాదిరూపాయలు ఖర్చుచేసుకొని అప్పులపాలవుతున్నారనిఈఫౌండేషన్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వం అందిస్తున్న వైద్య సదుపాయాలను వివరించి వారిని చైతన్యవంతం చేయాలన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు నాణ్యమైన విద్య అందించే విధంగా కృషిచేసి విద్యార్థులలో స్కిల్స్‌వెలికితీసి ఉపాధి అవకాశాలు కల్పించే శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు కేతూరి ధర్మతేజ, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు కలెక్టర్ మెమోలు జారీ

ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి : ఈనెల 3నుండి 8వతేదివరకు కలెక్టర్ కార్యాలయంలో అసెంబ్లీ సెగ్మెంట్లవారిగా నిర్వహించిన ఎన్నికల శిక్షణ తరగతులకు 257మంది ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్ బుధవారం మెమోలు జారీచేశారు.

అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్

ప్రారంభించిన ఎంఎల్ఎ జనంపల్లి అనిరుద్‌రెడ్డి

ప్రజాపక్షం/బాలానగర్ః డా. బిఆర్. అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని పెద్దరేవల్లి గ్రామం లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విలేజ్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా జడ్చర్ల నియోజకవర్గ శాసనసభ్య లు జానంపల్లి అనిరుద్‌రెడ్డి హాజరై వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా అనిరుద్‌రెడ్డి మాట్లాడుతూ ఇంత చక్కని టోర్నమెంట్‌ను నిర్వహించినందు కు అంబేద్కర్ యువజన సంఘంను అభినందించారు. అదే విధం గా క్రీడలు మానసిక ఆరోగ్యానికి మేలు చేస్తాయని తెలుపుతూ, యువత అంబేద్కర్‌గారి ఆశయాలను ముందుగా తీసుకుపోవాలని, మహనీయుల జయంతి వేడుకలనుఘనంగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, కాంగ్రె స్ మండల సీనియర్ నాయకులు అధిరమణరెడ్డి, వెంకట్‌రెడ్డి, గౌతమ్‌రెడ్డి, యాద య్య, అంబేద్కర్ సంఘం నాయకులు, కొండకళ్ల విష్ణువర్ధన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు యువకులు, వాలీబాల్ ప్రేయర్స్, అంబేద్కర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గోపిరెడ్డి సుధాకర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా అన్నదానం

ప్రజాపక్షం/కల్వకుర్తి : కల్వకుర్తి మాజీ ఎంపిటిసిసభ్యులు గోపిరెడ్డి సుధాకర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోపిరెడ్డి సుధాకర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఎల్లికల్‌చౌరస్తాలో అన్నదాన కార్యక్రమాన్ని ఎంఎల్ఎ కసిరెడ్డినారాయణరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీవైస్‌చైర్మన్ బాలాజిసింగ్,కల్వకుర్తి మాజీసర్పంచ్ ఆనంద్‌కుమార్, వెల్దండమాజీసర్పంచ్ భూపతిరెడ్డి, కౌన్సిలర్ ఎజాస్, కాంగ్రెస్‌నాయకులు చిన్నరాంరెడ్డి, సంజీవ్‌కుమార్, మిర్యాలశ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రమాకాంత్‌రెడ్డి, ప్రమోద్ ఉన్నారు.

వడదెబ్బ బారిన పడకుండా ఒఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

ప్రజాపక్షం/పాన్‌గల్ : పాన్‌గల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పాన్‌గల్ మండల పరిధిలోని కదిరిపాడు గ్రామంలో బుధవారం మండల కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ రామయ్య, గ్రామ వైద్య సిబ్బంది సుమిత్రమ్మ, అంగన్‌వాడీ టీచర్స్, ఆశ కార్యకర్తలు గ్రామంలో పర్యటించి అవగాహన కల్పించారు. వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. గురిగింజ మిట్టతాండ వాసులకు ఓఆర్ఎస్ పౌడర్‌ను లలీటర్ నీటిలో కలుపుకొని తాగాలని, ఎండలు ఎక్కువగా ఉన్నందున అవసరం ఉంటే తప్ప బయటికి వెళ్లవద్దని, అత్యవసర సమయంలో టోపీ, రుమాల్ ధరించాలని, తెల్లటి నూలు వస్త్రాలు ధరించాలని, ఎక్కువ నీళ్లు తాగాలని వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి : నేటియువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎంపిసి సూర్యప్రతాప్‌గౌడ్ అన్నారు. ఉగాదిపండుగ సందర్భంగా మండలంలోని వెన్నచర్ల గ్రామంలో ఉగాదిపండుగ సందర్భంగా ఎంపిపి ఆర్థికసహకారంతో సూర్యప్రతాప్‌గౌడ్ యువసేన ఆధ్వర్యంలో మంగళ వారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లాస్థాయి కబడ్డిటోర్నమెంట్ నిర్వహించారు. ఎంపిసి సూర్యప్రతాప్‌గౌడ్ ముఖ్యఅతిథిగాపాల్గొని కబడ్డి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈటోర్నమెంట్‌కు 35టీములు పాల్గొనన్నట్లు నిర్వాహకులు తెలిపారు.

కార్యక్రమంలో సర్పంచ్ దేవరపాకరాధా బాలస్వామి, ఎంపిటిసి రవికుమార్, గంట్రావుపల్లి సర్పంచ్ పగిడాల చిన్నయ్య, ప్రతాప్‌గౌడ్, యువసేన నాయకులు రాకేష్, జంగంపెద్దరాజు, నాగేంద్రం, బాలింగాచారి, శంకర్, మల్లేష్‌యాదవ్ పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

ప్రజాపక్షం / మహబూబ్‌నగర్ బ్యూరో : భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్న సమయంలో రైతు లు రాజులుగా ఉన్నారని, ఏప్రిల్ మాసంలో పంటల వద్దకు వాహనాలు పంపించి ధాన్యం సేకరించేవాళ్లమని ఇప్పుడు పంటలను పశువులు, గొర్రెలు మేపేందుకు రైతులు వదిలేసినా పరిస్థితి ఉందని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీరు అందించక వేల ఎకరాల్లో పంటలు ఎండాయని చెప్పారు. ఇప్పటికే ఇండ్ల వద్ద నీటి వినియోగానికి ట్యాంకర్లు కొంటున్నారని, పొలాలు కాపాడుకునేందుకు ట్యాంకర్‌ల ద్వారా నీటిని రైతులు తీసుకువచ్చి పంటలు తడుపుతున్నారని చెప్పారు. రైతుబంధు పూర్తి స్థాయిలో రైతులకి అందలేదన్నారు. బ్యాంకుకి వెళ్లండి రూ. 2 లక్షలు తెచ్చుకోండని, అధికారంలోకి వచ్చిన వెంటనే మాఫీ చేస్తామని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట తప్పారని విమర్శించారు. ఎండిన పంటల వివరాలు సేకరించి ఎకరాకు రూ. 25వేల సహాయం అందించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముందు చూపు లేక పంటలు ఎండుతున్న పరిస్థితి ఉందన్నారు. పంట పరిశీలనలో ఎంపిపి బాలరాజు, సీనియర్ నాయకులు కరుణాకర్ గౌడ్ , రమణ రెడ్డి, కొండా లక్ష్మ య్య, వడ్ల శేఖర్ , బసిరెడ్డి, వెంకటేష్ , టంకార రాజు, నాగన్న, జంబులయ్య, మండల పరిధిలోని మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు ఉన్నారు.

సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనకు కృషి చేయాలి

ప్రజాపక్షం/షాబాద్:సావిత్రిబాయి పూలె ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సావిత్రిబాయి పూలె అవార్డు గ్రహిత, అంబేద్కర్ అవా ర్డు గ్రహిత కడమంచి మాణ్యేమ్మ నారాయణదాస్‌లు పేర్కొన్నారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని మాడల్ ఆదర్శ పాఠశాల అవరణలో సావిత్రిబాయి పూలె విగ్రహాని పాఠశాల ప్రిన్సిపాల్ డా, లావూరి వాచ్య, కడమంచి జంగయ్య, తెలుగు కృష్ణ, శ్రీనివాస్, దీఫిక, రబీ య బేగంలతో కలిసి అవిష్కరించారు. అనంతరం సావిత్రిబాయి పూలె విగ్రహా అవిష్కరణ సందర్భంగా తెలంగాణ సంస్కృతిక భజనమండలి ఆధవ్యరంలో ఆట పాటలతో కళకారులు సందడి చేశారు. విద్యార్థులకు ఆట పాటల ద్వారా కళకారులు కడమంచి శ్రీనివాస్, రమేష్, దప్పు వెంకటేష్, తూర్పాటి శివయ్య, జైరాంలు సావిత్రిబాయి పూలె చరిత్రను అర్థమయైవిధంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయ్ పూలె విగ్రహాదాతలు , అంబేద్కర్, సావిత్రి బాయి పూలె అవార్డు గ్రహితలు కడమంచి నారాయణదాస్ మాణ్యేమ్మలను పాఠశాల ఉపాధ్యాయ బృదం శాలువాతో సత్కరించారు. ఈ కార్యకమంలో మాట్లాడుతూ.. సావిత్రిబాయి చిన్న తనంలోనే ఎంతో పట్టుదలతో తాను చదువుకొని స్వంతంగా పాఠశాలలను నిర్మాణం చేసి మహిళలకు ఉచితంగా విధ్యను అందించి అంతరిక్షయానం వరకు రాణించేవిధంగా కృషి చేసిన మహానీయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి అని కొనియడారు. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతిక భజనమండలి జిల్లా గౌరవ అధ్యక్షులు కడమంచి జంగయ్య మాట్లాడుతూ.. తల్లితండ్రుల సేవలను గురించి విద్యార్థుల ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు విని మంచి మార్కులు సాధిస్తే అన్ని రంగాల్లో రాణిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రాఘవేందర్, జైపాల్, సంగీత, మంగమ్మ, అంబెడ్కర్ సంఘ సభ్యులు యాదయ్య, బాస్కర్, పాండు, చిన్న రఘురాం, మహేందర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

హస్తినాపురంలో తాగుబోతుల వీరంగం

ప్రజాపక్షం/వనస్థలిపురంః హస్తినాపురం డివిజన్ షిర్డిసాయి నగర్ కాలనీలో 15మంది తాగుబోతులు బీభత్సం సృష్టించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తాగుతూ అక్కడే అడ్డెకు ఉన్న రెండు కుటుంబాలను చంపుతామని వీరంగం చేశారు. దీంతో ఆ కుటుంబాలు తలుపులు వేసుకుని సాయంత్రం వరకు బయటకు వెళ్లకుంటూ బిక్కుమంటూ గడిపారు. సంచలనం సృష్టించిన ఈ సంఘటన బుధవారం హస్తినాపురం డివిజన్ షిర్డిసాయి నగర్ కాలనీలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా మర్రిగూడకు చెందిన యాదయ్య గౌడ్ కుటుంబం షిర్డిసాయినగర్ కాలనీలోని ఓ ఇంట్లోకి 3నెలల క్రితం అద్దెకు వచ్చారు. వచ్చినప్పటి నుంచి ఇంటి యజమానితో గొడవలు పడుతున్నారు. దీంతో యజమాని ఇళ్లు కాళీ చేయాలని సూచించాడు. దీంతో పై పోర్షన్‌లో అద్దెకు ఉంటున్న భరత్‌కుమార్, సైదాచారి కుటుంబాలపై యాదయ్య కక్ష పెంచుకున్నాడు. వారి వల్లనే ఓనర్ ఇళ్లుకాళీ చేయమన్నాడని ఆగ్రహిస్తూ తన స్నేహితుడు శేఖర్‌రెడ్డి, మరికొందరితో కలిసి సోమవారం రాత్రి సమీపంలో ఉన్న భరత్‌కుమార్ ఇంటర్‌నెట్ సెంటర్‌కు వెళ్లి కంప్యూటర్‌లను ధ్వంసం చేయడంతో పాటు కులం పేరుతో తీవ్రంగా దుషించారు. చంపేస్తామని బెదిరించారు. దీంతో స్థానికులు అడ్డుకుని సర్ధిచెప్పి పంపించారు. తిరిగి ఉదయాన్నే మరో గుంపును పోగేసుకున్న యాదయ్య ఉదయం 11గంటల నుంచే ఇంటి ముందు పదుల సంఖ్యలో మద్యబాటిళ్లను తెచ్చుకుని పూల్‌గా సేవించారు. పైన ఉన్న రెండు కుటుంబాల్లో ఎవరైనా కిందికి వస్తే చంపేస్తామని నానా రభస చేశారు. ఎంతకు బయటకు రాకపోవడంతో తలుపులు పగలగొట్టే యత్నం చేశారు. దఅంతో స్థానికులు 100 నెంబర్‌కు ఫోన్ చేశారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకోగానే దుండగులు పారిపోయారు. యాదయ్యగౌడ్, అతని భార్య ఆరుణ, శేఖర్‌రెడ్డి తదితరులపై ఎల్‌బి నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. సంఘటనపై షిర్డి సాయినగర్ కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహిళలని కూడా చూడకుండా అడ్డువచ్చినవారిపై దాడిచేస్తూ భయభ్రాంతులకు గురిచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు.

బాలాజీనగర్ కాలనీలో సెల్ టవర్ వద్దు

ప్రజాపక్షం/ మహబూబ్‌నగర్ ప్రతినిధి : మహబూబ్‌నగర్ మున్సిపల్ పరిధిలోని బాలాజీనగర్ కాలని జనావాసాల మద్యలో ఎట్టి పరిస్థిలో లో కూడ అత్యంత శక్తివంతమైన రేడియేషన్ గల సెల్ టవర్ ను కొత్తగా (నిర్మించ) ఏర్పాటు చేయవద్దని కాలనీ వాసులు తీర్మానం చేశారు. చిన్న పిల్లలపై గర్భిణీలపై, వయోవృద్ధులపై రేడియేషన్ ప్రభావం తీవ్రంగా ఉంటుందని కాలని ప్రజలు కోరారు.కాలని ప్రజల తీర్మానంను గౌరవించి,సెల్ టవర్ ఏర్పాటు కు ఇలాంటి అనుమతులు ఇవ్వకూడదని,మహబూబ్‌నగర్ మున్సిపల్ కమీషనర్ కి బాలాజీనగర్ కాలని సంక్షేమ సంఘం ఫిర్యాదు చేయడం జరిగింది. అదేవిధంగా పలు సమస్యలను కూడ మున్సిపల్ కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమం కాలని అధ్యక్షులు సనాతన బాలరాజు,ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్,కోశాధికారి సదీర్ కుమార్ గౌడ్, కాలని నాయకులు అశోక్ బాబు,కొత్త హన్మంతు,వామన్ కుమార్,ఆలూరు చెన్నయ్య,మందడి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్‌విందులో పాల్గొన్న ఎంఎల్ఎ కసిరెడ్డి

ప్రజాపక్షం/వెల్దండః మండలపరిధిలోని కొట్రగ్రామంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో బుధవారం గ్రామ ముస్లింసోదరులకు ఇఫ్తార్‌విందును ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎంఎల్ఎ కసిరెడ్డినారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ముస్లింసోదరులకు రంజాన్‌శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలకు పండ్లుతినిపించి ఉపవాస దీక్షలు విరమింపచేశారు. కార్యక్రమంలో జిల్లాపరిషత్‌వైస్‌చైర్మన్ బాలాజిసింగ్, మాజీసర్పంచ్ భూపతిరెడ్డి, సంజీవ్‌యాదవ్, జంగయ్యయాదవ్, ఆలీ, నిర్వాహకులు రవీందర్‌రావు, శ్రీనివాస్‌యాదవ్, మహమూద్‌ఆలీ, వెంకటయ్య, బషీర్, నజీర్, షపి, సద్దాం, దస్తగిరి, రాజు, రామస్వామి, శివరాజి, లక్ష్మ మమ్మ, వెంకటయ్య, మల్లేష్ పాల్గొన్నా రు.

బిజెపి స్పోక్స్ పర్సన్‌గా బాలవర

లక్ష్మీ నర్సింహ్మా స్వామిని దర్శించుకున్న ఎంఎల్ఎ

ప్రజాపక్షం/తాండూరు: యాదాద్రి లక్ష్మి నర్సింహా స్వామిని తాండూరు ఎంఎల్ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మంగళ వారం యాదాద్రి లక్ష్మి నర్సింహా స్వామిని దర్శించుకున్న ఎంఎల్ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి కుటుంబ సమేతంగా స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దయతో ప్రజలంత సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని కోరుకున్నట్లు పేర్కొన్నారు. ప్రజలందరు తెలుగు నూతన సంవత్సరంలో సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగ పండాలని కోరుకున్నట్లు తెలిపారు.

బిఎల్ఆర్ ట్రస్టు సేవలు అభినందనీయం : స్పీకర్

ప్రజాపక్షం/చర్లపల్లి: బిఎల్ఆర్ చారిటబుల్ సేవలు అభినందనీయ మని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. బుధ వారం సైనిక్ పురి ఎంఎల్ఎ బండారి లక్ష్మారెడ్డి కార్యాయంలో మసీద్ ఇమామ్, మోజన్‌లకు రంజాన్ పండుగను పురస్కరించుకుని ట్రస్టు ద్వారా ఎంఎల్ఎ బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో దుస్తులను స్పీకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఎంతో నిష్టగా కఠోర ఉపవాసాలు ఉండి పండుగ జరుపుకుంటారని అన్నారు. రంజాన్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మైనారిటీ చైర్మన్ మహమ్మద్ బద్రుద్దీన్, నాయకులు రహీం, మహమూద్,సలీం,కరీం తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాపక్షం/దుండిగల్ : కుత్బుల్లా పూర్ నియోజక వర్గం గాజులరా మరం 125 పరిదిలోని యెండమూరి లేఅవుట్ లో చైర్మన్ వీరబాబు, అధ్య క్షులు చంద్రశేఖర్ తో ఆధ్వర్యంలో నూతన అసోసియేషన్ ఏర్పాటు చేశారు. ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస రాయుడు శేఖర్ చౌదరి కోశాధికా రిగా సుమన్ రెడ్డి చీఫ్ కోఆర్డినేటర్, జయప్రకాష్మరియు ఉపాధ్యక్షులుగా విజేందర్ ఆకెళ్ల శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. ఉగాది పండుగ సందర్భంగా యెండమూరి లేఅవుట్ వాసులు నూతన సంఘం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు చేశారు. నూతన అసోసియేషన్ సభ్యులు ఘనంగా వేడుకలను నిర్వహించారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాపక్షం/జగద్గిరిగుట్ట : నిత్యం అత్యధికంగా దినసరి కూలీలు ఉండడం వలన ఈ చలివేంద్రం వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఏఐటి యుసి సిఐటియు నాయకులు అన్నారు. బుధవారం షాపూర్ నగర్ లోని హమాలి సంఘం కార్మికులు ఆధ్వర్యంలో అమాలి అడ్డ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎఐటియుసి, సిఐటియు నాయకులతో కలిసి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, సిపిఎం కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ హమాలి కార్మికులు ఒక కుటుంబంగా జీవిస్తూ, తమ సంపాదనలో చేతనైనంత సహాయం ఇతరు లకు చెయ్యడం ఒక గొప్ప విషయం అని ఇలాంటి కార్యక్రమాలు నిరం తరం చేసి ఆపదలో ఉన్నవారికి సహాయం చెయ్యడానికి సిద్ధంగా ఉండా లని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు స్వామి, సిఐటియు నాయకులు దేవదానం, ఎఐటియుసి కార్యదర్శి శ్రీనివాస్, డీవై ఎఫ్ఐ నాయకులు అంజయ్య, ఎఐటియుసి, సిఐటియు నాయకులు నర్సిం హారెడ్డి, మహేందర్, శ్రీనివాస్, జార్జ్, చంద్రమౌళి, మహేందర్, గురప్ప, యాగంటి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా తనిఖీలు

ప్రజాపక్షం/నవాబుపేట్ : ఎన్ని కల కోడ్ అమలు నేపథ్యంలో పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు డబ్బు, మద్యం ఇతరత్రా తరలించే వారిపై నిఘాను పెంచారు. ముఖ్య కూడళ్లలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి 24 గంటల పాటు బందోబస్తు నిర్వహిస్తున్నారు. నవాబు పేట్ మండలంలో బుధవారం వాహనాల తనిఖీలను పోలీసులు మరింత ముమ్మరం చేశారు. నిత్యం వాహనాలు తనిఖీ చేస్తామని వెల్లడించారు. వాహనాల తనిఖీకి వాహనాదారులు సహకరించాలని, లేకుంటే చట్టప రంగా తగిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. డ్రైవింగ్ పత్రాలు, ఆర్‌సీలు వెంట పెట్టుకోవాలన్నారు. డబ్బుంటే దానికి సంబంధిం చిన ఆధారాలను చూపాలని పోలీసులు వెల్లడించారు.

వృత్తి నైపుణ్య శిక్షణ కోర్సులకు ప్రవేశాలు ప్రారంభం

ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి: జిల్లాలోని దేవరయాంజల్‌లోని ఎస్‌సి వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో వివిధ రంగాల్లో వృత్తి నైపుణ్య శిక్షణ కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి బి.బలరామరావు ఓ ప్రకటనలో తెలిపారు. టైలరింగ్, కంప్యూ టర్, బ్యూటిషియన మొబైల్ ఫోన్ మరమ్మత్తు, డొమెస్టిక్ ఎలక్ట్రిషియన్, సోలార్ టెక్నిషియన్, సిసి కెమెరా ఇన్‌స్టాలేషన్, రిపేరింగ్ మొదలైన పలు విభాగాలలో శిక్షణ ఇస్తున్నామని, దీనికి సంబంధించిన పదమూడవ బ్యాచ్‌కు ప్రవేశాలు ప్రారంభమయ్యాయన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు శిక్షణా కేంద్రంలో కానీ 7989405049, 9290217274 నంబర్ల ద్వారా కానీ సంప్రదించి వివరాలను తెలుసుకోవచ్చన్నారు.

వాహనాల తనిఖీ

ప్రజాపక్షం/కోట్‌పల్లి: ఇతర ప్రాంతాల నుండి తిరిగే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు బుధవారం కోట్‌పల్లి ఎస్ఐ శ్రవంతి వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ... పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో నిత్యం తిరిగే వాహనాలలో డబ్బులు, మద్యం తరలిస్తుంటారని నిత్యం అప్రమత్తంగా ఉంటు తనిఖీ చేయాలన్న జిల్లా ఎస్‌పి ఆదేశాలనుద్దెశ్యించి క్షుణ్ణంగా ప్రతి వాహనాలను తనిఖీ చేస్తు న్నామన్నారు. వాహనాల్లో 50వేలకు మించి తరలించవద్దని, ఒకవేళ్ళ 50 వేలకు పైబడి డబ్బులను తరలిస్తే ఆధారాలను చూయించాల్సి ఉంటుందని అన్నారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది ఉన్నారు.

స్ట్రాంగ్ రూమ్ పరిశీలన

కట్టుదిట్టమైన భద్రత మద్య ఇవిఎంలు

తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్ ఎఆర్ఒ శ్రీనివాస్‌రావు

ప్రజాపక్షం/తాండూరు: పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం తాండూ రులోని సెంట్‌మార్క్స్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను తాండూరు అసెంబ్లి సెగ్మెంట్, చేవెళ్ళ పార్లమెంట్ ఎఆర్ఒ శ్రీనివాస్‌రావు పరిశీలించారు. మంగళవారం తాండూరులోని సెంట్‌మార్క్స్ హైస్కూల్‌లో ఏర్పాటు స్ట్రాంగ్ రూమ్‌ను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ఒ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ఇవిఎంలను సిసి కెమెరాల నిఘా మద్య కట్టుదిట్టమైన పోలీసు భద్రతను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీసు పారా మిలిటరీ బృందం ఆధ్వర్యంలో తగు రక్షణ కల్పించినట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించిన వారిలో తాండూరు తహసిల్దార్ తారాసింగ్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

ప్రజాపక్షం/బోడుప్పల్: మల్కాజ్‌గిరి పార్ల మెంటు నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలని బిఆ ర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్ల మెంటు ఎన్నికల ప్రచారం నేపథ్యంలో బుధ వారం నాడు ఉమ్మడి ఘట్కేసర్ మండల బిఆర్ ఎస్ సన్నాహాక సమావేశం ఎంకెబిఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కెటి ఆర్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ఎన్నో అభి వృద్ధి పనులు చేపట్టిందని, అయితే 420 హామీ లిచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని అన్నారు. రైతులకిచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఐదేళ్లు ఉండా లని తాను కోరుకుంటున్నానని, కాంగ్రెస్ ప్రభు త్వాన్ని పడగొట్టాల్సిన ఖర్మ తమకు లేదని తెలి పారు. ఫోన్‌ట్యాపింగ్‌పైన పెట్టిన శ్రద్ధ మంచినీళ్లు మీద పెట్టాలని అన్నారు. లిక్కర్ స్కాం జరగలే దని రాహుల్ అంటే జరిగిందని రేవంత్ అంటా డని, కాంగ్రెస్‌లో రెండు నాల్కల ధోరణి కనిపి స్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, ఎవరు సంక్షేమ పథకాలు అమలు చేశారో తెలుసుకోవాలని అన్నారు. ఈట లకు ఓటు వేసినా ఇక్కడ ఉండడని, హుజురా బాద్ వెళ్లిపోతాడని అన్నారు. స్థానిక అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అన్ని రకాలుగా అభివృద్ధి సాధించిందంటే అది కెసిఆర్ చేసిన కృషి కారణమేనని అన్నారు. తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ చేసిందని అన్నారు. తనకు ఓటు వేసి గెలిపిస్తే ప్రజలకు పూర్తి అండగా ఉంటానని, స్థానికంగా మీతోనే కలిసి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, మేయర్ సామల బుచ్చిరెడ్డి, బోడుప్పల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, పలువురు కార్పొరే టర్లు, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

శ్రీరామనవమి గోడ పత్రికలు ఆవిష్కరణ

ప్రజాపక్షం/శామీర్‌పేట : మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్‌లో ఉగాది పండగ సందర్భంగా పంచాంగ శ్రవణాన్ని వేద పండితులు వేంకటే శ్వరశర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం లక్ష్మాపూర్ లోని అతి ప్రాచీన పురాతనమైన శ్రీరాములగుట్ట దేవస్థానంలో శ్రీరామన వమి జాతర సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించిన గోడ పత్రికలు, కల్యాణ పత్రికలను ఎంపిటిసి పారుపల్లి నాగరాజు, మాజి సర్పంచ్ సింగం అంజనేయులు, మాజీ ఎంపిపి సింగం సత్యనారాయణ, రాముల గుట్ట చైర్మన్ చిత్తయ్యగౌడ్‌లు ఆవిష్కరించారు. అనంతరం ఉగాది పచ్చడిని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శివాలయం కమిటీ చైర్మన్ మర్యాల వీరే షంగుప్త, హనుమాన్ ఆలయ ఇన్‌చార్జ్ సింగం పవన్‌కుమార్, మాజీ సర్పంచ్ జగన్నాదం, యువ నాయకులు క్యాతం మధుకృష్ణ, సిహెచ్ శ్రీనివాస్, మంద స్వామి, అరున్, ప్రవీన్, శావుకారి, సాయి శ్రీనివాస్‌చారి, గోపాల్, జహం గీర్, బండి రవి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు సవాల్‌గా లోక్‌సభ ఎన్నికలు

పరిగి, వికారాబాద్ నేతల్లో అసంతృప్తి

తాండూర్‌లో గ్రూపు తగాదాలు



ప్రజాపక్షం/ వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ జిల్లాలో లోక్‌సభ ఎన్నికలు కాంగ్రెస్‌కు సవాల్‌గా మారాయి. ఇటివల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష హోదాలో సత్తా చాటిన హస్తం పార్టీ ఇప్పుడు అధి కారహోదాలో బల నిరూపణకు సిద్ధమవుతుంతోది. వికారాబాద్ ఎమ్మె ల్యేగా గెలిచి స్పీకర్‌గా, కొడంగల్ ఎమ్మెల్యేగా గెలిచి ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హమీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫల మైందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కెటిఆర్ జిల్లా పర్యటించిన సమ యంలోనూ ఇదే విషయాన్ని లేవనెత్తారు. ఇటివల కొడంగల్ పర్యటిం చిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొడంగల్ నియోజకవర్గం నుండి 40వేల మెజారిటీ వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. వికారా బాద్, పరిగి నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు అసంతృప్తిగా ఉన్నారు అని తెలుస్తుంది. ఎంపి రంజిత్‌రెడ్డికి ప్రస్తుత లోక్ సభ ఎన్ని కలు పెద్ద తల నొప్పిగా మారాయి. కాంగ్రెస్ పార్టీలో రంజిత్‌రెడ్డి చేరిన నాటి నుండి ఏదో ఒక సమస్య వచ్చి పడుతుంది. రంజిత్‌రెడ్డి పార్టీలోకి ఎలా వస్తారు టిక్కెట్ ఎలా ఇస్తారు అని రెండు సార్లు జరిగిన సమావే శాల్లో సినియర్ నాయకులు అగ్రహం వ్యక్తం చేశారు. ముందు స్థానిక నాయకులకు సమాచారం అందించకుండా పార్టీలోకి ఎలా తీసుకుంటా రని వికారాబాద్ కాంగ్రెస్ నాయకులు మండిపడుతున్నారు. తాజాగా మర్పల్లి మండలలోని ఓ వ్యక్తి సీఎం సమక్ష్యంలో చేరడాన్ని వికారాబాద్ కాంగ్రెస్ నాయకులు తప్పపడుతూ అది చెల్లదని సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తున్నారు. వికారాబాద్ జిల్లాలో బిజేపితో పోలీస్తే లోక్ సభ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ కొంత వెనుకబడి ఉందని చెప్పవచ్చు, పరిగి వికారాబాద్, తాండూర్‌లో తొలిడిదుత ప్రచారం పూర్తి చేశారు. ఎన్నికలు సమీపిస్తుంటే, తాండూర్‌లో సొంత పార్టీ నేతల మధ్య గ్రూపు తాగాదాలు మొదలయ్యాయి. ఇటీవల ఎమ్మెల్యే సమక్ష్యంలోనే పార్టీ లోని కొత్త, పాత నాయకులు మాటల గొడవలకు దారితీశాయి. వికారాబాద్, పరిగి నియోజకవర్గంలోని కాంగ్రెస్ క్యాడర్ లో అసంతృప్తి కనిపిస్తోంది. అధికారంలోవచ్చినాలుగు నెలవుతున్నా ఒక్కరికి కూడా ఏ పదవులు రాకపోవటం జిల్లాకు చెందిన వ్యక్తే సీఎం ఉండగా ఇదేమిటి అన్నభవన వ్యక్తమవుతుండటంతో ఇక తమకు పద వులు వస్తాయా రావా అనే సందేహం నాయకుల్లో నేలకొంది. వికారా బాద్ లో ఎమ్మెల్యే గెలుపుకోసం కృషి చేసిన నాయకులు ఎంపి ఎన్నికల్లో రంజిత్‌రెడ్డి కి సహాయం చేసేది లేదని చర్చించుకుంటున్నారు.

శ్రీరామనవమి కల్యాణ పత్రిక ఆహ్వానం

ప్రజాపక్షం/శామీర్‌పేట : మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్‌లో శ్రీరామనవమి సందర్భంగా రాములగుట్ట దేవస్థానంలో నిర్వహించే సీతారామచం ద్రస్వామి కల్యాణ వేడుక లకు మాజి మంత్రి చామకూర మల్లారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ద న్‌రెడ్డిలకు కల్యాణ ఆహ్వాన పత్రికలను మాజీ సర్పంచ్ సింగం అంజనేయులు బుధ వారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగన్నాధం, మాజి ఉపసర్పంచ్ కటికెల వైద్యనాద్, రాములగుట్ట చైర్మన్ చిత్తయ్యగౌడ్, మాజి వార్డు సభ్యుడు సత్యనారా యణ, యువనాయకుడు క్యాతం మధుకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశానికి ఎంఎల్ఎ

ప్రజాపక్షం/నవాబుపేట్ : నవా బుపేట్ మండల పరిధిలోని చిట్టి గిద్ద గ్రామంలో మండల బిఆర్ ఎస్ పార్టీ యూత్ నాయకుడు గణపురం శాంతికుమార్ గృహప్ర వేశం కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శాంతికుమార్ కుటుంబ సభ్యు లకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, చిట్టిగిద్ద గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాత్రికిరాత్రే మాయమైన బస్‌స్టాప్

చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు

ప్రజాపక్షం/నాగారం: రాత్రికిరాత్రే ఫుట్‌పాత్‌పై ఉన్న బస్టాప్ మాయమైంది.నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహ దారి ఎస్‌వి నగర్ రాయల్ ఓక్ ఫర్నిచర్ పక్కన నిర్మాణం జరు గుతున్న భారీ షెడ్ ముందు ఉన్న బస్టాప్‌ను షెడ్ నిర్మాణదా రుడు తొలగించాడని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రయాణీకులకు ఉపయోగపడుతున్న బస్‌స్టాప్‌ను తొలగించడం సరియైంది కాదని అసలే ఎండ కాలం బస్‌స్టాప్ లేక ఎండలో బస్సులకు కోసం నిలిచే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉగాది పండుగ రోజు ఉండగా ఇదే అదునుగా చూసి తొలగించారని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. బస్‌స్టాప్ పక్కన 6 లక్షలతో స్వచ్ఛ సర్వేక్ష న్‌లో ఏర్పాటు చేసిన సులభ్ కాంప్లెక్స్ కూడా తొలగిస్తారని స్థానికులు, కౌన్సిలర్ కొమిరెల్లి అనిత సుధాకర్‌రెడ్డి తెలి పారు.షెడ్‌కు బస్‌స్టాప్ అడ్డుగా ఉందని కొందరి పాలకవర్గం సభ్యుల అండతో తొలగించి ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేశారు. తొలగించిన బస్‌స్టాప్‌ను అక్కడే నిర్మాణం చేపట్టాలని లేనియేడం స్థానిక కాలనీవాసులతో రాస్తారోకో, నిరసన కార్య క్రమాలు చేస్తామని హెచ్చరించారు.

ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు : మున్సిపల్ కమిషనర్

నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఎస్‌వి నగర్ ప్రధాన రహదారి పక్కన పుట్‌పాత్‌పై ఉన్న బస్టాప్‌ను ఎటువంటి అనుమతులు లేకుండా తొలగించారని వారిపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ రాజేం దర్‌కుమార్ తెలిపారు.

15న చేవెళ్ల సభను విజయవంతం చేద్దాం

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,

పార్లమెంటు కోఆర్డినేటర్ కార్తీక్‌రెడ్డి

ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి: వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో మాజీ ఎంఎల్ఎ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంద్‌తో కలిసి కార్తీక్‌రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు . ఈసందర్భంగా కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వందరోజుల్లోనే ప్రజల నుంచి ఎంతో వ్యతిరే కత ముట్టకట్టుకుందని అన్నారు. లోక్ సభ ఎన్ని కల నేపథ్యంలో ఈ నెల 13న చేవెళ్ల సమిపంలో పార్టీ అధ్యక్షులు మాజీ సిఎం కెసిఆర్ భారీ బహి రంగసభ నిర్వహిస్తున్నామన్నారు. సభకు ప్రజలు లక్షలధిగా వచ్చి విజయవంతం చేయాలని అయాన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రజలు పాత ప్రభు త్వమే ఉంటే బాగుండేదన్న అలోచనకు వచ్చార న్నారు. బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కెసిఆర్ సభకు నాయకులు ప్రజలు కార్య కర్తలు వేలదిగా తరలివచ్చి సభను విజవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్య క్షులు ప్రభాకర్‌రెడ్డి, గోపాల్, శ్రీకంత్‌రెడ్డి, అనిల్, శ్రీకంత్‌రెడ్డి, అనంత్‌రెడ్డి, వెంకటయ్య, విజయ్‌నా యక్, రాములు చౌంద్రమౌలి,వేంకటేష్‌యదవ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలను అడ్డుకునేదెవరు?

ప్రజాపక్షం/జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపులేకుండా పోయింది. మమ్మల్ని ఎవరూ... ఏమీ చేయలేరనే చందంగా నిర్మాణాదా రులు రెచ్చిపోతున్నారు. సెల్లార్లు, భారీ భవంతులు కడుతున్న కనిపించనట్టు నటిస్తున్న మున్సిపల్ అధికారులు. కార్పొరేషన్ ఆదాయానికి భారీగా గండి పడుతున్న మిన్నకుండిపోతున్న టౌన్ ప్లానింగ్ సెక్షన్... ప్రధాన రహదారిపైనే కమర్షియల్ భవంతులు నిర్మిస్తుంటే అధికార యంత్రాంగం మిన్నకుండి పోతుందనే విమర్శలు బహాటంగానే వినిపిస్తున్నాయి.

అధికారుల అండతోనే సెల్లార్లు, భారీ భవంతులు

ప్రధాన రహదారిని ఆనుకునే పెద్ద ఎత్తున సెల్లార్లు, భారీ భవం తులు నిర్మిస్తున్న అధికారుల చర్యలు మాత్రం శూన్యంగానే కని పిస్తున్నాయి. నోటీసులు అందజేస్తున్నాం అంటూ అధికారులు తప్పించుకుంటూ... అక్రమ నిర్మాణాదారులకు ఎప్పటికప్పుడు సున్నాలు వేసుకోండి అంటూ సూచనలు అందజేస్తున్నారు. మున్సిపల్ అధికారుల తప్పిదంతోనే అధికారులు జేబులు నింపుకుంటూ... కార్పొరేషన్ ఆదానికి గండిపడుతందనే విమ ర్శలు బాహటంగానే వినిపిస్తున్నాయి.

కార్పొరేటర్ల నయా దందా

జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని పలు డివిజన్‌లలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలతో కార్పొరేటర్లు నయా దందాను ప్రదర్శిస్తు న్నారు. స్లాబు వేస్తే లక్షా రూపాయాలు కార్పొరేటర్‌కు పన్ను కట్టాల్సిందే. లేదంటే అనుమతులు తీసుకో అంటూ బెదిరిం పులు... వినకుంటే అధికారులకు చెప్పి నోటీసులు అందించుడు తంతు నడుస్తుంది. దీంతో అక్రమ నిర్మాణాదారులు భయపడి కార్పొరేటర్‌తో బేరానికి వచ్చి లక్షలు చెల్లించుకుంటు బోరు మంటున్నారు. అక్రమ నిర్మాణాదారులకు బెదిరిస్తు... ఓ కార్పొ రేటర్ భరితెగింపులకు పాల్పడుతున్నాడు. నా మాట వినకుంటే నీ ఇంటిని కూల్చివేస్తాం అంటూ భయపెడుతున్నారు.

కమిషనర్ రూటే సప'రేటు'...

ఫోటోలపైనే ఆయన ధ్యాసంతా

కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి రూటే సపరేటు... పని చేసేది గోరంతా... చెప్పుకునేది కొండంత అనే చందంగా ఫోటోలకు ఫోజులిస్తు తానే స్వయంగా పోస్టులు పెడుతూ సోషల్ మీడి యాలో హల్‌చల్ చేస్తాడు. పరిపాలన విభాగంలో పూర్తిగా విఫ లమవుతున్న కమిషనర్... అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తాం అంటూ గొప్పలు చెప్పడమే తప్ప... ఇప్పటి వరకు చేసిందేమీ లేదు. పేద ప్రజలు చిన్నపాటి గూడు నిర్మించుకుంటే ఆగమే ఘాలమీద ఆ ఇంటిని నేలమట్టం చేస్తారు. బడా నాయకులు రోడ్డును మూసివేసి సెల్లార్లు, భారీ భవంతులు కడుతున్న చర్యలు తీసుకోకపోవడంతో జవహర్‌నగర్ ప్రజలు విమర్శల వర్షం కురిపిస్తున్నారు.

పొలిటికల్ ఒత్తిడి చాలా ఉంది: కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి

పొలిటికల్ ఒత్తిడి నాకు చాలా ఉంది. అక్రమ నిర్మాణాదారు లకు నోటీసులు అందజే స్తున్నాం. టౌన్ ప్లానింగ్ అధికా రులను ఎప్పటికప్పుడు అప్ర మత్తం చేస్తున్నా. మా నాయ కులు ఇళ్ళు కట్టుకుంటు న్నారు... వాళ్ళ జోలికి నీవు పోకు అంటూ హుకుం జారీ చేస్తున్నారు. పేద ప్రజలు నివ సించే జవహర్‌నగర్‌ను అభివృద్ధి చేయాలనే ఇక్కడకు వచ్చాను... కానీ రాజకీయ నాయకుల ఒత్తిడితో మిన్నకుండిపో వాల్సి వస్తుంది. డిస్ట్రిక్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీంతో ఇప్పటికే సమా వేశం ఏర్పాటు చేశాం. పోలీస్ ప్రొటక్షన్‌తో అక్రమ నిర్మాణా లను నేలమట్టం చేసి కఠిన చర్యలు తీసుకుంటాం.

వంశపారపర్య కంటి వ్యాధులపై కేంద్రీకరణ

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ అవగాహనా ప్రచారం



ప్రజాపక్షం/హైదరాబాద్: వంశపా రంపర్య కంటి వ్యాధులు (హెరిడి టరీ ఐ డిజీసెస్ హెచ్‌ఈడి) తల్లి తండ్రుల నుంచి వారి పిల్లలకు సంక్రమించే జన్యుపర సమ స్యలు రెటీనా, కార్నియా, లెన్స్, కంటి నరంతో సహా వివిధ కంటి భాగాలను ప్రభావితం చేస్తా యని ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ప్రముఖ నేత్రవైద్య నిపుణులు డాక్టర్ మంజుశ్రీ భాతే తెలిపారు. హెచ్‌ఈడి బల హీనమైన దృష్టి, కంటిలో పెరిగిన ఒత్తిడి, లేదా పగలు లేదా రాత్రి సమయాలలో చూడటంలో ఇబ్బందికి దారితీయగల కంటి సమస్యలను ఆవరి స్తుందని వెల్లడించారు. వంశపారంపర్య కంటి వ్యాధులు (హెరిడిటరీ ఐ డిజీసెస్ హెచ్‌ఈడి) రక

క్రీడ

రాజస్థాన్‌కు షాక్..
ఉత్కంఠ పోరులో గుజరాత్ గెలుపు

జైపూర్ : ఐపీఎల్ 2024లో రాజస్థాన్‌కు గుజరాత్ షాక్ ఇచ్చింది. జైపుర్ వేదికగా జరిగిన ఉత్కంఠ పోరులో ఆ జట్టు 3 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. రియాన్ పరాగ్ (76), శాంసన్ (68) అర్ధశతకాలు చేశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన గుజరాత్ 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి ఛేదించింది. శుభ్‌మన్ గిల్ (72) అర్ధశతకం చేశాడు. చివర్లో తెవాతియా (22), రషీద్ ఖాన్ (24*) చెలరేగి ఆడి గుజరాత్‌ను గెలిపించారు. రాజస్థాన్ బౌలర్లలో కుల్దీప్ సేన్ 3, చాహల్ 2 వికెట్లు తీశారు.

2027 వరల్డ్‌కప్ వేదికలు ఖరారు

సౌతాఫ్రికాలో 8 స్టేడియాల్లో మ్యాచ్‌లు

ముంబయి : క్రికెట్ ప్రపంచంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే వన్డే వరల్డ్‌కప్‌నకు యావక్ క్రీడాలోకం ఎదురుచూస్తుంటుంది. 2027లో జరగనున్న మెగా టోర్నమెంట్‌కు దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్నాయి. ఈ క్రమంలో ఏప్రిల్ 10న బుధవారం క్రికెట్ దక్షిణాఫ్రికా వన్డే ప్రపంచకప్ 2027కి ఎనిమిది వేదికలను ప్రకటించింది. జింబాబ్వే, నమీబియా నుంచి ఎటువంటి అప్‌డేట్ లేదు. అయితే జింబాబ్వేలోని హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో ఎక్కువ మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది. ఈ ఫేవరెట్ వెన్యూలోనే జాతీయ జట్టు ఎక్కువ మ్యాచ్‌లు ఆడుతుంది. దక్షిణాఫ్రికా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఫోలేట్సీ మోసెకి ప్రకారం, వేదికల ఎంపిక చాలా జాగ్రత్తగా జరిగింది. వేదిక లభ్యత, హోటళ్లు, విమానాశ్రయాల దూరం వంటి అంశాలను పరిగణించారు. ఐసిసి గుర్తింపు పొందిన 11 స్టేడియంలు ఉన్నప్పటికీ, అందులో 8 వెన్యూలను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. వన్డే ప్రపంచ కప్ 2027 కోసం ఎంపిక చేసిన స్టేడియాల్లో, జోహన్నెస్‌బర్గ్‌లోని వాండరర్స్, ప్రిటోరియాలోని సెంచూరియన్ పార్క్, డర్బన్‌లోని కింగ్స్‌మీడ్ గ్కెబెర్హాలోని సెయింట్ జార్జ్ పార్క్, పార్ల్‌లోని బోలాండ్ పార్క్, కేప్ టౌన్‌లోని న్యూలాండ్స్, బ్లూమ్‌ఫోంటైన్‌లోని మాంగాంగ్ ఓవల్, ఈస్ట్ లండన్‌లోని బఫెలో పార్క్ ఉన్నాయి.

నమీబియా క్వాలిఫైయర్ ఆడాల్సిందే?

ఇదిలా ఉంటే, దక్షిణాఫ్రికా, జింబాబ్వే ఇప్పటికే తదుపరి వన్డే ప్రపంచ కప్‌కు అర్హత సాధించాయి. అయితే ఆతిథ్య దేశాల్లో ఒకటిగా ఉన్నాసరే, నమీబియా క్వాలిఫైయర్‌లను ఆడాల్సి ఉంటుంది. 2024 టి20 వరల్ కప్‌కి యుఎస్, కరేబియన్ ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. ఆతిథ్య జట్టు కావడంతో, క్వాలిఫైయర్‌లను ఆడకుండానే యూఎస్ అర్హత సాధించింది.

2027 వరల్ కప్ షెడ్యూల్?

టోర్నమెంట్ 2027 అక్టోబర్, నవంబర్‌లో జరగాల్సి ఉంది. అయితే కచ్చితమైన తేదీలను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) ఇంకా ధృవీకరించలేదు. అదనంగా మునుపటి టోర్నమెంట్‌ల మాదిరిగా పది టీమ్‌లతో కాకుండా, ఇందులో 14 జట్లను ఏడు చొప్పున రెండు గ్రూపులుగా విభజించారు.

'అది రోహిత్ ఇష్టం'

అందరూ హిట్‌మ్యాన్‌ను కెప్టెన్ చేయాలనుకుంటారు

ముంబయి : ముంబయి ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మపై ఐపిఎల్ 2024 ప్రారంభంలో మొదలైన చర్చలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. గతేడాది చివరిలో అనూహ్యంగా ముంబయి ఇండియన్స్ మేనేజ్‌మెంట్ రోహిత్‌ను ఎంఐ కెప్టెన్సీ నుంచి తప్పించి, హార్దిక్‌కి పగ్గాలు అప్పగించింది. ఈ నిర్ణయం హిట్‌మ్యాన్ ఫ్యాన్స్‌నే కాదు క్రికెట్ ఎక్స్‌పర్ట్స్, మాజీ ప్లేయర్‌లను కూడా ఆశ్చర్యపరిచింది. సోషల్ మీడియాలో ఫ్యాన్స్ పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికీ ఫ్యాన్స్ ఎంఐ మ్యాచ్‌లు జరిగే స్టేడియాల్లో, సోషల్ మీడియాలో ఆగ్రహం వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఇప్పుడు రోహిత్‌కి సంబంధించి మరో ఆసక్తికర చర్చ మొదలైంది. ఈ ఏడాది చివరి నాటికి ఐపిఎల్ మెగా వేలం జరగనున్న నేపథ్యంలో, రోహిత్ శర్మ వేరే ఫ్రాంచైజీకి మారే అవకాశం ఉందని చాలా మంది వెటరన్ క్రికెటర్లు చర్చించుకుంటున్నారు. ఈ క్రమంలో వెటరన్ చెన్నై సూపర్ కింగ్స్(సిఎస్‌కె) బ్యాటర్ అంబటి రాయుడు ఇటీవల ఈ విషయంపై మాట్లాడాడు. రోహిత్ శర్మ వంటి ఆటగాడు లభిస్తే సిఎస్‌కె సంతోషిస్తుందని చెప్పాడు. ఇక రోహిత్‌ను ఐపిఎల్‌లో ఏ జట్టైనా ఆహ్వానించి కెప్టెన్‌గా చేయడానికి ఇష్టపడుతుందని తాజాగా అన్నాడు. 'ఏ ఫ్రాంచైజీకి వెళ్లాలనేది రోహిత్ శర్మ నిర్ణయం. ఐపిఎల్‌లోని అన్ని జట్లూ రోహిత్‌ని కెప్టెన్‌గా చేసుకోవాలని కోరుకుంటాయి. ఇక్కడ జరిగిన దానికంటే అతన్ని బెటర్‌గా ట్రీట్ చేసే ఫ్రాంచైజీకి వెళ్తాడు' అని సంచలన వ్యాఖ్యలు చేశాడు.

రీల్

మైదాన్

మెప్పించే స్పోర్ట్స్ డ్రామా

ప్రస్తుతం బాలీవుడ్ సినిమా వరుస హిట్స్‌తో దూసుకెళ్తుంది. మరి ఈ క్రమంలో హీరో అజయ్ దేవగన్ కూడా వరుస హిట్స్ అందుకోగా ఇప్పుడు మరో చిత్రం మైదాన్‌తో ముందుకు వచ్చాడు.

కథ : 1952 హెల్సింకీ ఒలింపిక్స్ లో జరిగిన ఫుట్ బాల్ మ్యాచ్ లో భారత జట్టు యుగోస్లేవియా జట్టుతో భారీ తేడాతో ఓటమి పాలవుతుంది. దీనితో అక్కడ పైనుంచి భారత్ జట్టుపై మీడియా టార్గెట్ చేస్తూ కథనాలు ప్రచారం చేస్తుంది. దీనితో అసలు ఓటమికి కారణం ఏంటి అనేది జట్టు కోచ్ సయ్యద్ అబ్దుల్ రహీమ్(అజయ్ దేవగన్) భారత్ ఫుట్ బాల్ ఫెడరేషన్ కి వివరించే ప్రయత్నం చేస్తాడు. ఆ తర్వాత కొత్త ఆటగాళ్లతో మరోసారి తన ప్రయత్నాన్ని ఆరంభిస్తాడు. మరి హైదరాబాద్ నుంచి భారత జట్టు కోచ్ గా ఎదిగి తాను ఏం సాధించాడు? ఈ క్రమంలో తాను ఎదుర్కున్న సవాళ్లు ఏంటి? తదుపరి ఒలింపిక్స్ లో తాను సిద్ధం చేసిన టీం ఎలా పెర్ఫామ్ చేసింది అనేవి తెలియాలి అంటే ఈ చిత్రాన్ని వెండితెరపై చూడాల్సిందే.

ఖచ్చితంగా మన దేశం తాలూకా గతాన్ని తెలియని నిజాల్ని నేటి తరానికి తెలియజేయడం తెలుసుకోవడం ఎంతో ఆవశ్యకతం. అలా వచ్చిన ఎన్నో బయో పిక్ చిత్రాల్లో కొన్ని చిత్రాలు సుస్థిర స్థానాన్ని ఏర్పర్చుకున్నాయి. అలాంటి వాటిలో ఈ చిత్రం తప్పకుండా నిలుస్తుంది అని చెప్పడంలో సందేహం లేదు. అది కూడా స్పోరట్స్ జానర్‌లో వచ్చిన చిత్రాల్లో మైదాన్ కూడా ప్రత్యేక ముద్ర వేసుకుంటుంది. అలాగే ఈ సినిమాలో ఉన్న ఎన్నో హైలెట్ అంశాల్లో మెయిన్ మరో ముఖ్య అంశం ఫుట్ బాల్ మ్యాచులపై సీన్స్ అని చెప్పాలి. ఈ సీన్స్ లో గూస్ బంప్స్ ఇచ్చే ఎపిసోడ్స్ చాలా ఉన్నాయి. సాలిడ్ బ్యాగ్రౌండ్‌స్కోర్ తో ఈ సన్నివేశాలు బిగ్ స్క్రీన్స్ పై ఓ రేంజ్ ట్రీట్ ని అందిస్తాయి. అలాగే ఈ మ్యాచ్ సీన్స్ లో వి ఎఫ్ ఎక్స్ వర్క్ కూడా బాగా ఇంప్రెస్ చేస్తుంది. వీటి పరంగా ప్రొడక్షన్ డిజైన్ చాలా బాగుంది. ఇక ఇతర నటీనటుల్లో చైతన్య శర్మ, దేవిందర్ గిల్, తేజస్ రవిశంకర్, అమర్త్య రే, సుశాంత్ వాయదండే తదితరులు సాలిడ్ పెర్ఫామెన్స్ లు కనబరిచారు.

దుల్కర్ సల్మాన్ 'లక్కీ భాస్కర్' టీజర్ రిలీజ్ డేట్ ఫిక్స్

యువ నటుడు దుల్కర్ సల్మాన్ హీరోగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ లక్కీ భాస్కర్. ఈ మూవీలో మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటిస్తుండగా దీనిని గ్రౌండ గా పాన్ ఇండియన్ రేంజ్ లో సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ సంస్థలపై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. 1980ల కాలం నాటి కథగా బొంబాయిలో జరుగనున్న ఈ స్టోరీ ఇంట్రెస్టింగ్‌గా సాగనున్నట్లు తెలుస్తోంది. విషయం ఏమిటంటే, తాజాగా ఈ మూవీ యొక్క టీజర్ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేసారు మేకర్స్. ఈ టీజర్‌ని ఏప్రిల్ 11 న రిలీజ్ చేయనున్నారు. తెలుగు, తమిళ, హిందీ, మలయాళ భాషల్లో లక్కీ భాస్కర్ మూవీ ఆడియన్స్ ముందుకి ఈ ఏడాది రానుంది.

'దేవర పార్ట్ 1' నార్త్ ఇండియా రైట్స్ దక్కించుకున్న ప్రముఖ సంస్థలు

యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా జాన్వీ కపూర్ హీరోయిన్‌గా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ మాస్ యాక్షన్ పాన్ ఇండియన్ ఎంటర్టైనర్ మూవీ దేవర పార్ట్ 1. ఈ మూవీని యువ సుధా ఆర్ట్స్, ఎన్టీఆర్ ఆరట్స్ సంస్థలు గ్రౌండ లెవెల్లో నిర్మిస్తుండగా సైఫ్ ఆలీ ఖాన్ విలన్‌గా నటిస్తున్నారు. ప్రస్తుతం వేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీ అక్టోబర్ 10న ఆడియన్స్ ముందుకి రానుంది. మ్యాటర్ ఏమిటంటే, తాజాగా ఈ మూవీ యొక్క నార్త్ ఇండియా రైట్స్ ని అక్కడి ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థలు ధర్మ ప్రొడక్షన్స్, ఏఏ ఫిలిమ్స్ ఇండియా వారు భారీ ధరకు సొంతం చేసుకున్నారు. ఆర్ఆర్ఆర్ తో గ్లోబల్ స్టార్ గా భారీ క్రేజ్ దక్కించుకున్న ఎన్టీఆర్, దేవర తో నార్త్ లో దేవర తో కూడా అదరగొడతారని అంటున్నారు మేకర్స్. ఈ సందర్భంగా దేవర టీమ్‌తో కలిసి ధర్మ ప్రొడక్షన్స్ అధినేత కరణ్ జోహార్ మరియు ఏఏ ఫిలిమ్స్ అధినేత అనిల్ తడాని కలిసి దిగిన పిక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

హాంకాంగ్‌లో అగ్నిప్రమాదం

ఐదుగురు మృతి

హాంగ్‌కాంగ్ : హాంకాంగ్‌లో బుధవారం ఉదయం జరిగిన అగ్నిప్రమాదంలో కనీసం ఐదుగురు మరణించారు. మరో 36 మంది గాయపడ్డారు. 250 మంది నివాసితులను సహాయ సిబ్బంది రక్షించారు. జోర్డాన్ సమీపానగల న్యూ లక్కీ హౌస్‌లో ఈ మంటలు వ్యాపించాయి. మొదటి, రెండో అంతస్తులలో మంటలు చెలరేగి అన్ని అంతస్తులకు వ్యాపించాయి. ఈ భవంతిలో 16 అంతస్తులు ఉన్నాయి. వీటిల్లో అందరూ నివాసితులే ఉన్నారు. పారిపోయే ప్రయత్నంలో మంటల్లో చిక్కుకుని ఐదుగురు మరణించారు. 1964 నాటి ఈ భవంతిలో 200 యూనిట్లలలో నివాసాలు ఉన్నాయి. హాంకాంగ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ జాన్ లీ ఈ ఘటనపట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు.

పంది కిడ్నీని విజయవంతంగా మనిషికి అమర్చిన చైనా వైద్యులు

షాంఘై : ఆ మధ్య అమెరికా వైద్యులు పంది గుండెను ఒక వ్యక్తికి విజయవంతంగా అమరిస్తే, ఈసారి చైనా వైద్యులు పండి కిడ్నీన విజయవంతంగా ఒక మనిషికి అమర్చారు. మారర్చి 25వ తేదీన ఈ శస్త్రకిత్స విజయంతంగా జరిగింది. పంది నుండి బాధితుడైన ఒక మనిషికి కిడ్నీని విజయవంతంగా బదలాయించినట్లు వైద్యులు చెప్పారు. ప్రపంచంలో ఈ విధంగా ఒక జంతువు కిడ్నీని మనిషికి అమర్చడం ఇదే మొదటిసారి. 13 రోజులపాటు ఈ మార్పిడి చికిత్స ప్రక్రియ కొనసాగింది. చైనాలో వైద్యుల బృందం చాలా విజయవంతంగా ఈ మార్పిడి ప్రక్రియను పూర్తి చేశారని గ్జియాంగ్ ఎయిర్ ఫోర్స్ మెడికల్ హాస్పిటల్‌లోని వైద్యుడు క్విన్ వూజిన్ సైన్స్ అండ్ టెక్నాలజీ డైలీ ద్వారా సమాచారం తెలియజేశారు. కిడ్నీ బాధితుడైన వ్యక్తి శరీరంలో పంది కాలేయం విజయవంతంగా తన పనులను నిర్వహిస్తోందని ఆయన చెప్పారు. పందికి చెందిన జీన్స్‌కు రెండు మనిషి జీన్స్‌ను జతచేసి సిఆర్ఐఎస్‌పిఆర్/కాస్9 జీన్ ఎడిటింగ్ టెక్నాలజీ ద్వారా ఈ కాలేయ మార్పిడి నిర్వహించినట్లు చెప్పారు. అదనంగా మనిషి శరీరాన్ని తిరస్కరించే మూడు పందిజీన్స్‌ను కూడా శక్తిచికిత్సకు ముందుగా అందులోంచి తొలగించారు. కుటుంబ సభ్యుల పూర్తి అంగీకారంతో అడ్వాన్స్‌డ్ మెడికల్ సర్వీసెస్ ద్వారా ఈ మార్పిడి ప్రక్రియ చేశారు. చైనా సైన్స్ పత్రిక సమాచారంప్రకారం, ప్రతి సంవత్సరం చైనాలో లక్షలమంది రోగులు కిడ్నీ వాధ్యులతో బాధపడుతున్నారు. ఈ వ్యాధికి ఏకైక మార్గం కిడ్నీ మార్పిడి మాత్రమే. ఇప్పటివరకూ ఈ విధంగా 10,000 కిడ్నీ మార్పిడులు మాత్రమే జరిగాయి. ఐతే అంతమందికి అన్ని కిడ్నీలు తీసుకురావడం సాధ్యం కాదు గనుక పరిశోధకులు ఈ మార్గం కనిపెట్టారని ఎయిర్ ఫోర్స్ మెడికల్ యూనివర్సిటీ యూరాలజీ విభాగం ఈ విషయం తెలియజేసింది. పందిలో కూడా మనిషికి ఉండే మెటబాలిజమే ఉంటుందనీ, మనిషి కిడ్నీ పరిమాణంలోనే పంది కిడ్నీ పరిమాణం కూడా ఉంటుందనీ తెలియజేసింది. ఐతే అమెరికా ఆహార, ఔషధ నియంత్రణా విభాగం కోతులలో ఉన్న కిడ్నీని మార్పిడి చేయడాన్ని నిషేధించచింది. ఎందుకంటే ఇందులో రిస్కు ఎక్కువ. నైతికపరమైన సమస్యలు, చిక్కులూ ఇందులో చాలా ఉన్నాయి. జంతు హక్కుల ఉద్యమకారుల నుండి కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతున్నది.

ఎంఎస్‌పీకి చట్టబద్ధ హామీ

అగ్నిపథ్ రద్దు చేస్తాం... 2025 నాటికి కుల గణన సమాజ్‌వాది ఎన్నికల మేనిఫెస్టో

లక్నో: అగ్నిపథ్ పథకాన్ని రద్దు చేస్తామని, పంట ఉత్పత్తులకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)కి చట్టబద్ధ హామీ కల్పిస్తామని, 2025 నాటికి కుల గణన చేపడతామని హామీ ఇస్తూ లోక్‌సభ ఎన్నికలకు పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ బుధవారం విడుదల చేశారు. లక్నోలోని ఎస్పీ ప్రధాన కార్యాలయంలో పార్టీ సీనియర్ నేతల సమక్షంలో 'జనతా కా మాంగ్ పత్ర్... హమారా అధికార్' పేరుతో మేనిఫెస్టోను వెల్లడించారు. 20 పేజీల పత్రం ఈసారి పీడీఏ ప్రభుత్వం కోసం పిలుపునిచ్చింది. పీడీఏ అనేది పిచ్డే (వెనుకబడిన తరగతులు), దళిత, అల్పసంఖ్యక్ (మైనారిటీలు)కు సంక్షిప్త రూపం. దీనిని అఖిలేశ్ యాదవ్ రూపొందించారు. సమాజ్‌వాది పార్టీ ప్రతిపక్ష ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్ అలయన్స్ (ఇండియా) కూటమిలో భాగస్వామిగా ఉంది. ఇక్కడ విలేకరుల సమావేశంలో అఖిలేశ్ మాట్లాడుతూ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2025 నాటికి ఖాళీగా ఉన్న షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతుల అన్ని ప్రభుత్వ పోస్టులను భర్తీ చేయడంతో పాటు కులాల వారీగా జనాభా గణన నిర్వహిస్తామని తెలిపారు. అగ్నిపథ్ సైనిక నియామక పథకాన్ని రద్దు చేసి సాయుధ బలగాల్లో సాధారణ నియామకాలు ప్రవేశపెడతామన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని, ప్రైవేట్ రంగంలో సమాజంలోని అన్ని వర్గాల భాగస్వామ్యం ఉండేలా చూస్తామని, 2029 నాటికి పేదరికాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని పార్టీ హామీ ఇచ్చింది. రైతులకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ ఇవ్వడం, వ్యవసాయ రుణాలను మాఫీ చేయడం, ఉచిత నీటిపారుదల సౌకర్యాలు కల్పించడం, రైతు కమిషన్ ఏర్పాటు వంటి అంశాలు మేనిఫెస్టోలో ఉన్నాయి. భూమిలేని చిన్న, సన్నకారు రైతులందరికీ నెలకు రూ.5 వేలు పింఛను అందజేస్తామని హామీ ఇచ్చారు. మహిళలపై నేరాల పట్ల జీరో టాలరెన్స్ విధానాన్ని అవలంబించడంతో పాటు దేశవ్యాప్తంగా హెల్ప్‌లైన్, డీలిమిటేషన్ కోసం ఎదురుచూడకుండా అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో పార్లమెంటు, అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఉచిత రేషన్‌లో భాగంగా ప్రజలకు గోధుమలకు బదులు పిండిని అందజేస్తామని, రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రూ.500 విలువైన మొబైల్ డేటాను ఉచితంగా అందజేస్తామని వివరించారు. ఉచిత విద్య హక్కు, విద్యకు బడ్జెట్‌ను జడీపీలో మూడు శాతం నుంచి ఆరు శాతానికి పెంచడం, అందరికీ నాణ్యమైన ఆరోగ్యంపై చట్టపరమైన హామీ, డిజిటల్ విభజన నిర్మూలన వంటి హామీలు కల్పిస్తామని సమాజ్‌వాది పార్టీ తెలిపింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ యూనిట్ల ప్రైవేటీకరణ, ఉపసంహరణను నిలిపివేయడం, అలాగే స్మార్ట్ విలేజ్ క్లస్టర్ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా దేశవ్యాప్తంగా స్మార్ట్ విలేజ్ క్లస్టర్‌లను ఏర్పాటు చేయడం మేనిఫెస్టోలో చేసిన ఇతర వాగ్దానాలు. పొత్తులో భాగంగా ఉత్తర ప్రదేశ్‌లోని 80 లోక్‌సభ స్థానాలకు గాను ఎస్పీ 62 స్థానాల్లో పోటీ చేస్తుండగా, కాంగ్రెస్ 17 స్థానాల్లో పోటీ చేస్తోంది. భదోహి లోక్‌సభ స్థానాన్ని తణమూల్ కాంగ్రెస్‌కు ఇచ్చారు.

ఎంవిఎ భాగస్వామ్య పక్షాల మధ్య
సీట్ల సర్దుబాటు పూర్తి

ముంబై : మహారాష్ట్రలో మహా వికాస్ ఆగాడీ (ఎంవిఎ) భాగస్వామ్య పక్షాల మధ్య సీట్ల సర్దుబాటు పూర్తయింది. మొత్తం 48 లోక్‌సభ స్థానాలలో శివసేన (యుబిటి) – 21, ఎన్‌సిపి(ఎస్‌పి) – 10, కాంగ్రెస్ – 17 సీట్లలో పోటీ చేయనున్నాయి. ఈ మేరకు శివసేన (యుబిటి) అధ్యక్షులు ఉద్ధవ్ థాక్రే, ఎన్‌సిపి(ఎస్‌పి) అధ్యక్షులు శరద్ పవార్, మహారాష్ట్ర పిసిసి అధ్యక్షులు నానా పటోలే మంగళవారం సంయుక్తంగా నిర్వహించిన మీడియా సమావేశంలో సీట్ల సర్దుబాటు వివరాలను వెల్లడించారు. సాంగ్లీ, భివాండీ, ముంబై సౌత్ సెంట్రల్ స్థానాల విషయంలో సర్దుబాటు కాస్త ఆలస్యమైంది. సాంగ్లీ, భివాండీ స్థానాలు కావాలని పట్టుబట్టిన కాంగ్రెస్ వెనక్కి తగ్గేందుకు అంగీకరించింది. వీటిలో ఒకటి శివసేన (యుబిటి), మరొకటి ఎన్‌సిపి (ఎస్‌పి)కి కేటాయించారు. మొత్తం 48 స్థానాలలో సర్దుబాటు కుదరిందని, ఏ సీట్ల విషయంలో కూడా తమ మధ్య పొరపొచ్చలు రాలేదని, చర్చల ద్వారానే తామంతా ఏకాభిప్రాయానికి వచ్చినట్లు శరద్ పవార్ మీడియాతో అన్నారు. బిజెపిపై విజయమే ప్రధానమైన లక్ష్యమని, అందుకే చిన్న చిన్న విభేదాలను పక్కనబెట్టామని ఉద్ధవ్ థాక్రే స్పష్టం చేశారు. బిజెపిని ఓడించాలనే అంతిమ లక్ష్యం కోసం తమ పార్టీ విశాల హృదయంతో నిర్ణయం తీసుకున్నదని నానా పటోలే తెలిపారు. భారతదేశంలో ఉత్తర్ ప్రదేశ్ తరువాత అత్యధిక లోక్‌సభ స్థానాలు కలిగిన రెండవ రాష్ట్రం. ఇంతటి కీలకమైన రాష్ట్రంలో ఇండియా కూటమిలో భాగస్వాములగా ఉన్న ఎంవిఎలోని మూడు పార్టీల మధ్య సానుకూల వాతావరణంలో సర్దుబాటు పూర్తయింది. ఇప్పటికే ఉద్ధవ్ శివసేన పోటీ చేయనున్న 21 స్థానాలలో అభ్యర్థులను ప్రకటించింది. మహారాష్ట్రలో ఎంవిఎ కూటమి నేతృత్వంలోని ఉద్ధవ్ థాక్రే ప్రభుత్వాన్ని అడ్డదారిలో పడగొట్టినప్పటికీ, కూటమికే ప్రజాబలం ఉంది. దానిని బలహీన పరిచేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి అనేక రకాలుగా ప్రయత్నాలు చేసింది. శివసేన, ఎన్‌సిపిలను చీలిపోయాలే చేయగలిగింది. అలాగే ఇటీవల వరకు కాంగ్రెస్ ముఖ్య నేతలను బిజెపిలోకి చేర్చుకుంది. ఇంత జరిగినా కూడా మహారాష్ట్ర వికాస్ ఆగాడీ కూటమికే వాతావరణం అనుకూలంగా ఉన్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

బస్సు బోల్తా పడి 12 మంది మృతి

రాయ్‌పూర్/మదురై : ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దుర్గ్ జిల్లా ఖాప్రి గ్రామ సమీపంలో ఓ బస్సు బోల్తాపడి ముగ్గురు మహిళలతో సహా మొత్తం 12 మంది ప్రయాణికులు దుర్మరణం పాలయ్యారు. మరో 14 మందికి గాయాలయ్యాయి. వారంతా ఓ డిస్టిల్లరీ సంస్థ ఉద్యోగులుగా గుర్తించారు. పని ముగించుకుని కార్యాలయ బస్సులో ఇళ్లకు తిరిగి వెళ్తుండగా మంగళవారం రాత్రి ఎనిమిదిన్నర సమయంలో ఈ దుర్ఘటన జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో 30 మంది ఉన్నారు. 40 అడుగుల భారీ గుంతలో బస్సు పడ్డ వెంటనే 11మంది అక్కడికక్కడే మృతి చెందారు. ఆస్పత్రిలో మరొకరు చికిత్స పొందుతూ దుర్మరణం పాలయ్యారు. దుర్గ్ బస్సు ప్రమాద ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ ఎక్స్ వేదికగా పోస్టుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు సాధ్యమైన మేర సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఛత్తీస్‌గఢ్ సిఎం విష్ణు దేవ్ సాయి క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలందించనున్నట్లు చెప్పారు.

ఆమ్ ఆద్మీ పార్టీకి మరో దెబ్బ

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి రాజ్‌కుమార్ ఆనంద్ రాజీనామా

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల ముందు ఆమ్ ఆద్మీ పార్టీకి మరో దెబ్బ తగిలింది. కేజ్రీవాల్ కేబినెట్‌లో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న రాజ్‌కుమార్ ఆనంద్ తన పదవికి రాజీనామా చేశారు. అలాగే ఆమ్ ఆద్మీ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి ప్రకటించారు. అవినీతి వ్యతిరేక ఉద్యమం ద్వారా ఏర్పాటైన ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పుడు అవినీతి ఆరోపణల్లో కూరుకుపోయిందని అన్నారు. అంతేకాకుండా పార్టీలో దళితులకు సరైన గుర్తింపు లేదని ఆరోపించారు. మోసపోయామనే భావన ఆ వర్గంలో ఉందని, అందుకే ఆప్‌లో కొనసాగకూడదని నిర్ణయించుకున్నట్లు రాజ్‌కుమార్ ఆనంద్ తెలిపారు. 'రాజకీయాలు మారలేదు కానీ రాజకీయ నేత మారారు. అవినీతి వ్యతిరేక ఉద్యమం ద్వారా ఆమ్ ఆద్మీ పార్టీ ఏర్పడింది. ఆ పార్టీ ఇప్పుడు అవినీతిలో కూరుకుపోయింది. అలాగే ఈ పార్టీలో దళిత ఎమ్మెల్యేలను, కౌన్సిలర్లను, మంత్రులను ఈ పార్టీ గౌరవించదు. ఆప్‌లో నాయకత్వ పదవులకు నియామకాల విషయంలో వివక్ష ఉంది. ఇక ఆప్ ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగటం కష్టంగా ఉంది. అందువల్ల ఆ పార్టీకి, మంత్రి పదవికి రాజీనామా చేస్తున్నాను. అవినీతితో నా పేరు కలవకూడదని భావిస్తున్నాను. నిన్నటి వరకు మమ్మల్ని ఇరికిస్తున్నారనే భావనలో ఉన్నాం. కానీ ఢిల్లీ హైకోర్టు తీర్పు తర్వాత ఇదో మోసం జరిగిందని అనిపిస్తోంది' అని రాజ్‌కుమార్ ఆనంద్ వ్యాఖ్యానించారు. మరోవైపు రాజ్‌కుమార్ రాజీనామాపై దిల్లీ మంత్రి, ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ స్పందించారు.' రాజ్‌కుమార్ ఆనంద్ రాజీనామా చేసినందుకు మేమందరం ఆయన్ని ద్వేషిస్తున్నామని, నిజాయితీ లేని వాడని, మోసగాడని పిలుస్తామని అందరూ అనుకుంటారు. కానీ మేము అలాంటి మాటాలు ఏమి అనడం లేదు. ఈడీ బెదిరింపులకు భయపడి ఉంటాడని నేను నమ్ముతున్నాను' అని సౌరభ్ భరద్వాజ్ అన్నారు.

కేజ్రీవాల్ అరెస్టు లక్ష్యం ఇదే.. సంజయ్ సింగ్

మంత్రి రాజ్ కుమార్ ఆనంద్ తన పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయడంపై ఆప్ రాజ్యసభ ఎంపి సంజయ్ సింగ్ స్పందించారు. కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన ఉద్దేశమే తమ పార్టీని అంతం చేయడానికేనని తాము ఇప్పటికే చెప్పామన్నారు. బిజెపి ఇడి